REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. RAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 28-8-40 బుధవారము MADRAS, WEDNESDAY AUGUST 28, 1940 { No. 144

శ్రీ మద్గాకళామందిరము,
బెజవాడ.
28-8-40 బుధవారం మొ॥
ఆర్. కే. ఓ. రేడియో టాకీ ఫిల్ము
సముద్ర సమరం
R. K. O. REDIO PICTURIE
SEA DEVILS
మిస్టర్ విక్టర్ మాక్లాగెను,
మిస్ అయిడా లూపినో.

31-8-40 శనివారం మొ॥
హాన్సు పిక్చర్సువారి బ్రహ్మాండమైన
టాకీ ఫిల్ము
అర్ధాంగి

WANTED

WANTED. Candidates to learn Acting, Sound Engineering, Cameramanship, Directing, etc., for film under production. Very bright future. No previous experience necessary. Come on the screen in our next picture. Training given by well known studio of Bombay. Short Courses. Moderate Fees. Hostel accommodation. Fully Illustrated Prospectus Free.
CINE - TECHNIC INSTITUTE,
MAZAGAON, BOMBAY 10.

WANTED

WANTED CANDIDATES FOR Electrical and Radio Engineering and Radio Manufacturing. Wireless Telegraphy. Short periods. Recognised instructions. Moderate Fees. Government Recognised Certificates. Oldest institute. Associated with Radio Manufacturing Concern. Ample Practicals. For Fully Illustrated Prospectus apply:—
BOMBAY TECHNICAL INSTITUTE
BOMBAY 10.

ప్రతాప కస్తూరిమాత్రలు

మిక్కిలి గూటు, సువాసన గలవి. 1-2 మాత్రలను పునః కొనిన అజీర్ణము, వాయు, జలుబు, జ్వరము, దగ్గు, ఉబ్బసము, కలరా, మొదలగు వానిని అద్భుతముగా ఖండించును. 300 మాత్రల సీసా రు 0-4-0 డజన్ సీసాలు రు 2-8-0 పోస్టేజి ప్రత్యేకము.
(2) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేసి - వెల్లూరుపోస్టు.


WHEN you buy a Myers Pump you secure a product built by an organization with more than fifty years experience in building pumps and water systems.
MYERS
Pumps For Every Purpose
మైయర్సు
చేతిపంపులు
అద్వితీయమైనవి.
నకలు పంపులను
గని మోసపోకుడు.
వివరములకు వ్రాయుడు:
వాటర్‌సప్లై
స్పెషలిస్టులు లిమిటెడ్.,
1/173, బ్రాడ్వే, పో. బా. 202
మదరాస్.

ప్రమోహారి
జీర్ణించిన సెగ, సహాయివ్యాధులను
నుచ్చలను, అతిమూత్రము, కుష్ఠును
త్వరలో పోగొట్టును
శ్రీకృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు

అమృతాంజనము వారి
46 నం॥
RINGWORM OINTMENT — AMRUTANJAN — BOMBAY, MADRAS, CALCUTTA
తామరతైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, శోథ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.
పాకెట్

డాక్టర్
దంతచూర్ణము
పండ్ల పోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగా నుండును.
డబ్బి 1 కి 0-2-0.
TOOTH POWDER — AMRUTANJAN — BOMBAY, MADRAS, CALCUTTA

అద్భుతము, అమోఘము అయిన ఔషధాలు
అతిమూత్రము, ఇంకా కురువని రోగములకు
పండిత స్వామి శ్రీనివాస అయ్యంగారు "స్కందాశ్రమము"
ఎగ్మూరు, మద్రాసు తయారుచేసినవి
మయూర కాయకల్పం:— అతిమూత్రము ఏ స్థితిలో ఉన్నను పరే నిర్భయముగా కుదుర్చును. 10 రోజుల మందు 15-8-0. నెలమందు నూటికి 64, 3 నెలల మందుకు నూటికి 25 వంతున తగ్గింపు. ప్యాకింగు, పోస్టేజి వేరు.
మయూర వీరగల్పం:— అన్నిరకముల నరముల బలహీనతకు, ధాతు క్షయమునకు అత్యుత్తమ ఔషధము. దేహాతత్వమునే పునర్నిర్మాణము చేయును. 80 మాత్రల సీసా నెల రు. 5-0-0, 40 మాత్రలు 3-0-0 ప్యాకింగు, పోస్టేజి వేరు.
మయూర సంజీవి:— శుక్లస్వప్నమునకు అమోఘమయిన మందు. స్వప్నస్ఖలనము, ఇంద్రియనష్టము, యథేచ్ఛాసంభోగము మస్తిష్కమెగ్ధనము మొదలయిన వాటివల్ల కలుగు నరముల బలహీనతను తొలగించుటలో వింతగా పనిచేయును. నెల: 20 రోజుల మందు రు. 4-0-0, 10 రోజులు 2-8-0. ప్యాకింగు, పోస్టేజి వేరు.
స్కందాశ్రమం, ఎగ్మూరు, మద్రాసు.
ఏజెంట్లు:— ఎ. పి. ఇ సిండికేట్.
23. స్ట్రింగర్స్ స్ట్రీట్, ఎస్ప్లనేడ్, మద్రాస్.

ఏజంట్లు కావలెను

మా బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు తెచ్చిపెట్టుటకు ఏజంట్లు కావలెను. సుబ్బులక్ష్మి, అశ్వత్థమ్మ, జేబిసరోజ, విజయశ్రీ, సబితాదేవి, నసీమ్, దేవికారాణి, శాంతాబాబ్టే మున్నగు సినిమాతారలయొక్కయు, జాతీయనాయకులయొక్కయు నవీన చిత్రాలు, చారిత్రక, పౌరాణిక చిత్రాలుకలవి. ఏమీ పెట్టుబడి, నష్టం లేకుండా నెలకు రూ 100/-సంపాదించండి. మా మరతులకు, ఉచితముగా నిచ్చు అందమైన కాంపెల్ పెట్టునకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే ఉండాలి.
THE FINE CALENDER & PICTURE MFG. Co., (Sec. 91) Post Box 11202, Calcutta.

సుకుమారమైన
సబ్బు
ఖరీదు విశేషము లేదు.

మైసూరు చందనసబ్బు సుకుమారమైనది. దేహమునుండి మురికిని పోగొట్టి అంద వికాసములను చేకూర్చును. దాని నురుగు దేహములోనికి యినికి మురికిని పోగొట్టును. అది చర్మమును మృదులపరచును, సువాసనకలది.
అధునిక పద్ధతుల ననుసరించి నిపుణులచే తయారుచేయబడినది.

నాణ్యమైన సబ్బు స్వల్పలాభమునకే అమ్మబడుచున్నది.
మైసూరు చందనసబ్బు
మైసూరు చందన సబ్బు,
గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు.
మద్రాసు, 1/11 మౌంటురోడులో మైసూరు ఆర్టన్ అండ్ క్రాఫ్ట్స్ నందు దొరకును.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.
ది బాంబే మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871)
భారతదేశమున అనాదిగా నున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు
గత 69 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది
1939 అత్యధిక అభివృద్ధిగాంచిన మరొక సంవత్సరం
ఉద్దేశించిన వ్యాపారము రు. 2,58,25,000
చెల్లించిన వ్యాపారము రు. 2,07,15,000
హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు జీఫ్ ఏజంట్లు:
11, లింగిశెట్టి వీధి, మదరాసు.

ఉబ్బసము
ఉబ్బసమునకు అమోఘముగా గుణమొసగు దివ్యౌషధము. ఉచితముగా యొసంగబడును.
జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
ASTHMA
Most efficacious remedy for Asthma. Given Free. Apply.
Chunilal Shah & Co.,
24, Church Gate Street, Fort, BOMBAY.



ఇనుము, ఉక్కు పరిశ్రమలు; ముందు దారితీసి, వానిని వృద్ధిచేసి, స్థాపించిన కంపెనీ. ఇవి రెండు దేశాభివృద్ధికి అపూర్వసహాయము చేయుచున్నవి. పారిశ్రామిక, వాణిజ్యప్రయత్నములు; రైలు మార్గములు, వంతెనలు, ఇతర రాకపోకదారులు, రవాణా పెంపు, పాలనా రాజ్యాభివృద్ధి, యుద్ధ సామగ్రి... ఒకటి చేమిటి నిజమూగా, అబ్బా! టాటా కంపెనీవారు హిందూదేశమునకు ఇవివరలో చేసినట్టి, ఇప్పుడు చేయుచున్నట్టి సేవకు ఘనమూల్యము నిలువకట్టుట అసాధ్యము.
టాటా ఉక్కు
బ్రిటిష్ సామ్రాజ్యములో కెల్ల గొప్పదైన సంస్థ
టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్.

1000 తునుకలు
మా ప్రఖ్యాత పిల్లి పిల్లను మీగడ తెల్పు, మెత్తగా అందముగా నుండి చాలా కాలము మన్నట్టి 9 x 54 అంగు॥ లుండి 6 పర్టులకు సరిపోయే నెయ్యి తునుకలు తునుక 1-కి రూ 5/4/- చొప్పున తౌకగా అమ్ముచున్నాము. పోస్టేజిలేదు. పసందుకాకపోయినచో డబ్బు వాపసు. మద్రాసు, 'హిందూ' పత్రికా మేనేజరుగారికి ఒక తునుక మేము మా స్థరకు పంపగా అందరి ఉద్యోగస్తులు దాని వాసన గమనించి 18 తునుకలు తెప్పించుకొనిరి. ఒకసారి తెప్పించి చూడండి.
జాబులు ఇంగ్లీషులోనే వ్రాయ ప్రార్థన.
JAGANNATH CHANANRAM,
Ludhiana. A 43.

చెవుడు
అద్భుతమైన క్రొత్త శాస్త్రపరిశోధన
చెవులలో చీముకారుట, పోటు, మంట, ధ్వని, దురద, పురుగుపట్టికాయలు, చెవులలో గుంయిమనుధ్వని వినబడుట, చెవిలో నధ్వనిపొరలు సక్రమముగా లేక మాట సరిగా వినబడకుండుట జ్వరమువలనగాని, క్వినైను సరిగా పనిచేయకపోవుటచేత గాని, కలిగిన కొంచెముగాని లేనిపూర్తిగాని చెవుడు మున్నగునవని మా బధిరతహరక తైలమువలన పూర్తిగ నివారణ కొనగలవు. ఈ అమోఘమైన చికిత్సవలన వందలకొలది ప్రజలకు చెవుడు పూర్తిగ నివృత్తించి, శబ్దము బాగుగ విన వచ్చుచున్నది. గుణము కన్పించనిచో, సొమ్ము వాపసు చేయబడును. ఖరీదు రు 2.
ఆరోగ్యసదన్, దుర్గాదేవివీధి, బొంబాయి 4

కుష్టు, బొల్లి వగైరా
మేహమువ్రణములు, సెగ, పవాలు వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

Keep AWAY THOSE Germs
నిరంతరము
వాడవలసినది
కేరళ
COAL TAR SOAP
CARBOLIC
KERALA SOAP INSTITUTE, CALICUT.
కేరళ కోల్‌టార్ సోప్
వ్యాధి క్రిములను సంహరించును

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకు
ఆర్వరసాయనశాల, మద్రాసు

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే.

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 20	ఉ. 7 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 8 0	రా. 6 35
పూరీ ప్యాసింజరు	రా. 8 30	ఉ. 10 45
కావలి ప్యాసింజరు	మ. 12 40	మ. 2 50
బొంబాయి మెయిలు	రా. 8 50	ఉ. 6 5
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 25	సా. 5 35
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 25	సా. 8 55
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 40
రేణిగుంట ప్యాసింజరు	—	రా. 9 35
బెంగ్లూరు మెయిలు	రా. 9 25	ఉ. 6 10
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 15
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 25	రా. 8 5
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 30
బోల్వార్పేట ప్యాసింజరు	మ. 12 55	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	—
అర్కోణం ప్యాసింజరు	సా. 6 25	—

యస్. బి. రైల్వే సెంట్రలు

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 7 20
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 10	ఉ. 6 20
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 5	ఉ. 8 35
ఎగ్మూరు		
ఇండోసీలోను ఎక్స్‌ప్రె	రా. 9 5	ఉ. 6 35
మెట్టూరు ప్యాసింజరు	ఉ. 7 00	రా. 7 5
అరుణేంద్రం ఫాస్ట్ ప్యా॥	రా. 9 40	ఉ. 6 5
కాట్పాడిలైను		
అరుణిపాలెం ఎక్స్‌ప్రె	రా. 10 15	ఉ. —
అరుణిపాలెం ఫాస్ట్ ప్యా॥	— —	ఉ. 2 55
అరుణేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 7 5
పాలాక్కాటి ఫాస్ట్ ప్యా॥	ఉ. 11 55	మ. —
,, (నెం. 25) ,,	—	ఉ. 7 50

యుద్ధం - జీవితభీమా వ్యాపారము

యుద్ధమువల్ల భీమాసంస్థల ఆర్థిక సౌభాగ్యమునకు ఎట్టి లోపము కలుగదు

యుద్ధశాలములో జీవితభీమా యే మంచి పెట్టుబడి

[ఒక అనుభవజ్ఞుడు]

ఈదేశమున భీమాచేసినప్రజలు యుద్ధఫలితముగా అనవసరమై దిగులుపడుచున్నట్లు దోచుచున్నది. భారతీయ భీమావ్యాపారముయొక్క అభివృద్ధిని క్షీణింపజేయులాసన ప్రజలు యింత భయము దిగులు పడవలసినందుకు ఏవిధమైనకారణము కన్పించదు.

భారతదేశమున యిప్పటిస్థితి నిజముగా భీమా సంస్థలపట్ల అంత అపనమ్మకము, దిగులు కలిగించుచున్నదా? అనవసరముగా దిగులుపడేవారే భీమా వ్యాపారమువిషయములో భయపడుదురు గాని సరిగా ఆర్థికపరిస్థితి ఎరింగినవారు యీవిషయమై ఎట్టిఆధైర్యము పొందజాలరు. యుద్ధమువల్ల ఎట్టి ప్రతిఘాతములు కలిగిననూ భారతదేశములో గల భీమాసంస్థల ఆర్థిక సౌభాగ్యమున కెట్టిలోపము కలుగదనియు, అట్టికంపెనీల కే విధమైనహాని చేకూరదనిసంపూర్ణముగా విశ్వసింపవచ్చును.

యుద్ధమువల్ల ప్రతిఘాతముండదు.

యుద్ధ ఫలితముగా భీమావ్యాపారమున కేమైన ప్రతిఘాతము లుండునా యనేవిషయమై పాలసీదార్లు యీక్రింది కొన్నిప్రశ్నలువేసి యున్నారు.

1 వ ప్రశ్న:— ఇంగ్లాండులోని భీమా కార్యాలయముల ఆస్తులను నిధులను అన్నిటిని ప్రభుత్వము తమవశ మొనర్చుకొనవలెనని ఒక శాసనము గావింపబడెను. అట్టి చట్టము భారతదేశమునగా వింపబడుచో ఏమి సంభవించును?

ఈప్రశ్నకు ప్రభుత్వమువారే యీక్రింది ప్రకటనలో ప్రత్యుత్తర మిచ్చియున్నారు.

బ్రిటను రక్షణార్థమై అవసర అధికారముల బిల్లు బ్రిటిషు ప్రభుత్వము గావించెనని వార్త వినుటతోడనే ఇండియా ప్రభుత్వముకూడా పైవిధముగా దేశములోని ఆస్తులను కంట్రోలు చేయుటకు వశమొనర్చుకొనుటకు అధికారము పూనుటకు ఉద్దేశించుచున్నట్లు వదంతులు ఉన్నట్లు ఇండియా ప్రభుత్వమునకు సమాచారము తెలియవచ్చెను. నిరాధారమైన యీవదంతి విని కొందరుప్రజలు తమ ఋణపత్రములను, పోస్టాఫీసు సర్టిఫికేట్లను అమ్ముటయు, బ్యాంకులందు డబ్బును తీసివేయుట చేయుచున్నారు. ఈచర్యలవల్ల వారికే నష్టమును గాని వేరేప్రయోజనము లేదు. దేశమున హ్యాపించిన పైవదంతి కెట్టి ఆధారముగాని సత్యముగాని లేదు. ప్రయివేటు ఆస్తిని వశమొనర్చుకొను ఉద్దేశ్యము ఇండియాప్రభుత్వమునకు ఈవ్యాత్రియు లేదు."

సెక్యూరిటీలధరలు తగ్గుట

2 వ ప్రశ్న:— సెక్యూరిటీలధరలు యుద్ధము మూలమున తగ్గుటవల్ల ఇన్షూరెన్సు కంపెనీల నిధి చాలవరకు తగ్గుటకు కారణ మగును. దానివల్ల పాలసీదార్లకు నష్టముకలుగదా?

ప్రత్యుత్తరము:— యుద్ధఫలితము ప్రభుత్వ ఋణపత్రముల ధరలు తగ్గియుండుట నిజమే. యుద్ధము ప్రారంభమై ఒకసంవత్సర మైనదికాని ఋణపత్రముల ధరలు పరిశీలించిన, అవి చాల ఎక్కువగా తగ్గలేదనియే విదితమగుచున్నది. పెనుకటి యుద్ధములో పైబాండ్లధరలు యిప్పటికన్నా అమితముగా పడిపోయెను. ఈ యుద్ధములో గవర్నమెంటు పేపరు ధరలలో మార్పులు అతిస్వల్పముగా నున్నది. యుద్ధమునకు పూర్వము 3½% గవర్నమెంటు పేపరు ధర రూ॥ 95 ఆ ప్రాంతమునుండెను. నేడు దాని ధర రూ॥90 ఆ ప్రాంతమున నున్నది. ఈ తగ్గువల ఎక్కువనుటకు వీలులేదు. కొన్ని ఏండ్లక్రితము యుద్ధములేనప్పటికి యీపత్రముల ధర చాలా తక్కువగనేయుండెను. మరొక ముఖ్య విషయము ప్రజలు గమనించవలసి యున్నది. భీమాకంపెనీలు తమ ఋణపత్రములకై సెక్యూరిటీలను అమ్మవలసిన అవసరములేదు. సామాన్యముగా పైకంపెనీలకు ప్రిమియములయు, వడ్డీలయు ఆదాయములే కంపెనీ ఖర్చుకు సరిపోవుచున్నది. చాలా భీమాకంపెనీలు కొన్నిఏండ్ల ఋణపత్రములను ప్రభుత్వమునుండియే కొనియున్నవి. అట్టివాటికి పూర్తివిలువను నిర్ణీతకాలముకాగానే ప్రభుత్వము ఇచ్చుచున్నది. దీనినిబట్టి సెక్యూరిటీల విలువ తగ్గినను, ఇన్షూరెన్సు కంపెనీలకు నష్టము కలుగుటలేదు. గత ప్రపంచ మహాసంగ్రామము ముగిసినపుడు భారతీయ భీమాకంపెనీల ఆస్తుల మొత్తము రూ॥ 11/2 కోటికి, అనగా 23% తగ్గిపోయెను. అయినప్పటికిని జీవితభీమానిధులు మాత్రము యుద్ధకాల పర్యంతము ప్రతియేడు ఎక్కువే అయినవి. ఆ సొమ్ముపదల యీ క్రింద లెక్కలు విదితమగుచున్నది.

సంవత్సరము	జీవిత భీమా నిధి
1913	583 లక్షలు
1914	636 ,,
1915	677 ,,
1916	686 ,,
1917	720 ,,
1918	726 ,,
1919	787 ,,

1914 సంవత్సరమునుండిన 4.21% వడ్డీ చేటు 1919 సంవత్సరములో 5.27% కు హెచ్చెను. ఈ విషయములవల్ల సెక్యూరిటీల ధరలు పడిపోయినను ఇన్షూరెన్సు కంపెనీల కెక్కువ నష్టము కలుగదని విదితమగుచున్నది.

జననష్టము

3 వ ప్రశ్న:— యుద్ధమువల్ల జనులు చాలా మందిచనిపోయి వారి కుటుంబములకు భీమా కంపెనీలు ఎక్కువగా పైకము యివ్వవలసి వచ్చి దానిమూలమున కంపెనీలకు నష్టము కలుగదా?

ప్రత్యుత్తరము. యుద్ధములో భారతీయులెక్కువగా చనిపోవు అవకాశము అంతగా నుండదు. ఇండియన్ భీమాకంపెనీలు ఇండియా, బర్మా, సింహళము, తూర్పు ఆఫ్రికా, స్ట్రేయిట్సు సెటిల్మెంటులలో వ్యాపారము జేయుచున్నవిగాని వాటి వ్యాపారములో ప్రధానభాగము భారతదేశమునే కొనసాగింపబడుచున్నది. మనదేశము యుద్ధ ప్రాంతములకు చాలా దూరముండుటవలన సామాన్యజనులు ఎక్కువగా యుద్ధమువల్ల చనిపోవుదురను భయము సామాన్యముగాలేదు. మిలిటరీలో చేరినవారి మరణముల సంఖ్య హెచ్చినా హెచ్చవచ్చును. అయితే సాధారణ సోల్జర్ల జీవితములను భీమాచేయుటకు కంపెనీలు అంగీకరించుటలేదు. సైన్యమున గల భారతీయ ఉద్యోగుల జీవితములు భీమాచేసిన సంఖ్య చాలా తక్కువ. ఇండియను కంపెనీలిపుడు యుద్ధములో పాల్గొనే ఆఫీసర్ల జీవితముల భీమాకు పూనుకొనుటలేదు. యుద్ధమున పాల్గొనకుండే వారి జీవితములకు ఎక్కువ ప్రిమియములు పుచ్చుకొని భీమాచేయబడుచున్నది. విమానదాడి సంభవించి జనులు మరణింతురని కొందరు యెంచుచున్నారు. కాని అట్టి చావులు బహుశా జరుగనే జరుగవు అట్లు సంభవించినా అవి ఎక్కువగా నుండదు.

ఇతర సమయములకంటె యుద్ధకాలములో భారతదేశమున ఆర్జన అధికము. జనులకు ఎక్కువ డబ్బు చేతిలోనుండుటవల్ల వారు తమ సంసార ఖర్చులు భరించి, భీమాప్రిమియములు కట్టుటకును, క్రొత్త భీమాపాలిసీలు పుచ్చుకొనుటకును యెక్కువ అవకాశము కలుగుచున్నది.

యుద్ధప్రారంభములో వ్యాపారము కొంత అస్థిరముగా నుండవచ్చును. కాని తరువాత స్థిరపడి నిలుకడ చాలున్నను. పెనుకటియుద్ధములో కూడా ఇన్షూరెన్సు కంపెనీల ఆదాయము యీ విధముగా అభివృద్ధిగాంచెను.

సంవత్సరము	జీవితభీమా ఆదాయము.
1913	127 లక్షలు
1914	135 ,,
1915	141 ,,
1916	137 ,,
1917	144 ,,
1918	154 ,,
1919	169 ,,

పైకాలము జీవితభీమా క్రొత్తవ్యాపారము కూడ చాలా అభివృద్ధిగాంచెను. 1918 సంవత్సరములో భారతీయ భీమాకంపెనీల జీవితభీమా క్రొత్తవ్యాపారము యొక్క మొత్తము రూ. 27/8 కోట్లుగా నుండెను. ఆ మొత్తము 1919 సంవత్సరములో రూ. 4½ కోట్లకు హెచ్చెను.

యుద్ధప్రాంతపు దేశములోని కంపెనీల స్థితి

గత మహాసంగ్రామకాలమున జర్మను భీమాకంపెనీలు అలయన్సు, ప్రుడెంషియలు మొదలగునవి భీమా క్లెయిములు చెల్లించుటకు తమ ఆస్తులనుండి కొంత ధనము తీసికొనవలసి వచ్చినవనూ, భీమా పట్టాదార్లకు యివ్వవలసిన పైకము మొత్తమంతయును పూర్తిగా చెల్లింపగల్గెను. బ్రిటిషు కంపెనీలుకూడా యుద్ధమువల్ల సంభవించిన ఈ ఉపద్రవమునుండి బయటపడెను. యుద్ధమువల్ల బ్రిటిషు భీమాకంపెనీల వ్యాపారమున కెక్కువభంగము కలుగలేదు. యుద్ధప్రాంతములలోని దేశాలయందు గల కంపెనీలకే ఎక్కువభంగము కలుగనప్పుడు భారతీయ కంపెనీల వ్యాపారము యుద్ధమువల్ల ఏల క్షీణించును? అదియునుగాక క్రొత్త భీమాపట్టాము ప్రకారము భీమా వ్యాపారమునకు మంచి కట్టుదిట్టములు కలుగజేసి యున్నారు. పాలిసీదార్ల డబ్బుకు ఏపాటి హాని కలుగజాలదు.

యుద్ధకాలములో జీవితభీమాయే మంచిపెట్టుబడి

యుద్ధమువల్ల కలిగే అస్థిరమైన పరిస్థితులలో డబ్బుకు ఏవిధమగు అపాయము లేకుండుటకు భీమాకంపెనీలందు డబ్బు యుంచుటే పెట్టుబడికి ఉత్తమమార్గమగును. పైవిషయములబట్టి విరోధ సంగ్రామమువల్ల భారతీయ భీమాకంపెనీల ఆర్థికస్థితికి ఎట్టిలోటు కలుగదని ప్రజలు ధైర్యముగా నమ్మవచ్చును. పాలిసీదార్లు అనవసరముగా భయపడి తమ పట్టాలను- చెల్లించబడిన పట్టాలు-మార్చుకొనుటయు లేక వాటిపై అవసరము లేకనే రుణములు తీసికొనుటయు జేసిన యెడల వారికే నష్టమగును. భీమాపట్టాలరక్షణ ఎప్పుడు చాల భద్రకరము.

ఆంధ్రదేశ వార్తలు

బాపట్ల

ఆగస్టు 24:— బాపట్ల మ్యూచియల్ లెనిఫిటుకంపెనీ డైరెక్టర్ల మీటింగు నేడు శ్రీ వి. వి. నరసింహారావుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ వల్లూరు వెంకటరామయ్యగారు అధ్యక్షులుగను, శ్రీ గెల్లి సత్యనారాయణగారు కార్యదర్శిగను, శ్రీ యేకా సీతారామయ్యగారు కోశాధిపతిగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

పాలకొండ

ఆగస్టు 24:— పాలకొండతాలూకా కుమ్మరగుంట గ్రామమునందు మొన్నటిరాత్రి 18 పంకిరములు వయస్సుకల హనుమంతు సీతమ్మ కుహరుడను నెలదినముల నిసుంపు పరుండియున్న గృహముపై, పొరుగువారి యింటిగోడ వర్షములకు తడిసిపడిన కారణమున నిరువురు మరణించిరి. నిన్నటిదినము స్థానికపోలీసువారు పంచాయితీ జరిపిరి. (స్వ. వి.)

అనకావల్లి

ఆగస్టు 26:— ఆదివారము సాయంకాలము 6 గంటలకు స్థానిక శ్రీగాంధీ ఆశ్రమభవనమందు శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి (కవిగారి) అధ్యక్షతను విశాఖపట్నంజిల్లా గ్రంథాలయ కార్యనిర్వాహకవర్గమువారు సమావేశమై చేసిన తీర్మానములు—

జిల్లాకేంద్ర గ్రంథాలయ సంఘమునకు స్థలము నిమిత్తము దరఖాస్తు తయారుచేసి శ్రీ విజయనగరము యస్టేటువారికి పంపుటకు తీర్మానించడమయినది సంఘసభ్యులు సం॥ 18 రు 1-0-0 కి తక్కువగాని చందా చెల్లించుచుండవలెను. (సంవత్సర ప్రారంభము ఆశ్వీయుజమాసము ౮॥తు) అవకాశమున్నపుడు విరాళములువసూలుచేయవలెను. ప్రచారము ఆశ్వీయుజ మాసము నుండి జరుపుటకు ప్రయత్నింపవలెను. (ఒ. వి.)

గుడివాడ

ఆగస్టు25:— గుడివాడ డివిజన్ యుద్ధసంఘమువారు నిన్నటిదినము అధ్యక్షులను మహమ్మదు అజంతుల్లాఖాన్ సాహేబు బహదూరుగారి ఆధిపత్యమున సమావేశమై యుద్ధసంబంధమైన ప్రచారమును జేయుటకును, యుద్ధనిధిని వసూలు చేయుటకును యుద్ధభటులను రిక్రూటుజేయుటకును మూడుప్రత్యేక ఉపసంఘములను ఏర్పాటు జేసిరి. యుద్ధనిధి సహాయార్థము చిన్నబొడాలను విక్రయించుటకుకూడ నిశ్చయింపబడెను.

* * *

కృష్ణామండల వైద్యమండలి సభ్యులు నిన్నటి దినము స్థానిక పి. డబ్లియు, డి. బంగళాయందు సహాయజిల్లా వైద్యాధికారియగు శ్రీ డాక్టరు వేణుగోపాల్‌గారి అధ్యక్షతను సమావేశమైరి. వైద్యవిషయాలు పర్యాయములైనప్పుడు కొందరు వైద్యులు కొన్ని ప్రత్యేకవ్యాధులగూర్చి తాము వ్రాసిన వ్యాసములను జదివిరి సభకు జిల్లాలోని అన్నిప్రాంతములనుండి చాలమంది వైద్యులు విచ్చేసి యుండిరి. (స్వ వి.)

హొసవేట

ఆగస్టు, 25:— మొన్న యిచ్చట సమావేశమయిన పశూపచేల డివిజన్ యుద్ధకమిటీకి బళ్లారిజిల్లా కలెక్టరుగారు అధ్యక్షతవహించి యుద్ధనిర్వహణమునకు ప్రతి పౌరుడును తన యథాశక్తి తోడ్పడవలయునని తెలిపిరి. మఱియును, మనజిల్లాయందున వసూలగు ధనమునకు ఒక యుద్ధవిమానమునుకొని, ఆ విమానమునకు "బళ్లారి" యని పేరిడవలయు ననియును, విమానపుపేల దాదాపు 75 వేల రూపాయలు కావచ్చుననియును తెలిపిరి.

* * *

స్థానిక మునిసిపల్ హైస్కూలు విద్యార్థులును ఉపాధ్యాయులును, బీంపూరు, మొదలగు చరిత్రస్థలములను చూచుటకు మొన్నటిరాత్రి యిచ్చటనుండి వెడలిరి.

* * *

మద్రాసు హిందూ రెలిజస్ ఎండవ్‌మెంటు బోర్డు కమీషనర్‌గారగు, శ్రీ రావుబహద్దూర్ శ్రీ సి. యం. రామచంద్ర చెట్టియార్‌గారు, మొన్నటిరాత్రి యిచ్చటికివచ్చి రెండురోజులుగా ఈ ప్రాంతమందలి ప్రసిద్ధ దేవాలయములను తనిఖీచేయుచున్నారు.

* * *

మంత్రాలయపు, శ్రీ రాఘవేంద్ర స్వాముల వారి ఆరాధన, మూడురోజుల వరకును జయప్రదముగా గావింపబడినది. (స్వ. వి.)

పాలకొల్లు

25-8-40 తేదీ మధ్యాహ్నము 1 గంటకు పట్టణ యువజన సంఘ కార్యనిర్వాహకవర్గమువారు కామ్రేడ్ బోళ్ల శ్రీరాములుగారి అధ్యక్షతను యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

కార్మికనాయకులను కామ్రేడ్ యస్. వి. ఘాటేగారు ప్రాణాపాయావస్థలోనున్నప్పటికి విడుదలచేయకపోవుట చాలా విచారకరము. ప్రజలకోరికను మన్నించి ఘాటేగారిని విడుదల వెంటనే చేయవలసినదిగా యీప్రభావారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

పూండి రిజర్వాయరు శంకుస్థాపనోత్సవ సందర్భములో రాష్ట్రకాంగ్రెసువారి ఆజ్ఞలను ధిక్కరించి పాల్గొన్న కాంగ్రెసు సభ్యులపై చర్యతీసుకొనవలసినదిగా రాష్ట్రకాంగ్రెసువారిని కోరుచున్నారు. (ఒ. వి.)

తాడేపల్లిగూడెం

ఆగస్టు 26:— నేడు చేనమిల్లి గ్రామమునుండి వచ్చిన వార్తనుబట్టి బుడమేరు, కృష్ణమ్మ లేరు వరదలవలన కొల్లేరు పొంగి సంగన కొల్లేరు ప్రాంతీయ గ్రామాలు నిడమర్రుఫిర్కా, గణపవరం ఫిర్కాల్లో చాల జలమయమయినట్లు, భూములు నీటిలో నుండుటవలన గత సంవత్సరము అతివృష్టివలన కలిగిన దానికన్న హెచ్చు నష్టమును శంకించుచున్నట్లు తెలియుచున్నది. కొల్లేరు ఎంత వరదవచ్చినను రెండంగుళములు హెచ్చెడిదట కాని ఈసారి 8 అంగుళములు హెచ్చినట్లు వార్త తెలుపుచున్నది.

* * *

వెంటపాడురేంజి ఎస్సయిజు సబినస్పెక్టరు పి. హెచ్. వి. ఎస్. పట్నాయకుగారు చేబోలు గ్రామమున కొరెంకి రామమ్మ అను నామె యిల్లుచుట్టి అక్రమముగ కల్లునుండి సారాతీయు పరికరములను, 12 డ్రాములు కల రెండు సీసాలను స్వాధీనపర్చుకుని ఆమె నరెస్టుచేసిరి.

కాళ్లమందుమూరుపాడు అంగర రత్తమ్మవద్దనుండి అక్రమమగు 1 గాలను 10½ డ్రాములు పులిసిన కల్లును స్వాధీనపర్చుకొని ఆమెను, అట్లనే అక్రమముగ పులిసిన కల్లునుంచుకొన్నందున జువ్వలపాలెమువద్ద తాడేపల్లిగూడెం గ్రామపు యెన్నిపోళమ్మను అరెస్టుచేసిరి. (స్వ. వి.)

సత్తెంద్యాల

ఆగస్టు 24:— శ్రీరమణమహర్షి ఆశ్రమమునకు వెంచిన శ్రీ బి. వి. నరసింహస్వామిగారు నిన్నటిదిన మిచ్చటి కరుదెంచి, సాయంత్రమున పీపుల్స్ అసోసియేషన్ సంఘ కర్మపుపర్జన్యను గూర్చియు, శ్రీ సాయిబాబాగారి మాహాత్మ్యమునగూర్చియు ఉపన్యసించిరి. అసోసియేషన్ కార్యదర్శిగారగు శ్రీ తోటపల్లి వెంకటసుబ్బయ్యగారి అంత్యవందనములతో సమావేశము ముగిసెను.

* * *

ఆళ్లగడ్డగ్రామమునందు చిదంబరమ్మ అను దాదాపు 60 సంవత్సరముల బ్రాహ్మణవిధవను, ముస్లురుమలవారు ఆదివారం సాయంత్రం ఆమె గృహము ప్రవేశించి హత్యగావించినట్లును, ఆమె అలుపులువిని యిరుగుపొరుగువారలు వెళ్లునంతలో హంతకులు పరుగెత్తివెళ్లినట్లును, ఆమెఆస్తి కాసించి, ఒంటరిగా యింటనుండుట అవకాశముగాగొని హత్యయొనర్చిరనియు దెలియనగుచున్నది. హత్యయొనర్చిరను ముస్లురు మూలవారిని పోలీసువారు అరెస్టుజేసి విచారణ గావించుచున్నారు.

* * *

కొనాల గ్రామఆస్పిటెలు కరణముగానున్న శ్రీ వెంకోబరావుగారు మహమ్మదీయమతమున జేరిరి. అనంతరము వారికి నవాముపల్లాన్ అబ్దుల్‌రహమాన్ అని నామకరణ మొనర్పబడియున్నది. ముస్లిమమతమునందు అభిమానము గల్గుటచే ఆమతము స్వీకరించినట్లు దెల్పబడుచున్నది.

సంస్కృతభాష, ప్రభుత్వోద్యోగములు

బళ్లారి సభా తీర్మానము

బళ్లారి, ఆగస్టు 25:— ప్రభుత్వోద్యోగములకై జరిగెడి పోటీపరీక్షలకు సంస్కృతమును రెండవ భాషగా నభ్యసించినవారు హర్షించుండరాదని ఇటీవల మదరాసు పబ్లికుసర్వీసు కమిషన్ వారు గావించిన ప్రకటనను తీవ్రముగా నిరసించుచు, తీర్మానము నేడిచ్చట జరిగిన బహిరంగ సభలో ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. సభవార్ డాహైస్కూలు హాలులో పేరెంట్సుసంఘ యాజమాన్యమున, టి. యం. కృష్ణస్వామిఅయ్యరుగారి అధ్యక్షతక్రింద జరిగెను.

దత్తమండలము కాలేజీ పూర్వపు సంస్కృతాచార్యులయిన పి. వెంకోబాచారిగారు సంస్కృత భాష ఉన్నతిని పొగడి భారతీయులు సంస్కృతములో పట్టభద్రతను పొందుటకు గాను విదేశ విశ్వవిద్యాలయముల కేగవలసిన శోచనీయ దుస్థితి కలిగినందులకు విషాదపడిరి.

బెల్లారిన భీమరావుగారు, శాసనసభ్యులు, తీర్మానము నుపపాదించుచు, వంగదేశములో సంస్కృతము నిర్బంధ భాషగా నుండగా, మదరాసు గవర్నరు సలహాదారు లేలకో సంస్కృత భాషనే యీ రాష్ట్రమునుండి తరుమగొట్టుటకు ప్రయత్నించునట్లు పొడగట్టు చున్నదనిరి.

టి. రాఘవాచారిగారు తీర్మానమును బలపరచుచు, రాజకీయ కారణముల చేత రాష్ట్రీయ భావపై నిటీవల జనించిన వక్రాభిమానమును విడనాడి, తెలుగువారు, తమిళులు, కన్నడులు, సంస్కృతమే తమ అందరి "మాతృభాష" అని తలంప వలెనని కోరిరి. మఠాధిపతులు సంస్కృత భాష నేర్చుటకై విద్యార్థులకు భృతి నొసంగవలెనిరి. పిమ్మట తీర్మానము ఆమోదింపబడెను.

ఆలూరు హరిజన వసతిగృహమునకు శాసనసభ్యుని భూరివిరాళము

ఆలూరు హరిజన వసతిగృహమునకు రూ. 1,090 లను భూరివిరాళముగా నొసంగినందులకు శ్రీ డి. గోవిందదాసు, (హరిజన) యం. ఎల్. ఎ., గారికి కృతజ్ఞతను తెలుపుచు, వసతిగృహ సంఘమువారు గురువారము ఆలూరులో జరిగిన సమావేశములో తీర్మానమును కావించిరి.

ఈ మొత్తమును గోవిందరాసుగారు లోగడ ఖర్చులకై అప్పుడప్పుడొసంగుచు వచ్చిరి. ఇందు ప్రస్తుతమున్న బాలురసంఖ్య 30. (స్వ. వి.)

బండి ఆత్మకూరుగ్రామమున అబ్దుల్‌గఫూర్ అను దాదాపు 16 సంవత్సరముల ప్రాయపు మహమ్మదీయబాలుడు 17 వ తేదీని ఒకచెట్టు నెక్కి ప్రమాదవశమున క్రిందబడి దెబ్బలుదగులగా, స్థానిక మునిసిపల్ ఆస్పత్రిలోర్చి చికిత్స యొనర్పబడెను. గాని 22 వ తేదీ మరణించెను. (స్వ. వి.)

తాపలి తాలూకా

ప్రాథమికోపాధ్యాయ మహాసభ

కావలి, ఆగస్టు 24:— శ్రీ నెల్లూరుజిల్లా విద్యాశాఖాధికారియగు జనాబ్ అబ్దుల్ అలీసాహెబు బహద్దర్‌గారి యాజమాన్యమున ద్వాదశవార్షిక మహాసభ జరిగినది. అందులకు తాలూకాయందలి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు 250 మంది విచ్చేసిరి. శ్రీ విద్యాశాఖాధికారిగారు ఉపాధ్యాయులకు హితవును బోధించుచు రాజకీయముగ విద్యాశాఖకు వచ్చుధనము స్వల్పము. అట్టి స్వల్పధనముతోడనే రాజధానియందు విద్యావ్యాప్తి కావింపవలసియున్నది. ఉపాధ్యాయులు తృప్తిజీవనము వాంఛయించి తమయధీనములో నున్న విద్యార్థిలోకమును భావ్యుత్తమపౌరులనుగా తయారుజేయవలయును. ఉపాధ్యాయులు శీలమున, గుణమున, ఆచరణమున మార్గదర్శకులు కావలయును. వారు విధినిర్వహణమునందు ఉదాసీనులు కాకూడదు-అనిరి.

ఆదినమునే వివిధ తాలూకా యూనియన్ల సభలు సమావేశమైనవి. బోర్డుపాధ్యాయ యూనియనువారు ఇటీవల వచ్చిన జి. ఓ. ననుసరించి హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలలో తెలుగు పండితులను నియమింపవలసినదిగ జిల్లాబోర్డు ప్రెసిడెంటువారిని కోరిరి. (ఒ. వి.)

ఆర్యవైశ్య సంస్కరిణ వివాహము

నర్సాపురం, ఆగస్టు 26:— 25-8-40 తారీఖున రాత్రి 8-45 గంటలకు నర్సాపురం హిందూ స్త్రీ పునర్వివాహసహాయక సంఘమువారి యాజమాన్యమున సదరు వితంతు శరణాలయములో ఆర్యవైశ్య సంస్కరణ వివాహము జరిగెను. వరుడు కృష్ణా జిల్లా, బందరు తాలూకా పెడనకాపురస్థుడు శ్రీ కొల్లిపర సుబ్రహ్మణ్యంగారి పుత్రుడు చి॥ వెంకటరత్నం వధువు, తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా, పులుసర్ల కాపురస్థులు, శ్రీ వెచ్చా అయ్యప్ప రాజుగారి, జ్యేష్ఠపుత్రిక చి॥ సౌ॥ సత్యవతమ్మ. (ఒ. వి.)

వ్యవసాయకూలీలసభ

నరసాపురంతాలూకా పెనుమదంగ్రామమందు సాయకూలీలసభ చిట్టేశగుంటలో ఆగస్టు 23 వ తేదీని పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారయిన మ. రా. రా. శ్రీ కేతా నరసింహమూర్తిగారి ఆధిపత్యమున జరిగెను. ఉపన్యాసానంతము ప్రభుత్వసహకారముగోరుచు తీర్మానములు చేయబడెను.

సంఘోద్దేశములను మార్చుటకై 1940 వ సం॥ సెప్టెంబరు 1 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు తెనాలి మారీసుపేటలోని శ్రీ ఆంధ్రరత్నగ్రంథాలయ భవనమున ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ సర్వసభ్యసభ మొక్క ప్రత్యేక సమావేశము జరుపును.



సిప్రా

వనస్పతి సంబంధమగు టాయిలెట్ సబ్బు

చక్కనినురుగు, శుభ్రమైనవాసన, వస్తువులపాడుపత్రత, అరుదైన చల్లదనమును గూర్చు లక్షణములు మున్నగునవి కలిగియుండుటచే ఎటువంటి అభిరుచి కలవారికి కూడా సరిపడును.

అతిసున్నితములైన చర్మములకుకూడ హానిచేయదు

BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.

మద్రాస్ ఏజంట్లు:— ఎన్. వేశాయిగౌండర్ అండ్ కో,
41, బందరు వీధి.

మీ కుటుంబములోని వారి దంతములను కాపాడుటకు మితవ్యయ సాధనము

తల్లులకిది శుభవార్త! శ్రేష్ఠమైనటూత్ పేస్టు. ఖర్చుతక్కువ. ఇందులకు కారణమేమన మితవాతపేస్టులను వాడేదానిలో Kolynos కోలినాస్ పేస్టు సగము వాడిన చాలును. తదితర పేస్టుల కంటె రెండింతలు ఎక్కువసేపు ఉపయోగించును. బ్రష్‌పైఅరఅంగుళము పేస్టు చాలును.

Kolynos కోలినాస్ దంతములను పరిశుభ్రపఱచి, మెరుగుపెట్టే విధానము నమ్ముటకు వీలుకానంత చిత్రముగా నుండును. దంతములకు హాని చేయుర్చు విషక్రిములను ఇది నిర్మూలించి, దంతములను తెల్లపరచును. ఆదా చేసి, మీకుటుంబమునకు శ్రేష్ఠమైన టూత్ పేస్టు ఉపయోగింపవలె ననిన కోలినాస్ Kolynos కొనుడు. ఇది శీఘ్రముగాను, ఎక్కువగాను పుష్కలపఱచును. సునాయాసముగా వాడవచ్చును.

పోడిమికి పెద్దట్యూబును కొనుడు.

కోలినాస్ Kolynos లో జంతువులక్రొవ్వు లేదు. మానవహస్తముతో స్పృశింపబడదు.

KOLYNOS
the economical
DENTAL CREAM

హక్ గారి విజృంభణము

"బ్రిటిషువారు న్యాయము చేయలేదను టెందుకు?"

"కాంగ్రెసే ప్రజాస్వామ్యమును భంగపరిచెను"

హైకోర్టుతీర్పును ఉదహరించుట

మహాత్మునికి బహిరంగ లేఖ

కలకత్తా, ఆగస్టు 26:—

బెంగాలు ప్రధానియగు అఖిలభారత ముస్లిం లీగు కార్యదర్శి సభ్యులను ఆగు ఫజ్లుల్‌హక్ గారు మహాత్మా గాంధీగారికి ఈ క్రింది విధముగా బహిరంగ లేఖ వ్రాసిరి:—

మహాత్మాజీ,

వైస్రాయిగారి రేడియోల చేసినప్రకటన ఆశాభంగకరముగానున్నదనియు, ఇండియాలో ప్రజాస్వామికము లేకుండ చేయుచున్నదనియు, ఇండియాకు న్యాయము కలుగచెయ్యనిచో ఇంగ్లండు తనది న్యాయపక్షమని వాదించుటకు వీలులేదనియు మీరు లండను పత్రికయగు న్యూస్ క్రానికలులో ఒక ప్రకటన చేసినట్లు తెలియుచున్నది. కాంగ్రెసు నాయకులు ఇటువంటి మాటలే పదే పదే చెప్పుచున్నారు. వాటికియ్యదగిన విలువనే ప్రజలిచ్చుచున్నారు. కాని వారిసంగతివేరు. మీ సంగతివేరు. కోట్లకొలది హిందువులకు మీరు చెప్పనదివేనము. ఇతర సంఘములవారు గూడ మీ అభిప్రాయములను లక్ష్యముగానే చూచుచున్నారు. అటువంటి మీరు ఇండియాకు న్యాయము చేయకలేదని కోరుటలో ఇంగ్లండుకు అన్యాయమొనరించినవారైతిరి. ఇదిచాలా దురదృష్టము.

ఇండియాలో ప్రజాస్వామ్యము భగ్నపరుపబడిన మాట వాస్తవమే గాని అందుకు బ్రిటిషువారికన్న ప్రజాప్రతినిధులమని చెప్పుకొను కాంగ్రెసునాయకులే కారకులు. అసంఖ్యాకులగు ముస్లిముల ఇష్టాయిష్టములను కాంగ్రెసు రథము నిర్దయగా త్రొక్కివేయుటకు మీరట్టి సందర్భములలో ఎరుగాడక ఊరకుండుటకు సమ్మతి గూడ నూచించుటకు ఎన్నో ఉదాహరణములు చేసినప్పుడప్పుడు తెలిపియుంటిని నాగపూరు హైకోర్టు వారు ఒకహత్యకేసులో తీర్పుచెప్పుచు, కాంగ్రెసువారి అపరాధములను గురించి తెలిపిన సంగతులను ఇప్పుడుదాహరించుచున్నాను. వాటిని చదివిన తర్వాత, దేశములో ప్రజాస్వామికమును భంగపరుచు బాధ్యతను ఇతరులమీద నెట్టుటకు కాంగ్రెసువారికి హక్కున్నదో లేదో మీరే నిర్ణయించుకొనవచ్చును.

హత్యకేసులో న్యాయమూర్తుల నిర్ణయము

ఈకేసును విశ్వార్డన్ కేసు అని వ్యవహరించుచున్నారు. 19 9 మార్చి 17 వ తేదీ మధ్యరాష్ట్రములో విశ్వా అను గ్రామములో హిందువులకు, ముస్లిములకు సంఘర్షణ ఏర్పడి ఆసంఘర్షణ ఫలితముగా జగదేవరావు పటేలు అను కాంగ్రెసువాది ప్రాణములు కోల్పోయెను.

చాలామంది హిందువులు ముస్లిములు గాయపడిరి. మార్చి 18వతేది 11 మంది ముస్లిములను అరెస్టుచేసిరి. 20వతేది మధ్యరాష్ట్ర శాసనసభలో ఒకహిందూసభ్యుడు అడ్జర్నమెంటు ప్రతిపాదన కొనితెచ్చెను. 19వతేదీ ప్రధాని గారు గ్రామములకు పోయి చూచిరి. 24వతేది గ్రామములోని ముస్లిములు ఖర్చుభరించు పద్ధతిపైన, స్పెషల్ పోలీసులను నియమించిరి. ఏప్రిలు నెలతేది విశ్వాగ్రామములో పురుషులను ముస్లిములనందరిని అనగా 230 మందిని పోలీసువారు పరిశీలించుటకు మొదలిడిరి. వారిని అప్పుడు ఎంబోనిలువబెట్టుటవల్ల చాలామందికి జబ్బు చేసెను. ఇట్టి పరిశీలనకు లోనైనవారిలో 75 ఏళ్ల ముదుసలి, 12, ఏళ్ల 14 ఏళ్ల బాలురుకూడ గలరు. తరువాత మరియొక పరిశీలన జరిగెను. ఈ రెండుమాట్ల పరిశీలనల ఫలితముగా 145 గురు అరెస్టుచేయబడిరి. వడివేసవికాలములో గాలి ఆడనటువంటి 30 అడుగుల పొడవు 20 అడుగుల వెడల్పు మాత్రము గల ఒకగదిలో ఈ 145 మందిని ఒకరాత్రిఅంతయు తిండిలేకుండ నిర్బంధించియుంచిరి. మధ్యరాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గమువారు పోలీసు దరియాప్తును ఏవిధముగా సాగించెనో న్యాయమూర్తుల తీర్పునుండి తరువాత నుదాహరింతును. పోలీసువారు 43 స్టేషనిమీద కేసు పెట్టిరి. సెషన్సు జడ్జి 12 గురిని వదలివేసి ముప్పది యొక్కరికి శిక్షవిధించిరి. 6 గురికి ఉరిశిక్ష, 24 గురికి యావజ్జీవ ద్వీపాంతర శిక్ష. నిందితులు హైకోర్టుకప్పీలుచేయగా, నాగపూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియు' వి. వి. యనుబోసుగారును నిందితుల వంద్నని వదలివేయుచు చెప్పిన తీర్పులో వారు చేసిన విమర్శలు చదువదగ్గవి.

న్యాయమూర్తుల విమర్శలు

అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదన జరుగునపుడు ప్రధాని కనబరిచిన వైఖరిని న్యాయమూర్తు లీరీతిగా విమర్శించుచున్నారు:—

"కోర్టువారు నిర్ణయించకముందే ఎట్టిసేరము జరిగెనో నిర్ణయమైనట్లుగానే సభ్యులు చర్చసమయమున మాట్లాడిరి. ఒక సభ్యుడు తన ఉపన్యాసములో హత్యదారుడెవడో సూచించెను. ప్రధానిఅంతటివాడు జరిగినది హత్యాసేరము అనినిశ్చయించుచు మాట్లాడెను" హిందూ ముస్లిం సంఘర్షణ ఫలితముగా జగదేవరావుపటేలు గారుచావలేదనియు, సుందరగానే యోచించుకొని ఆప్రకారమే పటేలుగారిని హత్యచేసిరయు, ముస్లిములువారిని చంపుటకొరకు ఎప్పుడు వత్తురా అని మసీదులో నుండి కనిపెట్టుకొని చూచుచుండిరయు వారు రాగానే ఎట్టి కారణములేకయే చంపిరనియు ప్రధానిఅసెంబ్లీలో ఉపన్యసించెను.

ప్రధానిచేసిన ఈ ఆరోపణలన్నియు అబద్ధములని న్యాయమూర్తుల తీర్పు బుజువుచేయుచున్నది. కేసునుగురించి ప్రధాని న్యాయమూర్తి గారిట్లు చెప్పిరి.

"ఇది చాలా విచారకరమైన కేసు అన్ని సేరములలో గొప్పదగు హత్యాసేరముక్రింద 43 స్టేషనిని విచారణకు పెట్టిరి. అనేకమంది సాక్షులు నిరుపగా సేరమును బలపరుచుచు అబద్ధపు సాక్ష్యమిచ్చిరి. ఈసాక్షులలో ఏకుమగు చిన్నపిల్లలు. ఫలానిది చెప్పవలెనని ఇతరులు నూరిపోయగా, వారు కోర్టులో ఆసాక్ష్యమే పలికిరి. ఇటువంటి కేసులో తప్పుడు సాక్ష్యము పలుకుట పలికించుట ఫలితము నిరపరాధులను ఉరితీయించుటే. పిల్లలచే అబద్ధమాడించి శత్రువును చంపింప తలచుటకన్న హీనకార్యమింకొకటి లేదు." బోనులో నిలిచి సాక్షులు అబద్ధములు పలికించిరని రెండవన్యాయమూర్తి విమర్శించెను.

పోలీసుదరియాప్తు జరిగినవిధము

కేసు పెట్టుటకుముందు పోలీసు దరియాప్తు జరిగిన విధముగూడ అపభ్రంశముగానున్నది. విశ్వాగ్రామముపైన అధికారముగల సబిన్స్పెక్టరు ముస్లిముఅగుటచేత అతడక్కడనున్నచో తమ యిష్టమున కనుకూలముగా దరియాప్తు జరుగదని కాబోలు అతనిని అక్కడనుండి వెంటనే బదిలీ చేసిరి. "దరియాప్తులో అతనికి మొదటినుండి ఏవిధమగు పాలులేకుండచేసిరి" అని న్యాయమూర్తులు తమ తీర్పులో వ్రాసియున్నారు. న్యాయమూర్తులింకను ఇట్లు వ్రాసిరి:— "సాక్ష్యము నిజము కాదనియు నిర్మితమైనదనియు సులభముగా బయటపడుచున్నది. అందుకు కారణముగూడ తెల్లమే. నిందితులలో ముఖ్యులగు ఇబ్రహీమ్‌గారు ముస్లిముల నాయకులు గనుక వారిని ఈలోకమునుండి తరలించు నుద్దేశ్యముతో 5 గురు సాక్షులు లేనిపోని కథలలో, సాక్షుల అబద్ధములమాలగా క్రిందికోర్టులో ఆగుసరికి ఉరిశిక్ష 24 గురికి యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధింపబడెను. ఎంతమంది ముస్లిములను ఉరితీయించిన, అంతపండుగగా సాక్షులు భావించినట్లున్నది. సత్యముగా రవము, మనుష్య ప్రాణములపట్ల లక్ష్యము, ప్రమాణముచేయుచు అబద్ధమాడగూడదను భయము ఇవియేగియు సాక్షుల కడ్డురాలేదు".

న్యాయమూర్తులు తీర్పును ఇట్లు ముగించుచున్నారు:— "సాక్ష్యమును తారుమారుచేయు ఇటువంటి పోలీసుదరియాప్తుల్లో ఇట్టిఫలితములు కలుగుట తప్పదు. ముస్లిములపైన తమకుగల కసి చేత. పిల్లైనంతమంది ముస్లిముల మెడకు ఉరితాడు తగిలించునుద్దేశ్యముతో కూడబలుకుకొని సాక్షులు తప్పుడుసాక్ష్యము పలికిరి."

సాక్ష్యమిచ్చిన హిందువులేరీతిగా ప్రవర్తించిరో పైనఉదాహరించిన న్యాయమూర్తుల వాక్యములు స్పష్టపరచుచున్నవి.

తీర్పులోనుండి యిన్ని వాక్యములనుదాహరించి మీకలపట కలుగచేసినందుకు క్షమింపవేడుచున్నాను న్యాయమూర్తుల మాటలు యెంత ముఖ్యమైనవో మీరు గుర్తెరుగుదురని నమ్మెదను. రాష్ట్రములో ప్రజాస్వామికము భద్రముగా కాపాడు బాధ్యత వహించిన ప్రధాని, కాంగ్రెసువారు, కాంగ్రెసేతర హిందువుల బాధ్యతారహితముగా వర్తించిరి. నేరమును తామే నిర్ణయించుచు కోర్టువారేమియు చెప్పకముందే, ముస్లిములు హత్యచేయుటకు పన్నాగము పన్నిరని పిరుతేల్పిరి. ప్రహసన ప్రాయమగు పోలీసుదరియాప్తుజరిపినతర్వాత కోర్టులో కేసుపెట్టిరి. సాక్ష్యమిచ్చిన హిందువులనోటినుండి అబద్ధపరంపరలబయలు వెడలెను. ముస్లిముల ప్రాణములను బలిగొను మహోత్సవము వారిలో వ్యక్తమయ్యెను. వారు చెప్పినవి నిజమనినమ్మి సెషన్సుజడ్జి 6 గురికి మరణశిక్ష విధించి, అంతకు నాలుగింతల మందికి యావజ్జీవము ద్వీపాంతరవాసశిక్ష విధించెను.

ఇది ఎంతకష్టమునకు కారణమయ్యెనో ఊహించుకొనుడు. నిందితులలో చాలామందికి డబ్బులేదు వారి ప్రాణముల సంరక్షించుటకు హైకోర్టుకు అప్పీలుచేయు నిమిత్తము డబ్బు సమకూర్చుకొనునప్పటికి బ్రహ్మప్రళయమయ్యెను. ఆడబ్బు చేకూరనిచో, హైకోర్టుకు అప్పీలు చేయకున్నచో, 6 గురు నిరపరాధులకు ముస్లిములు నిహతులై యుండెడివారు 24 గురు జన్మాంతము అండమానులో నవయుచుండెడివారు.

కాంగ్రెసు అధికారములో నిలిచినవారు అల్పసంఖ్యాకులగు ముస్లిములపట్ల ప్రజాస్వామికము పేరిట, ప్రవర్తించినరీతి ఇట్లున్నది మీరింకను ప్రజాస్వామికము న్యాయము అని పలుకుచు, కాంగ్రెసుకోరిన అధికారమియ్యవందుకు ఇంగ్లండుపై నిందమోపుచున్నారు. అట్టి అధికారము సంపాదించి కాంగ్రెసువారు ఇటువంటి ప్రజాస్వామికమునే ఇటువంటి న్యాయమునే రుచిచూపింతురు.

ఎక్కడో ఒక్కకేసునుచూపించి యావత్తు హిందూసంఘముమీద తప్పుపెట్టుటతగదని మీరు చెప్పవచ్చును. కాని ఇట్టి ఉదాహరణములను లెక్కకు మిక్కుటముగా చూపించవచ్చును. ఇతరరాష్ట్రములలో గూడ కాంగ్రెసు అధికారములోనున్నపుడు ఇట్టియన్యాయములు పెక్కుజరిగి, ముస్లిములకు ఆస్తిప్రాణనష్టము సంభవించెను. ఒకప్రశ్న అడిగెదను. నేనిప్పుడు ఉదాహరించినకేసులో, ఏపాపమెరుగనిముస్లిముల ప్రాణములు తీయు ప్రయత్నముకూడదని ఒక్క హిందువుకాని, ఒక్క హిందువుల పత్రికగాని, ఖండించెనా? హైకోర్టుకు అప్పీలుచేసికొనుట హిందువులకు కంటకముగా నుండెననియు హిందూ మంత్రులు ఇతరులుతప్పుడు సాక్ష్యముపుట్టించుట హిందూసంఘమున కిష్టమేననియు తేటతెల్లమగుటలేదా?

మహాత్మునికి వైఖరి

మహాత్మాజీ మీరుయాత్రమేమి చేసితిరి? మీకు నిజమునుసంగతులు తెలియసంకుచాలా? మీసత్యాహింసలకు ఈకేసు వదులపబడిన విధమునకు వైరుధ్యము కనుపించలేదా? బెంగాలు నౌఖాలీ జిల్లాలో హిందువులకు కొంచెము అపకారం జరిగెనని హిందువులకనరమగుచో హింసనుపయోగించవచ్చునని వ్రాసితిరే ఇంతకు నౌఖాలీలో ఒక ముస్లిం కొంచెము తీవ్రముగా నుపద్రవించెను. ఇంతకన్న ఏమీ జరుగలేదు. ఈ కేసులో మూడు ప్రాణములన్యాయముగా బలియగునట్టి పరిస్థితిలో మీరు నోరుమెదపలేదు. మీ మౌనమునకర్థ మేమి?

ముస్లింలీగు కోరికకు అర్థము

హిందువులు ముస్లిములు వేరు వేరు జాతులనియు అధిక సంఖ్యాకుల కధికారమిచ్చునట్టి ప్రజాస్వామికము ఇండియాకు పనికిరాదనియు, ఋజువగుటలేదా? ప్రజాస్వామికము అధిక సంఖ్యాకుల రాజ్యమనుచో, అట్టి ప్రజాస్వామికము పనికిరాదని ముస్లిము లనుటలో తప్పేమున్నది? అధిక సంఖ్యాకులగు హిందువులకధికారము లభించుచో, ఇప్పటికేసులో జరిగినట్లుగా జరుగునని వారు భయపడుట నిరాధారమా?

"దేశములో ప్రాధాన్యము గల కక్షులవారు కొందరు ఆమోదము నూచించని ఎట్టి ప్రభుత్వమునకు దేశశాంతిని రక్షించుమహాబాధ్యతను అధికారమును బదిలీచేయకుడు. అట్టి ప్రభుత్వమునకు లొంగియుండవలెనని నిర్బంధించుటకు తోడ్పడకుడు." అని వైస్రాయిగారి ద్వారా బ్రిటిషు ప్రభుత్వంవారు వాగ్దానమిచ్చుటకు మీరును ఇతర హిందువులును అభ్యంతరము తెలుపుట సహేతుకముగా లేదు.

విశ్వాగ్రామములో ముస్లిముల శాంతి భద్రతలకు హిందూ ప్రభుత్వమువల్ల అపాయమేర్పడలేదా

దేశములో ప్రాధాన్యము గల కక్షకు చెందిన ముస్లిములు అటువంటివారి అధికారమునకు లొంగియుండుటగాని, అట్టివారట్లు లొంగియుండవలెనని బ్రిటిషు ప్రభుత్వంవారు సలహాయిచ్చుటగాని సంభవమా?

కోర్టులో విచారణ కాకముందే ముస్లిములు హత్యాసేర మొనరించిరని మధ్యరాష్ట్ర అసెంబ్లీలో ఉపన్యసకులు చెప్పుట ప్రజాస్వామికాచారములకు ప్రత్యక్ష విరుద్ధముకాదా? ప్రజాస్వామికము భగ్నమైనదనియే చెప్పవచ్చును.

ప్రత్యుత్తర మొసగవలెను

నే నడిగిన ప్రశ్నలకు హరిజనపత్రిక ద్వారా జవాబొసగవలెనని మిమ్ములను కోరుచున్నాను. న్యూస్ క్రానికలలో మీరుపంపిన సందేశమును చదివిన బ్రిటిషువారుగూడ మీ ప్రత్యుత్తరము కొరకెదురుచూచుచుందురు. (అ. ప్రె.)

కలకత్తా కార్పొరేషను

పాకీవారి సమ్మె

కలకత్తా. ఆగస్టు 26: —

కలకత్తా కార్పొరేషనువారిచే నియమించబడి నగరమును శుభ్రపరచుచున్న స్కావెంజరులు 1940 మార్చిలో సమ్మెకట్టారు. ఆటుతరువాత వారి యిబ్బందులనుగురించి విచారణ చేయుటానికి కార్పొరేషనువారు రోకసంఘమును నియమించారు. వారు విచారణచేసి నివేదికనుపంపారు. "వినుక సమ్మె జరిగినప్పుడు స్కావెంజరులు కోరిన కోరికలన్నిటిలోనూ" వరలు పెరగడంవల్ల మనిషికి నెలకు పదరూపాయి అధికంగా యియ్యవలెను లేదా యుద్ధానికిపూర్వం వున్నధరల ప్రకారం స్కావెంజరులమాత్రం ఆహారపదార్థాలను అమ్ముడానికి కార్పొరేషనువారు దుకాణాలను పెట్టించవలెను. ఆసేకోరికను తప్పతిక్కిన వాటినన్నిటిని కార్పొరేషనువారు నెరవేర్చారు. దుకాణాలను పెట్టించడాని కిప్పుడు వీల్లేదు. నెలకు 15 రూపాయిలకు మించని జీతం గలవారికి మాత్రం ప్రతివానికి ఒకనెలకు ఒక రూపాయి అదనంగా యియ్యవలెను. కార్పొరేషనులో సుమారుస్థాలుగా (క్లార్కున్) వున్నవారి ఆర్జనకంటే స్కావెంజరులు మొదలైన కార్మికుల ఆర్జనయే చాలా హెచ్చుగావుంది. కార్మికులలో 10, 12 యేళ్లు వయసుగల బాలురకు బాలికలకు కూడా పనులు యిస్తున్నారు. ఒక కుటుంబంలో మొగుడు, పెళ్లాం, బిడ్డలు కూడా పంపాదిస్తున్నారు. సుమారుస్థాలకుటుంబాల కిటువంటి అవకాశాలేదు. వారి స్త్రీలు బిడ్డలు పనిచెయ్యరు. తనకుటుంబాన్నంతా పురుషుడొక్కడే పోషించవలసివుంది. ఒకసుమారుస్థాలు వకనెలకు 30-40 రూపాయల కంటె హెచ్చు జీతం వుండదు. కార్మికులకు వకనెలకు అంతికంటె హెచ్చుగానే మడుతూవుంది. రెండు షిఫ్టులు యెంతమాత్రం అవసరం లేదు" అని వీరి నివేదికలో వుంది. ఈసంఘసభ్యులం 8 మందిలోను నలుగురు మరివకరిపోర్టును వ్రాశారు. (అ. ప్రె.)

మొదటిసారి సినికుగార్డులు వచ్చుట

కలకత్తా, ఆగస్టు 26:—

ఈవార్త కలకత్తాలో చాలాపేటలలో స్కావెంజరులు సమ్మెకట్టారు. బవుబజారు సెంట్రలు అవెన్యూ దక్షిణ కలకత్తా ప్రాంతాలలో యీవార్త మొదటిసారి సినికుగార్డులను పిలిచారు. వీరిలో చాలామంది యూనిఫారములను తొడిగారు. సాయంకాలంవరకు వీరు కావలికాస్తూవున్నారు.

వీధులలో గాసులాంపులు వెలుగకపోవుట

దీపాలశాఖవారుకూడా సమ్మెకట్టినందున యీవార్త చాలావీధులలో గాసులాంపులను వెలిగించడానికి వీల్లేకపోయింది. ఎలక్ట్రికు దీపాలు సరిగానేవెలిగాయి. చాలారాత్రి అయిన తరువాత సినికుగార్డులున్ను యితరకార్మికులున్ను వచ్చి గాసులాంపులు వెలుగవలసిన వీధులలో దీపాలను వెలిగించారు.

ముందుగా తెలుపకుండా సమ్మెకట్టుట

తాము సమ్మెకటతామని ముందుగా వ్రాతమూలకంగా నోటీసు యియ్యకుండా స్కావెంజరులు యీవార్తప్రొద్దున్న అనూహ్యంగా సమ్మెకట్టినందువారు కలకత్తా మ్యునిసిపలు చట్టమును వుల్లంఘించారు గనక వారు ఎల్లుండి 28 వ తేదీ వుదయం 5 గంటలకు పనిలో చేరకపోతే వారినందరిని కార్పొరేషను వారు పనిలోనుంచి తీసేస్తారు. "అని యీవార్త కార్పొరేషను చీఫు ఎక్జిక్యుటివు ఆఫీసరు వకనోటీసును ప్రకటించారు. అంతకుపూర్వం ఎక్జిక్యుటివు ఆఫీసరు చాలామంది కౌన్సిలరులతో మాట్లాడాడు, చీఫు ఇంజినీరున్ను, ఎక్జిక్యుటివు ఆఫీసరున్ను దీనిని పరిష్కరించవలెనని వారందరూ చెప్పారు.

ఈ వార్త మధ్యాహ్నం కరుక్‌పాపులలోను, వాటకరుక్‌పాలలోను, దీపాల శాఖలను పనిచేస్తున్నవారుకూడా సమ్మెకట్టారు. ఇప్పుడు సమ్మెకట్టిన వారందరూ వీధులవంట వూరేగింపులను జరుపుతున్నారు. కార్పొరేషను వారిక్రింద 1200 మంది స్కావెంజరులున్ను, మరి 8000 మంది యితర కార్మికులున్ను పని చేస్తున్నారు. ఇప్పటివరకు అల్లరులేకజరగలేదు. (అ. ప్రె.)

* * *

పనివారి సంఘాధ్యక్షురాలి ప్రకటన

కలకత్తా, ఆగస్టు 27:—

వెంటనే పనులలో చేరవలెను, లేదా బర్తర్ఫు చేయబడుదురు - అని కార్పొరేషను చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసరు హెచ్చరించినను, పాకీవారి వైఖరిగాని కార్పొరేషను పనివారి వైఖరిగాని యేమియును మారలేదు. ఐనను, సివిల్ గార్డులు, కొంతమంది పాకీవాండ్ర సహాయముతో నగరము నందలి పెంట యెత్తివేయబడుచున్నది.

వైద్యవిద్యార్థులపై ఆంక్ష

73 మందిపై తీవ్రచర్య

కటకము, ఆగస్టు 26:—

ఒరిస్సా మెడికలుస్కూలు విద్యార్థులు 73 మంది 1 సం॥వరకు పాఠశాలకు రాకూడదని ప్రభుత్వమువారు ఉత్తరువు గావించిరి పాఠశాలనిబంధనలలో మార్పులుజరిగినందుకును ఇద్దరు విద్యార్థులు పరీక్షకు కూర్చుండ వీలులేదని మెడికల్ ఎక్జామినేషన్సు బోర్డు గావించిన నిర్ణయమునకును కొంతకాలమునుండియు విద్యార్థులలో ఆందోళన ప్రబలియుండెను. ఆగస్టు 24 తారీఖున 24 మంది ఇవలగొట్టబడిరి. తరువాత వైద్యవిద్యార్థులసభచేసి యిందుకుఅసమ్మతిదెలుపుచు తీర్మానించిరి. 73 మంది విద్యార్థి వసతిగృహమును వదలిపెట్టివెళ్లిరి. ఈ 73 మంది యిప్పుడు ఒక సంవత్సరమువరకు పాఠశాలకు రావీలులేదని ఉత్తరువు చేయబడెను. ఇదివరలో అధికారులు చూపినదయ ఫలింపకపోయె నని ప్రభుత్వప్రకటనము తెలుపుచున్నది.

15 మందిపై 144 సెక్షను

సభలు జరుపరాదని 15 మంది విద్యార్థులపై 144 సెక్షను ప్రకారము నోటీసులు జారీచేయబడెను. (అ. ప్రె.)

ఆత్మస్వాతంత్ర్యము

సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి ఉద్బోధము

అలహాబాదు, ఆగస్టు 26:—

"మనకు రాజకీయ స్వాతంత్ర్యము కావలసినదే. ఆర్థిక స్వాతంత్ర్యము, సాంఘిక, న్యాయశాస్త్ర విషయిక స్వాతంత్ర్యము కావలసినదే. కాని అన్నిటికంటె మనకు కావలసినది ఆత్మస్వాతంత్ర్యము" అని అలహాబాదు విశ్వవిద్యాలయ యూనియనుయొక్క క్రొత్తహాలును తెరుచుచు కాశీ హిందూ విశ్వవిద్యాలయపు పాధ్యక్షుడగు ప్రొఫెసర్ సర్ ఎస్. రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

ఈ ఆధ్యాత్మికస్వాతంత్ర్యము, ఆత్మాభివృద్ధి చాల అవసరమైనవి. మానవుడే ఆధ్యాత్మికాభివృద్ధికి అధికారి. ఎట్టి సాంఘికాభివృద్ధి జరిగినను మానవుని అభివృద్ధికొరకేగదా! అని సర్ రాధాకృష్ణన్ గారనిరి. ఆధ్యాత్మికాభివృద్ధిని, పవిత్రజీవనమునకును ఈ హాలంతోడ్పడుగాక యని సర్ రాధాకృష్ణన్ గారు కోరిరి. (అ. ప్రె.)

బేగమ్ సకినాగారి ప్రకటన

నోటీసు లేకుండ పనివారు సమ్మె చేసినను ఆరోపణమునకు కార్పొరేషను పనివారి యూనియను అధ్యక్షురాండ్రు బేగమ్ సకినాయుయిద్ జాడాసతి ప్రత్యుత్తర మొసగుచు ఆగస్టు 10-వ తారీఖున పనివారు 15 రోజుల నోటీసిచ్చిరనియు, గత మార్చిలో జరిగిన సమ్మె సమయమున గానింపబడిన ఒడంబడికకు భిన్నముగా చేయుటచేత ఈ సమ్మె జరిగెననియు చెప్పుచున్నది. తాత్కాలికముగా కార్పొరేషను వారు ప్రియము అలవెన్సు 1 రూపాయ మంజూరుచేసిరిగాని, రెండు ముఠాల పనివాండ్రను నియమించుటచేత పురుషుల ఆదాయము చాల తగ్గెననియు ఆమె చెప్పెను. పైగా పనివారు యిబ్బందులు పెట్టబడుచుండిరని కూడ ఆమె చెప్పెను. (అ. ప్రె.)

కొత్త స్కావెంజరులను నియమించదలచుట

కలకత్తా, ఆగస్టు 27:—

కలకత్తా కార్పొరేషను కార్యనిర్వాహకాధికారి ప్రకటన ప్రకారం యీవార్త వుదయం స్కావెంజరులు పనిలోకి రానందున కొత్తవారిని నియమించడానికి కార్పొరేషనువారు నిశ్చయించారు. ఇందునిమిత్తం 5000 రూపాయలను శాంక్షను చేశారు.

పోలీసు కమీషనరు ఉత్తరువు

ఈ సమ్మెకట్టు విషయం ఊరేగింపులు మొదలైనవాటిని జరపగూడదని కలకత్తా పోలీసు కమీషనరు ఒక ఉత్తరువును చేశాడు.

25 మందిని అరెస్టుచేయుట

ఈ వుత్తరువు నుల్లంఘించినందున యీవార్త సాయంకాలం 25 మందిని అరెస్టుచేశారు.

కలకత్తాకు చేరువనున్న పట్టణాలలో మ్యునిసిపలు స్కావెంజరులుకూడా సమ్మెకట్టారు. కలకత్తాకు తూర్పునవున్న కమరహట్టి, బారానగరు పట్టణాలలో మ్యునిసిపలు స్కావెంజరులు యీవార్త మధ్యాహ్నం సమ్మెకట్టారు.

దీపాలశాఖవారి 1000 మంది సమ్మెకట్టు

స్కావెంజరులపట్ల సానుభూతిని తెలపడానికి కార్పొరేషను దీపాలశాఖవారు 1000 మంది కూడా సమ్మెకట్టారు. అందువల్ల యీవార్తరాత్రి కలకత్తాలో భారతీయులు నివసించేపేటలలో చాలా పొద్దుపోయేదాకా దీపాలు వెలుగలేదు. తరువాత ఆఫీసరులున్ను సివికుగార్డులున్ను వచ్చి దీపాలను వెలిగించారు. ఒకవీధిలో వీరు వెలిగిస్తూవుంటే యింకోవీధిలో సమ్మెకట్టినవారు దీపాలను ఆర్పేస్తూవచ్చారు. (అ. ప్రె.)

అజీర్తివల్ల రాత్రంతా నిద్రలేకుండా ఉండెను

కృషెన్ పుణ్యమున ఇపుడు ఒళ్లెరగకుండా నిద్రపోవును

ఈయన కంటికి కునుకులేకుండా ఎన్నో రాత్రులు గడిపినాడు. ఎన్నోమందులు పుచ్చుకున్నా ఏమీ ఫలితం లేకపోయింది. ఆఖరుకు రోజు కృషెన్ పుచ్చుకోటం ప్రారంభించినాడు. అదే అతనికి సరిగా కావలసిన ఔషధము. ఆతని దిసవ జాబులోని విజయగాథ వినండి:—

"నేను కృషెన్ సాల్ట్సు తీసుకోడం మూడు నాలుగేండ్ల క్రిందట ప్రారంభించాను. అజీర్ణము వల్ల కొన్ని సంవత్సరాలు దుర్భర బాధ ననుభవించాను. నిద్ర అనేది లేకుండా ఎన్నో రాత్రులు, వారాలుగడిచినాయి. నా ఆరోగ్యము సంపూర్ణంగా నాశనమవడం ఆరంభించింది. అప్పుడు కృషెన్ తీసుకోవడం ప్రారంభించాను కొద్ది రోజుల్లోనే నొప్పి తగ్గడం కనుపడింది. అలాగే తీసుకుంటున్నాను. నొప్పి పూర్తిగా తగ్గిపోయింది. అప్పటినుండి నియమంగా "కృషెన్" పుచ్చుకుంటున్నాను. ఇపుడు నా వయసు 50 సం॥ ఎప్పుడు పడితే అప్పుడు ఏది పడితే అది తిని జీర్ణించుకోగలను. హాయిగా ఒళ్లెరుగకుండా నిద్రపోతున్నాను కృషెన్ పుణ్యాన. జె. హెచ్. సి.

మీ కాలేయమున, మూత్రాశయములను, జీర్ణకోశము మున్నగు వాటికి మందిశక్తినిచ్చి క్రమముగా పనిచేయుసామర్థ్యమునిచ్చు 6 వైద్యశాస్త్ర లవణములు కృషెన్‌లో కలసియున్నవి. మీ అవయవములను శుభ్రపరచి రక్తమును శుభ్రముగ చేయును.

అలెగ్జాండరు రోగరుగారి రాక

15 మంది నిపుణులు సలహాదారులు కూడ వత్తురు

సిమ్లా, ఆగస్టు 27:—

బ్రిటిషు సప్లయిమంత్రి ప్రతినిధులుగ అలెగ్జాండరు రోగర్ గారు మరి ఆరుగురు ఈదేశము వచ్చుచున్నారు. వీరికి సహాయులుగ 15 మంది నిపుణులు సలహాదారులు వత్తురు. ఇండియాలో ఆయుధములు తయారుచేయు కేంద్రములను వీరు పరిశీలింతురు. ఇండియా దక్షిణాఫ్రికా దేశములు గాక మరియే యితర సామ్రాజ్యదేశములకు పోదురో తెలియదు. అలెగ్జాండరురోగరుగారు గోతులలో దాగిచేయు బ్రేంచియుద్ధమునకు సంబంధించిన వ్యవహారములను పరిశీలించు డైరెక్టరు జనరలుగ గత యుద్ధసమయమున పనిచేసిరి. ఇప్పుడు టాంకుల నిర్మాణమునకు సంబంధించిన ముఖ్యాధికారిగ ఇంగ్లండులో పనిచేయుచున్నారు.

తూర్పు సామ్రాజ్యదేశముల ప్రతినిధుల సమావేశములో రోగరుగారు వారితోవచ్చువారు కలిసి 65 గురు పాల్గొందురు. భారతదేశమునకు 5 గురు ప్రతినిధులుగ నుందురు. వీరికి ఇండియా ప్రభుత్వంవారి సప్లయిసభ్యులు నాయకులుగా నుందురు. (అ. ప్రె.)

శ్రీ నిత్యానంద కనుగోగారు కలకత్తా వచ్చుట

కలకత్తా, ఆగస్టు 27:—

ఒరిస్సా మాజీమంత్రి శ్రీ నిత్యానందకనుగోగారు సేవనల్ ప్లానింగుకమిటీ సభకుగాను బొంబాయి వెళ్లుచు నిచ్చటికి వచ్చిరి. సేవనల్ ప్లానింగు కమిటీసభ ఆగస్టు 30 తారీఖున పండిత నెహ్రూగారి అధ్యక్షత క్రింద ప్రారంభమగును. (అ. ప్రె.)

వార్తలు - విశేషాలు

పూనా తిలకుమహారాష్ట్ర విద్యాపీఠ పట్టప్రదానోత్సవం సెప్టెంబరు 18 వ తేదీ జరుగుతుంది. స్నాతకోపన్యాసాన్ని శ్రీ సి. రాజగోపాలాచారిగారి రీయటాని కొప్పుకొన్నారు.

* * *

పంజాబు అసెంబ్లీ ప్రతిపక్షవర్గపు డిప్టీలీడరు రాధాకృష్ణ గోపాలదత్తు బొంబాయిపోయి యీవార్త పండిత జవహర్లాలు నెహ్రూగారితో రాజకీయపరిస్థితిని గురించి చర్చించారు. నిన్న సర్దారు పటేలుతోగూడా మాట్లాడారు.

* * *

హైదరాబాదు హారికేను నిధి యిప్పటికి 9 లక్షల 43 వేలు అయినది.

* * *

నంబలు నది పరవలతో డోల్పూరు ప్రాంతాల రెండువందలమంది గ్రామీయులు యింట్లు లేకుండా అల్లాడుతున్నారు. పశువు లెన్నో చచ్చిపోయినవి

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ శ్రావణ బ॥ ఏకాదశి
బు॥ ఆగస్టు 29 గురువారం
సూ॥ ఏ సా 4-25 ఆ ఉ 8-19 వర్జం
రా 8-19 మొ 9-55 కు.
బు॥ ద్వాదశి ఆగస్టు 30 శుక్రవారం
సూ॥ ద్వా సా 3-28 పున ఉ 8-14 వర్జం
సా॥ 4-3 మొ 5-37 కు.

ఆంధ్రపత్రిక
1940-వ సం॥ ఆగస్టు నెల 28 వ తేది
బుధవారము

ఆయుధోత్పత్తి

భారతప్రభుత్వమువారు తమ సైనిక శాఖకు కావలసిన ఆయుధములను, యింతవరకును బ్రిటనునుండి దిగుమతి చేసుకొనుచుండిరి. ముఖ్యమగు ఆయుధముల నీ దేశమున తయారుచేయించుటలేదు. ఈపద్ధతి ఎంతప్రమాదకరమైనదో గత ఐరోపా మహాసంగ్రామమున అధికారులకు కొంతవరకు దెలిసివచ్చెను. అపుడు ఆంగ్ల దేశము, పశ్చిమ రంగమున తనకు గావలసిన ఆయుధముల తయారు చేసుకొనుటయే కష్టముగ నుండెను. అరేబియా, తూర్పు ఆఫ్రికారంగములయందు కావలసిన ఆయుధములగూడ సప్లైచేయుట బ్రిటనుకు అసాధ్యమని తెలిసెను. అప్పటి నుండియు చాలమంది సైనికాధికారులు, భారతదేశమున ఆయుధనిర్మాణశాలల విరివిగ స్థాపించి క్లిష్టపరిస్థితుల కవసరమగు ఆయుధముల నన్నిటి నిచటనే యుత్పత్తిచేయుటకు ఏర్పాటు లొనర్పవలెనని హెచ్చరించుచుండిరి. అందుచే, ఆయుధనిర్మాణశాల లీదేశమున నిదివరకుకంటె కొంత అధిక మొనర్పబడినను, దేశీయావశ్యకతలకు తగినంత విరివిగ నెలకొల్పబడలేదు.

ఇప్పుడు జరుగుచున్న యుద్ధసమయమున భారతదేశరక్షణావ్యవకతలకును, మధ్య, సమీప ప్రాచ్యరణరంగములకును అవసరమగు ఆయుధసామగ్రి నీ దేశమునతయారు చేయుటకు అవసరమగు సలహా లొసగుటకుగాను, బ్రిటిషుప్రభుత్వమువారు, సర్ అలెగ్జాండరు రోజరుగారి నిచటకుపంపుట సంతోషదాయకము. వీరీదేశమున నుండగనే అక్టోబరుమాసమున, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మొదలగు, పూర్వార్ధ గోళమునందలి బ్రిటిషు అధినివేశ ప్రతినిధుల సమావేశముగూడ ఢిల్లీయందు జరుగును. ఆయా దేశములయందలి ఆయుధముల ఉత్పత్తిసౌకర్యముల గురించి ఆ సమావేశమున చర్చింపబడును. ఐరోపా యందలి ప్రస్తుత సంగ్రామ పరిస్థితుల గమనించుచో, ఇట్టి సమావేశము యొక్క ఆవశ్యకత ప్రతివారికిని స్పష్టమగును. తూర్పు రంగములయందు యుద్ధమును జయప్రదముగ సాగింపవలెననినచో, ఈ ప్రాంతములందలి బ్రిటిషు అధినివేశములన్నియునుగూడ, తమకుగల అవకాశములబట్టి, పూర్తిగ ఆయుధోత్పత్తికి పూనుకొనవలసి యుండును.

కాని, ఈ సందర్భమున భారత ప్రభుత్వమువారు గావించిన ప్రకటనను చూచినచో, భారతదేశమును ఆయుధ నిర్మాణ విషయమున, స్వయంసమృద్ధము గ నొనర్పవలసిన యావశ్యకత గలదను గుర్తించిరా యని యనుమానము గల్గును. ప్రాచ్యఖండములందలి ఇతర బ్రిటిషు అధినివేశములయందలి ఆయుధోత్పత్తిని పురస్కరించుకొని, అనవసరమగు ఆయుధ నిర్మాణప్రయత్నము లీదేశమున గావింపవలసి యుండునని భారతప్రభుత్వ ప్రకటనయందు గలదు. అనగా, యితర దేశములం దుత్పత్తి చేయబడు వానిని వదలి, మిగతవానిలో నీ దేశమున ఎక్కుడు సౌకర్యములు గల ఆయుధముల మాత్రమే ఇచట తయారు చేయుటకు ప్రయత్నించెదరని భావింపవలసి వచ్చుచున్నది. ఈ విధానము దూరదృష్టి నేమాత్రమును సూచించదు. ఇపుడు మధ్యధరాసముద్రమున యుద్ధపరిస్థితులవలన, బ్రిటనుకు భారతదేశమునకు రాకపోకలు కష్టమైనటులనే, భారతదేశమునకును, ప్రాచ్యఖండములందలి ఇతర బ్రిటిషు ప్రాంతములకును గూడ రాకపోకలు కష్టసాధ్యమగు పరిస్థితు లేర్పడవచ్చును. అపుడు భారతదేశము, శత్రుదాడులను, పూర్తిగ స్వశక్తివలననే ప్రతిఘటింపవలసియుండును. ఆయుధములకుపూర్తిగ స్వయంకృషి పైననే ఆధారపడవలసి యుండును. అందుచే, భారత ప్రభుత్వమువారు నిర్ణయించుకొనబోవు ఆయుధనిర్మాణకార్య మిందుకు అనుగుణముగ నుండవలెను. నేటి సంగ్రామములందు మనుష్యబలము కంటె యంత్రబలమధికముగ ప్రయోగింపబడుచున్నది. విమానములు, టాంకులు, సకవచశతఘ్నులు, సమృద్ధిగ లేనివారు సంగ్రామమున విజయము నేమాత్రము నాశింపజాలరు. ప్రభుత్వమువారు, భారత దేశమును శత్రుదాడులనుండి రక్షింప దలచినను, తూర్పు మధ్య ప్రాచ్యదేశములయందలి రణరంగముల కాయుధముల సరఫరా చేయగోరినను ఈ దేశమున ఆధునిక యుద్ధయంత్రములన్నింటిని నిర్మించుకర్మాగారముల వెంటనే నెలకొల్పవలెను. చర్చిలు ప్రధాని ఇటీవల ప్రసంగించుచు, మరి మూడు వత్సరములవరకైనను సంగ్రామము సాగునని ప్రకటించెను. అందుచే, ఈ దేశమున నీ కర్మాగారముల నిపుడు నిర్మించినను, ఆయుధనిర్మాణము జరుగునప్పటికి సంగ్రామము ముగియునేమో యని తలంపనక్కరలేదు. భారతప్రభుత్వమువారు దేశరక్షణ నన్నామముల విషయమునను ఆయుధ నిర్మాణ వ్యవహారమునను, ఎప్పటికప్పుడు సరిపెట్టుకొనుటకు ప్రయత్నింపక, దూరదృష్టిని వహించి, సుస్థిరమగు సైనిక, ఆయుధ నిర్మాణ కార్యక్రమ మవలంబించు టవసరము.

ప్రజాస్వామ్యము పనికిరాదా?

బెంగాలుప్రధాని గాంధిమహాత్మునకొక శ్రీముఖమును బంపుచు ఆయన న్యూస్ క్రానికిలుకు పంపిన ప్రకటనలో బ్రిటను యీ దేశమున ప్రజాస్వామ్యమును నాశముజేయుచున్నదని చేసిన ఆరోపణ యేమాత్రమును సత్యము గాదనియు, కాంగ్రెసువారే ప్రజాస్వామ్య సిద్ధాంతములకు ప్రతికూలముగ నడుచుచుండిరనియు, వారిమూలముననే అది యీ దేశమున నాశనమయ్యెననియు నోజాహరణముగ వివరించి వారేమి చెప్పెదరని అడుగుచున్నారు. గాంధిమహాత్ముడేమి చెప్పునో ఊహింపగోరము. కాని ఫజులుల్ హకుగారు యీ లేఖ మూలమున యేవిధముగ నైనను భారతదేశ విభజనసూత్రమును సమర్థింప ప్రయత్నించిరనియు, వైస్రాయి చేసినప్రకటనలో అల్పసంఖ్యాకుల విషయమై తెల్పిన మాటలు వారికి యిచ్చిన హామీ అవసరమని నిరూపింపబూని రనియు జెప్పక తప్పదు. అల్పసంఖ్యాకప్రధాని కేంద్రప్రభుత్వమున జాతీయప్రభుత్వమును నిర్మించినను కాంగ్రెసు అందుచేరి పని చేయుటకు సిద్ధముగనున్నదని శ్రీ రాజగోపాలాచారిగారు చేసినప్రకటన సకారణముగ నున్నదని బ్రిటను అంగీకరించునేమో యనుభయముతో బ్రిటిషు వైఖరినే బలపరచుటకును, తాత్కాలికముగ జాతీయప్రభుత్వ మేర్పడినను ప్రజాస్వామ్యప్రభుత్వ విధానము జయప్రదముగ నుండునేమో యని యిప్పుడే అట్టి ఆలోచనలు సాగకుండ చేయుటకును నాగపూరు హైకోర్టుతీర్పు సహాయముతో నీ లేఖను మహాత్మునకు వ్రాసిరిగాని యిందు సూత్రాభిప్రాయమును దేనిని గాని ఫజులులుహకుగారు దెలుపలేదు.

ప్రజాస్వామ్య మనగా అధికసంఖ్యాకపాలన మైనపుడు, హిందువు లధికసంఖ్యాకపాలనమున నున్న మధ్యరాష్ట్రములో చాందూరు విశ్వహత్యకేసులో అన్యాయముగ మహమ్మదీయుల నురిదీయించబూనినపుడు మహమ్మదీయుల కిట్టి విధానమున న్యాయ మెట్లు గలుగునని ఫజులులు హకుగారి ప్రశ్నయై యున్నది. ఇది సందేహములతోను, అవిశ్వాసములతోను పరస్పర సద్భావశూన్యత్వముతోను యేర్పడినది. ఇందు పరాశ్రయఅస్వతంత్రబుద్ధియు గాన్పించుచున్నది. మహమ్మదీయులును, అల్పసంఖ్యాకులును తమ హక్కుల నేయే విధముల రక్షించుకొనగోరెదరో అందుకు కాంగ్రెసు సమ్మతింపసిద్ధముగనున్నదని యొత్త చెప్పినను ఆ మాట నాలించక యీ యొక సాదృశ్యమునుజూపి హిందూప్రభుత్వ మిటుల జేసినదని నిందించుటయు మాత్రము యుక్తము గాదు. బ్రిటిషుప్రభుత్వము తన బాధ్యతను వదలుకొనకుండుటకు యిట్టి సంకుచిత వ్యక్త్యభిప్రాయములు ప్రాబల్యము గాంచుటయే ముఖ్యకారణమగుచున్నది.

ఇప్పుడొకవేళ భారత దేశమును ముస్లిం హిందూ భాగములుగ విభజించుకొన్నను అల్పసంఖ్యాక సమస్య తీరదు. ఉభయత్ర హిందువులును, మహమ్మదీయులును అల్పసంఖ్యాకులుందురు. వారియెడల సర్వాంగీకృతమగు మార్గము ననుసరింపక తప్పదు. ఆ పనినే యిపుడు చేయవచ్చును. బ్రిటను యెల్లకాలమును తన ఆధిపత్యము నీ దేశమున నుంచుకొన గోరుచు భారతీయుల చేతులలో నధికారమును వదలుట కేదో ఒక ఆటంకమును జూపుచునే యుండునను నైజమును మాత్రము ఫజులులుహకుగారును వారి ధోరణిలో మాట్లాడువారును జ్ఞాపకముంచుకొనవలెను. మనలో మన మీ సమస్యలను పరిష్కరించుకొనలేమని యిట్టి ప్రకటనలు చేయుచున్నంత కాలమును యీ దేశమున బ్రిటను ఆధిపత్యము సురక్షితముగ నుండగలదు. మహమ్మదీయసోదరులు తమహక్కులను రక్షించుకొను ప్రభుత్వవిధాన మీదేశమున నేర్పడుటకు బ్రిటిషు మధ్యవర్తిత్వము నెంత అపేక్షించినను వారే కాంగ్రెసు తత్వము సరియైనదని త్వరలోనే నిర్ణయించకతప్పదు. నిజముగా భారతదేశమున ప్రజాస్వామ్యమును విచ్ఛిత్తు చేయుచున్నామా యను ఆలోచన రాకపోదు. మహాత్ముని విమర్శ యే న్యాయమైనదని తెలియగలదు.

వ్యాఖ్యలు — విమర్శలు

(*)

గాంధిమహాత్ముడు ఆహోరాత్రస్యా ప్రచారం సాగిస్తూనేవున్నాడు. కాంగ్రెసు నిర్మాణకార్యక్రమంలో ప్రధానాంశంగా వుండనే వున్నది. ఐనప్పటికీ హరిజనసమస్య ఇంతవరకు పరిష్కారం కాకపోవటం హిందూసంఘం అంతటికీ అవమానకరం. పట్టణవాసాల మాటెలావున్నా పల్లెటూళ్లలో ఆర్థికంగాను, సాంఘికంగాను హరిజనులు అధమాధమస్థితిలో వున్నారని చెప్పకతప్పదు. ఆ చిర కాలంలోనే కాంగ్రెసువారు ప్రభుత్వాధికారం త్యజించటంచేత హరిజనుల పరిస్థితు లేమీ మారలేదు.

* * *

అసలే మాలమాదిగలు మూడు సుడ్డలకు కరవై పరమ దౌర్భాగ్యస్థితిలో వున్నారు. గోరుచుట్టుమీద రోకలిపోటన్నట్టు దీనికితోడు అసహాయులైన హరిజనులపైన అగ్రజాతుల దౌర్జన్యం కూడా చెలరేగితే మరిగతీ? నర్సాపురం తాలూకా వేడంగిపాలెంలో పట్టపగలు, రాజవీధిలో గ్రామస్థులెవరో ఒక హరిజనుణ్ణి గట్టిగా చితక్కొట్టి, బురదలోకి ఈడ్చారట. హరిజనుల్లో కొందరు దుర్భావలాడారనే నెపంమీద మాలమాదిగలెవ్వరినీ కూలికి పిలవరాదనీ, పుల్లలు వగైరాలెచ్చుకోనివ్వరాదనీ ఆవూరి కాపులంతా సమ్మెకట్టారనీ, ఆ కారణంచేత హరిజనులు తింటికేక దిక్కుమాలిన స్థితిలో వున్నారని ఒక విలేఖరి వ్రాస్తున్నాడు.

* * *

ఉత్తర విశాఖపట్నం జిల్లాలో హరిజనులకు చాకళ్లు సుడ్డలతికరనీ, మంగళ్లు క్షురకర్మ వగైరా చేయరనీ ఆ జిల్లాలోని హరిజనసేవకులొకరు వ్రాస్తున్నారు. ఒక్క విశాఖపట్నంలో నే కాదు. తెలుగుదేశంలో దాదాపు అన్నిజిల్లాల్లోను ఈ పద్ధతే అమల్లో వుందని చెప్పొచ్చు. పట్నాల్లో ఈ భేదాలం పాటింపబడటంలేదు. పల్లెటూళ్లలో మాత్రం ఈ పట్టుదలలింకా రాజ్యంచేస్తూనే వున్నవి. ఒకవంక సనాతనత్వానికి పట్టుగొమ్మలైన మధుర, తిరువాంకూరు మొదలగు ప్రదేశాల్లో దేవాలయ ప్రవేశానికి కూడా హరిజనులకు ఆటంకం లేకపోగా, జాతీయోద్యమంలోను, సంఘసంస్కరణంలోను ముందడుగు వేసిందని చెప్పబడే ఆంధ్రదేశంలో, క్రీస్తుశకం 1940 సంవత్సరంలో కూడా ఇలాంటి దౌర్జన్యాలు, దురాచార పిశాచాలు తలదూపటం సిగ్గు, సిగ్గు! ఈసంఘ దౌర్జన్యం అంతరించేవరకు హిందూ సంఘం పైకిరాలేదు. దేశం ముందుకుపోలేదు. హరిజనసంఘంవారు, హిందూమహాసభవారు, ఆర్యసమాజం మొదలైన ప్రజాహితసంస్థలవారంతా ఈవిషయమై శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాం.

* * *

చెన్నపట్టణంలో ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యపట్టణం కావాలి అని ఆంధ్రమహాసభవారు తీర్మానించారు. చెన్నపట్టణం జనాభాలో రమారమి సగం ఆంధ్రులున్నారని చెప్పుకుంటాం. అయితే చెన్నపట్టణంలో నివసించే ఆంధ్రుల బాలబాలికలు మాతృభాష నేర్చుకోటానికి అవకాశాలు మాత్రం సున్న. కార్పొరేషను పాఠశాలల్లో తెలుగు భాషకు కల స్థానం అత్యల్పం. ప్రభుత్వంగాని కార్పొరేషనుగాని ఈ సౌకర్యం కలగజేయనప్పుడు ప్రజలు స్వయం సహాయం మీద ఆధారపడకతప్పదు.

* * *

మైలాపూరులో వుండే ఆంధ్రులు మొన్న శ్రీగంటి లక్ష్మన్నగారి అధ్యక్షతక్రింద సమావేశమై తెలుగుపిల్లలకుగాను ఒక ప్రైమరీ స్కూలును ప్రారంభించటానికిన్నీ, క్రమంగా దానినే మిడిల్ స్కూలుగ చేయటానికి నిశ్చయించారు. అప్పుడే ఏడెనిమిదివందల రూపాయలు కూడా చందాలు వేసుకున్నారు. మైలాపూరులో సంపన్నులైన తెలుగువారు చాలామంది వున్నారు. వీరు పూనుకుంటే ఇలాంటి పాఠశాలలు ఒకటిగాదు, పెక్కింటిని ప్రారంభించవచ్చును. తెలుగువారు అధికంగావుండే జార్జిటౌను, చాకలిపేట, మాంబళం మొదలైన అన్నిభాగాల్లోను ఇలాగే పాఠశాలలు వెంటనే వెలవాలి. కార్పొరేషనువారు వీటికి తగిన ఆర్థిక సహాయం చేసేట్టు ఆందోళన సాగించాలి ఈ సందర్భంలో శ్రీ రామచంద్రుని వెంకటప్పగారు చేస్తున్న కృషికి చెన్నపట్టణంలోని ఆంధ్రులంతా తప్పక తోడ్పడాలి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మె

నైజాంస్టేటు రైల్వేపోలీసు చర్యఫలితం

హైదరాబాదు, ఆగస్టు 28:—

నైజాంస్టేటు రైల్వేపోలీసువారు తమ విశ్వవిద్యాలయ గౌరవచిహ్నముల నవమానపరచినందుకు అసమ్మతిదెల్పుచు నిన్న 8 వందలమంది ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు సమ్మెకట్టిరి.

విశ్వవిద్యార్థులకు కొందరికిన్ని, రైల్వేపోలీసులకున్ను యేదో తగాదావచ్చెను. దానిమీదపోలీసులు విశ్వవిద్యాలయచిహ్నములను నీలపుపెట్టెల్ని లీలగ లాక్కున్నారు. తరువాత విశ్వవిద్యాలయం హాస్టళ్లనుంచి విద్యార్థులు పోలీసుస్టేషను వద్దచేరి కిటికీలు బద్దలు కొట్టిరని, ఖైదీలుండే కొట్టును బద్దలుకొట్టి తెరవటానికి ప్రయత్నించిరని తెలుస్తున్నది.

రైలుస్టేషనువద్ద అల్లరి జరిగినది. ఆగోలలో డివిజనలు పోలీసు సూపరింటెండెంటుగారికి కొద్దిగా గాయాలు తగిలినవి. (అ. ప్రె)

అ. భా. కాం. కమిటీసభ

సెప్టెంబరు 15 తారీఖున వార్ధాలో జరుగును

అలహాబాదు, ఆగస్టు 27:—

రాబోవు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ సెప్టెంబరు 13 తారీఖునను, అ. భా. కాం. కమిటీసభ సెప్టెంబరు 15 తారీఖునను జరుగునని సభ్యులకు తెలుపబడెను. (అ. ప్రె.)

మౌలానా అబుల్ కలమ్ ఆజద్

కలకత్తా, ఆగస్టు 27:—

కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్ కలమ్ ఆజదుగారు వార్ధానుండి నేడిచ్చటికి తిరిగి వచ్చిరి. (అ. ప్రె)

రాజప్రతినిధి కౌన్సిలు పునర్నిర్మాణము

క్రొత్తసభ్యులపేర్లు సూచింపబడుట

(మా ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, ఆగస్టు 28:—

లీగువారు తమ వైఖరి నింకను నిర్ణయింపకపోయినను విస్తరింపబడిన రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గము విషయమై యిచ్చట విశేషముగా సంభాషణలు జరుగుచున్నవి. యెవరికి అవకాశము కలదని విచారించుచున్నారు. లీగువారు రాజప్రతినిధి సూచనను అంగీకరింపవలెనని 'సర్' బిరుదాంకితులగు మహమ్మదీయ ప్రముఖులు గావించిన ప్రకటనమువలన, భారతీయులకు నిజమైన అధికారము సంక్రమింపజేయనిదికేవలము రాజప్రతినిధి కౌన్సిలును విస్తరించుటకు లీగువారు అంగీకరింతురా యను అనుమానము రాజకీయవేత్తలకు కలిగినది. లీగువారు తమ ప్రతినిధులను పంపనిచో క్రొత్తవారు నలుగురికంటె యెక్కువ యుండరు. డాక్టర్ అంబేడ్కారు, సర్ మన్మథనాథముఖర్జీ లేకశ్యామప్రసాదముఖర్జీ, సర్ కాస్జీజహాంగీరు లేక సర్ హోమీమోడీ, ఫజాలీకరీంబాబులు కౌన్సిలులో నుండవచ్చును. హోండిపార్టుమెంటు ఫజాలీకరీంబాబు వశము చేయబడవచ్చును ఇట్లు చేయుటవలన ఒక్క ముఖ్యశాఖ భారతీయుల వశము చేయబడినదగును. సిక్కు విషయమై యింకను నిర్ణయము గావింపబడకపోయినను, ఒకప్రతినిధికి మంచిఅవకాశముండునని స్పష్టమగుచున్నది. సిక్కు కౌన్సిలు విషయమై ఇండియా ప్రభుత్వమువారికిని బ్రిటిష్ప్రభుత్వమువారికిని ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచున్నవి. సర్ జోగీంద్రసింగుకుగాని, ఉజ్జలసింగుకుగాని మంచి అవకాశముండును. డా॥ గోపాలచంద్రనరాంగ్ గారికి అవకాశములేదు హిందూ మహాసభవారు పంపినపేర్లలో గోకుల్ చంద్ నారంగ్ పేరులేదు. జయకరుగారికి అవకాశముండునని తలపబడుచున్నది లీగువారు ఉద్యోగము స్వీకరించుచోగి లేక 7 గురు రాజప్రతినిధి కౌన్సిలులో నియమింపబడవచ్చును.

వ్యవసాయ పరిశోధన సంఘము

నిన్న వ్యవసాయపరిశోధక సంఘసభజరిగెను. దానిలో సింధుమంత్రి రాయ్‌సాహెబు గోకుల్‌దాసుగారు సంఘముయొక్క ఆర్థికస్థితినిగూర్చి ప్రస్తావించిరి. హైదరాబాదుతప్ప తక్కిన సంస్థానములు తాము వాగ్దానముచేసిన మొత్తములలో సగమైనను యివ్వలేదని ఆయన చెప్పెను.

(తంతి)

శ్రీ రాజగోపాలాచారిగారి సూచన

సర్ అబ్దుల్లా హారూన్‌గారి విమర్శ

కరాచీ, ఆగస్టు 27:—

'శ్రీ రాజగోపాలాచారిగారి సదుద్దేశమును నేను శంకింపను. కాని ముస్లిమ్‌లీగ ప్రధానోద్దేశ్యములు ఆయనకు అర్థముకాలేదు' అని ఒక ప్రకటన గావించుచు సింధు ముస్లిమ్‌లీగు నాయకుడు సర్ అబ్దుల్లా హారూన్‌గారు చెప్పుచున్నారు. మహమ్మదీయులు ఉద్యోగ సంవాదార్థము ప్రయత్నించుటలేదు. ఇతర ప్రజలవలె ఒకజాతిగా స్వతంత్ర జీవనమును గడుపవలెనని కోరుచున్నారు. ఆచారిగారి సూచన స్థిరముగా అమలుపరుపబడునని గారంటీ యేమి? భావి రాజ్యాంగ విధానములో స్థిరమైన యేర్పాటుల ద్వారా ఈ ఆచారిగారి భావములు వ్యక్తపరుపబడదగును, అని ఆయన చెప్పుచున్నాడు.

(అ. ప్రె.)

రాబోవు కాంగ్రెస్‌మహాసభ

రావల్‌పిండిజిల్లాలో జరుగవచ్చును

రావల్‌పిండి, ఆగస్టు 27:—

రాబోవు కాంగ్రెస్‌మహాసభను ఉత్తరపంజాబులోను, సరిహద్దురాష్ట్రమునకు దగ్గరగాను జరుపవలెనని కాంగ్రెస్‌మహాసభాధ్యక్షుడు నిర్ణయించియుండుటచే స్థానిక కాంగ్రెస్‌వారులు తగిన స్థలమునకై పర్యటనము గావించుచున్నారు. మూడు ప్రదేశములు బాగుగా నున్నవని వారు తలచిరి పంజాబు కాంగ్రెస్ కమిటీకి వారు నివేదిక సంపుచున్నారు. కాశ్మీర మహమ్మదీయులు హెచ్చుగా కాంగ్రెసుసభకు రావలసుటకు గాను సభను రావల్‌పిండిజిల్లాలో జరుపవలెనని కాశ్మీరు జాతీయనాయకులు కాంగ్రెస్‌మహాసభాధ్యక్షుని కోరినట్లు తెలియుచున్నది. ఈ కారణములచేత రావల్‌పిండిజిల్లాలో రాబోవు కాంగ్రెస్‌మహాసభ జరుగవచ్చును. (అ. ప్రె.)

సం॥ రా॥ కాంగ్రెస్ కార్యవర్గ సభ

సెప్టెంబరు మొదటివారములో జరుగును

లక్నో, ఆగస్టు 27:—

సం॥ రా॥ కాంగ్రెస్ కార్యవర్గ సభ సెప్టెంబరు 1 తారీఖున జరుగును. రాజకీయ స్థితి, వాలంటీరు దళముల విషయమై ప్రభుత్వ వైఖరి, రాజప్రతినిధి ప్రకటనకు అసమ్మతి దెలుపుట, సం॥ రా॥ కాంగ్రెస్ నాయకుల అరెస్టులు సభలో విచారింపబడును. పండిత నెహ్రూగారు సభకు వత్తురు. (అ. ప్రె.)

యుద్ధ సహాయం

ముస్లింలీగువారి కర్తవ్యము

మహమ్మదీయ నాయకుల ప్రకటనము

సిమ్లా, ఆగస్టు 27:—

ఈ విషమసమయమున ముస్లిమ్‌లీగు వర్కింగ్ కమిటీవారిపై గొప్పబాధ్యతకలదనియు ఆబాధ్యతను వారు సరిగా నిర్వర్తింపవలెననియు కోరుచు, కేంద్ర శాసనసభ్యులగు సర్ ఏ. ఎచ్. గజ్నవీ, సర్ అబ్దుల్ హమీద్, సర్ మహమ్మద్ యామీన్ ఖాన్, నవాబ్ సర్ మహమ్మద్ ఫరూకీగారలు ఒక ప్రకటనము గావించియున్నారు. 1905 సం॥ లీగు స్థాపింపబడిన స్వదు మహమ్మదీయులకు నాయకమణియగు విఖారుల్ ముల్కుపై బడిన బాధ్యత యిప్పుడు జిన్నాగారిపై బడెననియు, ప్రతిష్ఠకుగాని, పేరుకుగాని జిన్నాగారు పెనుగులాడక మహమ్మదీయుల క్షేమమునకై ఆయన నిర్ణయములు గావించుగాక యనియు వారు కోరుచున్నారు. రాజప్రతినిధి, ఇండియా మంత్రిగారలు గావించిన ప్రకటనలవలన లీగువారి కోర్కెలు సంతృప్తి పరుపబడెనని వారనుచున్నారు. ఈ సమయమున లీగుగారు ఉపయుక్తములగు సూచనలు గావింపనిచో మహమ్మదీయుల ప్రతిష్ఠకు భంగము కలుగును. కాంగ్రెసువారు యేమిచేసెదరో యని లీగువారు వేచియుందురని ప్రజలలో నభిప్రాయ మేర్పడియున్నది. యిప్పుడట్లు చేయరాదు. యుద్ధములో సహాయము చేయరాదని లీగువారు తీర్మానించి యుండ పంజాబు, బెంగాలు మున్నగు ప్రాంతముల మహమ్మదీయులు యుద్ధములో తోడ్పడ దలచుచున్నారు. ఈ రాష్ట్రముల మహమ్మదీయులు లీగు సైనను వదలెదరు గాని, యుద్ధములో సహాయము నిరాకరింప నిష్టపడరు. నిజముగా కాంగ్రెస్‌వారి పద్ధతినే అవలంబించుచు పైకి మాత్రము అన్యముగా నగపడు పద్ధతిని లీగువారు అవలంబించుచో లీగులో చీలిక తప్పదు. దీనికి జిన్నాగారే బాధ్యు లగుదురు-అని ప్రకటన తెలుపుచున్నది.

(అ. ప్రె.)

ఈజిప్టు మంత్రివర్గము

రాజీనామాయివ్వలేదని ప్రధాని తెలుపుట

కైరో, ఆగస్టు 27:—

నిన్నరాత్రి ప్రధాని హసన్ సబ్రీపాషాగారు తమ రాజీనామాను ఫరూకురాజుగారికి అందజేసినారు. క్రొత్తమంత్రివర్గమును ఏర్పాటుచేయవలసినదని వారిని రాజుగారు కోరారు.

రాజీనామా యివ్వలేదట

కైరో, ఆగస్టు 27:—

ఇవాళ మధ్యాహ్నం పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, తనమంత్రివర్గం రాజీనామాయివ్వలేదని ప్రధాని హసన్ సబ్రీపాషాగారు తెలిపారు.

ఆర్జెంటైనా అధ్యక్షుడు

రాజీనామా ఉపసంహరించుట

బుయెనాసుఐరిస్, ఆగస్టు 27:—

ఆర్జెంటైనా అధ్యక్షుడు అర్టిజ్‌గారిచ్చిన రాజీనామాను కాంగ్రెసు అంగీకరించనందున, దానిని వారు ఉపసంహరించినారు.

ఫ్రాన్సును హిట్లరుకు అర్పించారు

విమానబలమును సరిగా వినియోగించలేదు

వెటెయిను, వేగాండులపై మాజీవిమాన మంత్రినింద

న్యూయార్కు, ఆగస్టు 27:—

న్యూయార్కు రేడియోలో మాత్రమే యిచ్చిన సంభాషణలో మార్షలు పెటెయిను, వేగాండు నేవాని తమజేతాన్ని హిట్లరుకు అర్పించారని, పూర్వం ఫ్రెంచి విమానమంత్రిగానుండిన పియరీ కాట్‌గారు తెలిపారు. ఫ్రాన్సుకు ముసలి డొక్కలు, ప్రాతవారు, అలసిపోయిన సేనానులు ఉండినారు ఫ్రాన్సుకు లభించినవిపత్తుల కన్నిటికి ఫ్రెంచి జెనరలు ప్లాపు వారే బాధ్యులు వేగాండునేవాని యిచ్చిన మిలిటరీ ఉత్తరువులు ప్రకటింపబడితే అవి ప్రపంచానికి ఆశ్చర్యం కలిగిస్తాయి. ఫ్రెంచి విమానదళము తగినంతలేదుగాని ఉన్నదానిలో సగంకంటె తక్కువే యుద్ధానికి పంపబడినదని అమెరికా ప్రజలకు ఇంకా తెలియదు. ఫ్రాన్సుకు 3000 మొదటిశ్రేణి విమానములుండినవి. 1800 మాత్రమే వినియోగించబడినవి జర్మనుల నడకను ఆలసింపజేయడానికి ఏదీనాపనమొనర్పబడలేదు. రస్తా, వంతెన, రైలుమార్గము, ఆయుధ కర్మాగారము ఏదీకూడా బ్రద్దలుచేయబడలేదు. అని అతడు చెప్పెను.

జర్మనీ ఇటలీలమీద బ్రిటిష్ విమానదాడి

బర్లిను నగరముమీద 36 నిమిషములదాడి

ఇటలీ ఉత్తరభాగంలో 40 నిమిషములలో 6 టన్నుల బాంబులు

బర్లిను నగరవీధులలో బాంబుల ముక్కలు వెదజల్లబడియున్నవి

స్టాకుహోం, ఆగస్టు 27:—

బర్లిను నగరములో నున్న స్వీడెనుదేశపు పత్రికాప్రతినిధులు యిట్లు తెలియజేసిరి. బర్లిను నగర వీధులలో ప్రేలిన బాంబులముక్కలు వెల్లాచెదరుగా పడియున్నవి. కరపత్రములు కూడా కుప్పలు కుప్పలుగా పడియున్నవి. గత ఆదివారంనాడు జరిగిన బ్రిటిషు విమానదాడియొక్క ఫలితమిది.

గతరాత్రి జరిగిన విమానదాడి 36 నిమిషముల కాలము జరిగెను.

లండను, ఆగస్టు 27:—

జర్మనీమీద జరిగిన బ్రిటిష్ విమానదాడి యొక్క ఫలితపర్యవసానములను గూర్చి జర్మనీ సరిహద్దులవద్దనుండి కొన్నివార్తలు వచ్చెను. వైనందు జిల్లానుండి వార్తలు వచ్చెను. అనేక సైనికస్థావరములకు, ఫ్యాక్టరీలకు కాల్వలకు, ఆనకట్టలకు చాలా నష్టము కలిగెను. కలోను నగరములోని జనులు ప్రొద్దుకుంకినతోడనే 6 గంటలకు నిద్రపోవుచున్నారు. ఎందువల్లననగా అర్ధరాత్రివేళ బ్రిటిష్ విమానములు దాడి వెడలు సమయమునకు వారు కొంత నిద్రపోయి లేవగల్గుదురు.

జర్మనులు ప్రకటించుకొన్న వార్తల ప్రకారముగా ఒక్కటే జర్మనువిమానము గత రాత్రి బర్లిను నగరముమీద ఎగిరెను. కాని బాంబులను వేయలేదు.

కాని బర్లిను నగరములోని అమెరికను విలేఖరులద్వారా తెలియుచున్న విషయమేమనగా:- బర్లిను నగరముమీద ౩౬ నిమిషములకాలము బ్రిటిష్ విమానదాడి జరిగెను. క్రిందినుండి జర్మను ఫిరంగులు కాల్చబడినట్లుగా శబ్దములు వినిపించలేదు.

శత్రురాజ్యములలోని విమానాశ్రయముల మీద నిన్న బ్రిటిష్ విమానములు పట్టపగలు బాంబులువేసి వచ్చినవి. గతరాత్రికూడా యీ విమానదాడి సాగింపబడెను. జర్మనీ, పోలండు, బెల్జియంలోను, జర్మనులాక్రమించిన ప్రాంతములోను మొత్తము 27 విమానాశ్రయములమీద బాంబులు వేయబడెను.

ఒక జర్మను విమానం ఇంగ్లాండుకు నెల్లి మరలివచ్చుచుండగా నెదర్లీ విమానాశ్రయం వద్ద ఆ జర్మను విమానమును బ్రిటిషువిమానములు పడగొట్టెను.

ఇటలీలోని విమానాశ్రయములమీదకూడా బాంబులు వేయబడెను.

జర్మనిలో లూనానగరమందు కృత్రిమ కిరసనాయిలు తయారు చేసెడి పెద్ద ఫ్యాక్టరీ కలదు. ప్రపంచములోకెల్ల ఇది చాలా పెద్దరసాయనద్రవ్యపరికల్పన ఫ్యాక్టరీ. దీనిమీదనే ముఖ్యముగా బ్రిటిషు విమానాలు బాంబులనువేసెను. చాలా బాంబులు ఈ ఫ్యాక్టరీమీద వేయబడెనని, రెండు బాంబులు భవనముల మీద సరిగా పడెను. ౫ నిమిషములైన పిమ్మట పెద్ద మంటలు పైకిలేచెను. మరొకమారు ఆ ఫ్యాక్టరీమీదనే తిరిగి బాంబులు వేయబడెను. ఈ విమానదాడి అచట 2 గం. సేపు జరిగెను. క్రిందినుండి విమానఫ్ఫు ఫిరంగులు కాల్చబడుచుండెను.

జర్మనులో ఫ్రాంకుఫర్టులో కిరసనాయిలు శుద్ధిచేసెడి ఫ్యాక్టరీకలదు. ఆ ఫ్యాక్టరీమీద 50 ప్రేలుడు బాంబులును 40 చిచ్చుబాంబులును వేయబడెను. మంటలు కన్పించెను. అచటనున్న ఒక విమాన ఫ్యాక్టరీమీదకూడా బాంబులు వేయబడెను. కొద్దికాలములోనే 6 భవనములు నిప్పంటుకొని తగులబడెను.

ఇటలీమీద

లండను, ఆగస్టు 27:—

గతరాత్రి ఇటలీలోను, జర్మనీలోను గల ముఖ్యమైన సైనిక స్థానములమీద బ్రిటిషు విమానములు దాడివెడలెను.

ఉత్తర ఇటలీప్రాంతములో బ్రిటిషు విమానములు దాడివెడలి 40నిమిషములలో 6 టన్నుల బాంబులను వేసెను. ట్యూరిను నగరములోని ఫియాట్ మోటారు కర్మాగారములమీదను, మిలానులోని మాన్నేటు ఫ్యాక్టరీలమీదను బాంబులు వేయబడెను. ౬ వేల అడుగుల ఎత్తువరకు పొగలేచెను.

జర్మనీలో గ్రాఫింవద్ద మందుగుండు సామాను చేసేఫ్యాక్టరీకలదు. దానిమీద బ్రిటిషువిమానాలు బాంబులను వేసెను.

హోస్టు, కలోను, లీప్జిగు, మీదను హాం, ప్పెర్టీ అను ప్రదేశాలలోని సప్లయిడిపోలమీదను గతరాత్రి బాంబులు వేయబడెను.

ఒక బ్రిటిషు విమానం మాత్రం తిరిగిరాలేదు. మరొకటి ఏమైనదో కన్పించుటలేదు.

బార్డియా, బాంబా. డెస్సీలపై దాడి

ఆఫ్రికాలో యుద్ధచర్యలు

ఏథెన్సు, ఆగస్టు 27:—

డెస్సీలోని ఇటాలియను స్థానముపై తిరిగి బాంబులు వేయబడినవి. విమానాశ్రయ భవనములకును, రవాణా ఒండ్లకును చాలా నష్టము కలిగించబడినది. రెండు మంటలు రేగినవి. ఫ్రెంచి విమానములు విస్తారంగా పరిశీలన యాత్ర జరిపినవి. అన్ని విమానములు తిరిగి వచ్చినవి.

బార్డియా బాంబాపై దాడి

కెయిరో, ఆగస్టు 27:—

నావికాదళము వారి ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది.—

ఆగస్టు 23, 24 రాత్రి, సైన్య నివహములన్న ఇటాలియను నౌకాశ్రయమైన బార్డియాపై బ్రిటిషు యుద్ధనావలు దాడితీసినవి. లిబియాకోస్తాలోనున్న బాంబాలోని జలవిమాన స్థానములపైన బాంబులు కురిసించినవి. రెండుచోట్లపైనుండ్లు జయప్రదంగా కురిపించబడినవి. బార్డియాలో మనవానవలు హార్బరులోనికి చొచ్చుకొని లక్ష్యములను సూటిగా కొట్టినవి. మనవానవలేమీ నష్టము కలేదు.

జపాను రాజ్యాంగ ప్రతినిధుల మార్పు

విదేశవిధానములో మార్పులేదు

లండను, ఆగస్టు 27:—

జపాను రాజ్యాంగప్రతినిధులను 40 మందిని టోకియో రప్పించి వారి బదులు ఇతరులను నియమించుటకు విదేశాంగమంత్రి నిర్ణయించెను. దీనికెన్నో ఆశ్చర్యాలు ఇవ్వబడినవి. కాని ఇంగువల్ల ఇటీవల కోనోయి రాకుమారుడును, విదేశాంగ మంత్రి తెలిపిన జపానువిధానంలో ఏమీ మార్పు లేదు. చేను లండనులో ఆంగ్ల - జపానుమైత్రి కుదుర్చడానికి ఉన్నాను. ఉభయ దేశాల మైత్రి ధృఢపరచవలెనను ప్రభుత్వభావము, అని జపాను రాయబారి తెలిపెను.

ఆక్సిసు రాజ్యాలపట్ల అయిష్టము

స్విజర్లాండుకు నాజిపత్రిక మందలింపు

రోము, ఆగస్టు 27:—

జర్మనుపత్రిక "వోల్కిషెమర్ బేబాక్టర్" స్విట్జర్లాండుకు మరొక గట్టి మందలింపు యిచ్చినదని అధికార ఇటాలియను వార్తాసంఘము తెలుపుచున్నది. ఆక్సిస్సు రాజ్యాలపట్ల అయిష్టము కలిగి, ప్రొత్తయూరోపియను పరిస్థితికి తాళలేకయున్న స్విస్సు మనస్తత్వము వింతలకు కారకము గావచ్చునని ఆ పత్రిక తెలుపుచున్నది.

బ్రిటిషు ప్రభుత్వమునకు అధిక్షేపణ

బెర్లిన్, ఆగస్టు 27:—

బ్రిటిషు వైమానికులు పలుమారు స్విట్జర్లాండు తాటస్థ్యమును భంగమొనర్చుచున్నందువ వారి తటస్థ స్విట్జర్లాండు సరిహద్దులను గౌరవించునట్లు చేయవలసినదని బ్రిటిషుమంత్రికి గట్టిగా జాబు వ్రాయవలసినదని రాజకీయ శాఖాధ్యక్షునికి స్విస్సు ప్రభుత్వము ఉత్తరు విచ్చినది.

ఫ్రెంచి రాయబారుల మార్పులు

83 మంది తొలగింపబడుదురనుసూచన

లండను, ఆగస్టు 27:—

ఫ్రెంచి రాయబారులలో ముఖ్యమైన మార్పులు రేపటి ఫ్రెంచి అధికారగెజెటులో ప్రకటింపబడగలవని లియాన్సులేడియో తెలుపుచున్నది 15 మంది మంత్రులు, ముగ్గురు గౌరవ సలహాదారులు, 19 కౌన్సులు జెనరలులు, 23 మంది సలహాదారులు అంతకలసి మొత్తం 83 మంది ఉద్యోగులు ఉద్యోగమునుండి విరమింపబడెదరు. ఫ్రాన్సులోని క్రొత్త అత్యంతవల్ల తమార్పులు చేయబడుచున్నవని విదేశ వ్యవహారి కార్యదర్శి, పత్రికలకు తెలిపెను. వీరిలో అనేకమంది మంచిరాజ్యసేవకులున్నారు. ప్రస్తుత సందర్భవసరముల బట్టి వారిని కోరిన త్యాగాన్ని వారు ఆ దృష్టితోనే చేయవలసినదని వారికి అతడు విజ్ఞప్తి చేసుకొనెను.

ఇంగ్లాండుపై విమానదాడి మందగించినది

(*)

ఇంగ్లాండు వైరృతిప్రాంతపట్టణ మొకటి ఎక్కువ నష్టపడెను

స్త్రీలు కొందరు చంపబడిరి

ప్రయాణికుల రైలుబండిపై జర్మను విమానదాడి

లండనులో సినిమాప్రదర్శనములు నిరాటంకంగా జరుగుచున్నవి

లండను, ఆగస్టు 27:—

ఇంగ్లాండు వైరృతిభాగములోని ఒక పట్టణముమీద గతరాత్రి 60 జర్మను విమానములు సముద్ర కెరటములవలె వచ్చి కొన్ని చిచ్చుబాంబులను 50 పెద్ద ప్రేలుడుబాంబులను వేసెను. ఆ పట్టణములోని స్త్రీలు పురుషులాంధ్రుడీపల శరణాలయభవనములో దాగుకొనిరి. ఆ భవనముమీద సరిగా ఒకబాంబు పడెను. ఆ స్త్రీలు కొందరు ఆ దెబ్బకు మరణించిరి. ఆరాత్రి యీ రీతిగా విమానదాడి జరిగినపిమ్మట పగలు ఒక్క జర్మను విమానం మాత్రం అప్పుడప్పుడు ఆపట్టణముమీదకు వచ్చి వెళిలిపోవుచుండెను. క్రిందినుండి ఫిరంగులను కాల్చుటవల్ల ఒక జర్మను విమానం పడగొట్టబడెను దానిలోని వైమానికులు ముగ్గురు ఖైదీలుగా పట్టుబడిరి.

ఇంగ్లాండు ఆగ్నేయకోస్తా పట్టణముల మీదను వైరృతికోస్తా పట్టణములమీదను మిడ్లాండ్సులోను నేటి సాయంకాలం జర్మను విమానములు దాడివెడలెను. రెండువిమానాలు పడగొట్టబడెను. మిడ్లాండ్సులో కొన్ని బాంబులు ఒకతోటలోపడెను. కొన్ని గోల్ఫుఆటఆడే మైదానంలో పడెను. మిగిలిన బాంబులు పెక్కు ఫ్యాక్టరీలపైబడెను. వైరృతిప్రాంతములో ఒక జర్మనువిమానం పడగొట్టబడెను. మరొక విమానము ఇంగ్లీషు చానెలువద్ద పడగొట్టబడెను.

ఒక జర్మను విమానములో నుంచి మిడ్లాండ్సులోని ఒకపట్టణములో ఒకజర్మను వైమానికుడు క్రిందికిదిగెనను విషయమై పోలీసు దరియాప్తు జరుగుచున్నది.

జర్మను విమానసష్టం

బ్రిటిషు విమానసష్టం

ఆగస్టు 1 తేదిమొదలు 8 తేదీవరకు బ్రిటిషువారిని 1055 విమానములు నష్టమైనవని జర్మనులు ప్రకటించుచున్నారు కాని ఆతేదీలమధ్య బ్రిటిషువారిది 287 విమానాలు మాత్రమే నష్టమైనవి. ఇటలీతో చేయుచున్న యుద్ధంలో నష్టమైన విమానాలకూడా యీసంఖ్యలో చేరియున్నవి. యుద్ధారంభమునుండి యింతవరకు బ్రిటిషువారికి 948 విమానాలు ఇతర యుద్ధరంగములలో నష్టమైనవి. జర్మనీతో పోరాడుటవల్ల 920 విమానాలు నష్టమైనవి ఇటలీతో జరిగిన పోరాటంలో 23 బ్రిటిష్ విమానాలు నష్టమైనవి.

నిన్నటిదినం మొత్తం 47 జర్మనువిమానాలు పడగొట్టబడెను.

గతరాత్రి బ్రహ్మాండమైన విమానదాడి

500 మైళ్ళ కోస్తామీద జర్మనువిమానాలు విస్తరించెను

లండను, ఆగస్టు 27: —

నిన్నసాయంకాలం చీకటి పడితోడనే హెడ్డుకుయొక్క విమానదళము అత్యధికసంఖ్యయైనది ఇంగ్లాండుమీదకు విడిచిపెట్టబడెను. నేటి తెల్లవారజామువరకును ఈ జర్మనువిమానాలు ఇంగ్లండుపై దండయాత్ర సాగించుచునే యున్నవి. 500 మైళ్లపొడుగున విస్తరించినకోస్తా ప్రాంతమునంతను యీవిమానాలు ఆవరించెను. ఇంగ్లండు ఉత్తరభాగమునుండి దక్షిణభాగమువరకు ఈశాన్యమునుండి, మధ్యమునుండి మీదుగా నైరృతిభాగంవరకు విమానములు వ్యాపించి బాంబులు వేయుచునేయుండెను. ఇంతటి విస్తారమైన విమానదాడి ఇంతవరకెన్నడును జరిగియుండలేదు.

కీటుకూతలు వేయుచు క్రిందపడుచుట్టి చిచ్చుబాంబులు మిడ్లాండ్సులోనున్న ఫ్యాక్టరీలమీద పడెను. అచటి ఫ్యాక్టరీలకు నష్టము కలిగెను. ఇచట చాలా ప్రాంతములలో బహుదీర్ఘకాలం విమానదాడి జరిగెను. కాని ఇంత దీర్ఘకాలం విమానదాడి జరిగినను తక్కువ బాంబులే వేయబడెను. కొన్ని లండను నగరానికి వెలుపలి ప్రాంతాలలో పడెను.

లండనులోని ఒక ప్రాంతములో 6 గంటల కాలము విమానదాడి జరుగుచునే యుండెను. ఆ ప్రదేశంమీదకు కొలదివిమానాలు మాత్రమే అప్పుడప్పుడు వచ్చుచు పోవుచు ఉండెను. ఇంగ్లాండులో ఇతర ప్రాంతాలలో కూడా విమానదాడి 6 గంటలకాలము లేదా కుమారు అంత దీర్ఘకాలము జరుగుచునే యుండెను.

జర్మనువిమానాలు బాంబులనువేసి ఫ్యాక్టరీలను ఎక్కువ నాశనము చేయజాలకపోయెను. అందువల్ల దీర్ఘకాలం ఆ ఫ్యాక్టరీలమీదనే అవి ఎగురుతూఉంటే క్రిందనున్న ఫ్యాక్టరీలలో పని జయగకుండా కొన్నిగంటలకాలం పని ఆగిపోగలదు. కనుక యీవిధంగా ఫ్యాక్టరీలు పనిచేయకుండా నిరోధించి కొంత అల్లరి ఆగడము చేయవలెనేయుద్దేశంతోనే జర్మనువిమానాలు యింత దీర్ఘకాలం విమానదాడిని సాగించుచున్నవి.

రష్యా-రుమేనియా

సరిహద్దుల సంఘర్షణ

ధ్రువపడని వార్త

లండను, ఆగస్టు 28:—

రుమేనియా రష్యా సరిహద్దులలో సంఘర్షణము జరిగినట్లు తెలియుచున్నది. కాని యీ వార్త ధ్రువపడలేదు. బి. బి. సి. వార్త ప్రకారం యీ విషయం బుకారెస్టు నుంచిగాని, మాస్కో నుంచిగాని ధ్రువపడలేదు. (రాయిటర్)

ఇంగ్లాండులోని వైరృతిప్రాంతములో ఒక పట్టణము అత్యధికమైన నష్టమును పొందినది. ఇంతటినష్టము విమానదాడివల్ల ఏ పట్టణమునకును ఇంగ్లాండులో ఇంతవరకు కలుగలేదు. రాత్రి యంతేయు జర్మనువిమానాలు వచ్చుచునేయుండెను. చాలా పెద్దపెద్ద ప్రేలుడు బాంబులును, చిచ్చుబాంబులును ఆ పట్టణమంతటను వేయబడెను. ఆపట్టణమునకు చుట్టుప్రక్కలకూడా వేయబడెను. ఆపట్టణములో ఎంతనష్టముకలిగినదో, ఎంత జనహాని కలిగెనో ఇంకను తెలియలేదు.

ఇంగ్లాండు ఆగ్నేయప్రాంతంలో ఒక జర్మను విమానం పడగొట్టబడెను అది రెండు యిండ్లమీదపడెను. అవి రెండును ధ్వంసమయ్యెను. ఆ విమానంలోని ౫ గురు వైమానికులు ఆకాశగొడుగులతో క్రిందికిదిగిరి. ఆ యిండ్లలోనివారు సొరంగములలో దాగుకొనియుండిరి. వారికి దెబ్బలు తగులలేదు. ఆ జర్మను వైమానికులను బ్రిటిష్ పోలీసులు పట్టుకొనిరి.

లండను ఆసుపత్రిపై బాంబులు

లండనులోని ఒక ఆస్పత్రిపై బాంబుపడెను. బహిరంగా ఉన్నరోగులు సొరంగములలో ఉంచబడిరి. లేవలేనిరోగులు పరుపులక్రిందపరుండియుండిరి. రెండు బాంబులు ఆస్పత్రి సమీపంలో పడి ఆస్పత్రి గజగజలాడెను హాని ఏమియు కలుగలేదు.

మిడ్లాండ్సులో రెండుపట్టణములు

గతరాత్రి మిడ్లాండ్సులో రెండు పట్టణముల మీద బాంబులువేయబడెను. పెద్దమంటలుపుట్టెను. ఫ్యాక్టరీలకు నష్టముకలిగెను. కొందరికి దెబ్బలు తగిలెను. కొందరు మరణించిరి.

లండనుమీద

లండనుమీదకుమాత్రము ఒక్క జర్మనువిమానముమాత్రమే ఒక్కొక్కసారిగావచ్చి దండెత్తిపోవుచున్నది. లండనుప్రక్క గ్రామములో బాంబులుపడెను. స్వల్ప నష్టం, కొద్దిజనహాని కలిగెను.

ప్రయాణికులరైలుబండిమీద

ఇంగ్లండు యీశాన్యకోస్తాప్రక్క ప్రయాణికుల రయిలుబండి పోవుచుండగా దానిమీద జర్మను విమానం తోటాలను కురిపించుచునే యుండెను. ఆ రయిలుబండి నిలువకుండపోయి ఒక కొండ సొరంగములోనికి పోయి అక్కడ నిలచెను. బ్రిటిషు విమానాలువచ్చి ఆ జర్మను విమానమును తరిమివేసెను.

లండనుమీద

నేటిరాత్రి లండను నగరంమీద 2 గంటల సేపు విమానదాడి జరిగెను. జర్మను విమానాలు వెడలిపోయెనుకాని తిరిగి ముప్పావు గంటలో శత్రువిమానాలు మరలవచ్చెను. రెండవ మారు విమానదాడి ఎక్కువకాలం జరుగలేదు.

ఒకవిమానం లండనుమీదకు వచ్చి కొన్ని చిచ్చుబాంబులను వేసెను. కొన్నిబాంబులు గయాసు ప్రదేశములో పడెను. నష్టమేమీ కలుగలేదు.

లండను నగరంలో గత రాత్రి సినిమాలు నాటకశాలలలోను ప్రదర్శనములునిరభ్యంతరముగానే జరిగినవి. నాటక మందిరములలోని జనులెవ్వగు మందిరములనువిడిచి బయటకు పోనేలేదు.

లండనునగరంలోని వైరృతి భాగంలో, ఈశాన్యభాగంలో వాయవ్యభాగంలో క్రింద నుండి విమానఫ్ఫు ఫిరంగులు కాల్చబడెను.

ఇతర ప్రాంతాలలో

ఇంగ్లాండు యీశాన్యకోస్తాలోని అనేక ప్రాంతాలలో మొత్తము 200 చిచ్చుబాంబులు గత రాత్రి వేయబడెను. గ్రామాలలో కొలది చోట్ల మాత్రమే మంటలు పుట్టెను.

మిడ్లాండ్సులోని ఒక పట్టణముమీద మాత్రము చాలా పెద్ద ప్రేలుడు బాంబులు చిచ్చుబాంబులు వేయబడెను గ్రామములు, కలప సామానులు నిల్వచేసే దొడ్డిలో పెద్ద మంటలు పుట్టెను. జనహాని చాలా తక్కువ.

17 పట్టణములమీద

వేల్సులో 8 పట్టణముల మీదను, ఇంగ్లాండు నైరృతి ప్రాంతంలో 2 పట్టణములమీదను, ఇంగ్లండు ఆగ్నేయ భాగంలో 5 పట్టణముల మీదను, మిడ్లండ్సులో 7 పట్టణముల మీదను గతరాత్రి బాంబులు వేయబడెను.

నేటిదినం పగలు

లండను, ఆగస్టు 27:—

నేటిదినం పగలు జర్మను విమానదాడి చాలా తగ్గినది. కొద్ది విమానాలు ఇంగ్లీషు చానెలు సముద్రతీరమునందు కన్పించెను. వానిలో కొలది మాత్రమే ఇంగ్లాండులోనికి పోయెను.

వైటు దీవిమీద

కొన్ని బాంబులు వైటు దీవిమీద వేయబడెను. అవి సముద్రతీరము వద్దనే పడెను, సాత్తు నష్టం జననష్టం ఏమీ కలుగలేదు.

రుమేనియా విమానము హంగరీ విమానముపై దూకుట

"యుద్ధచర్య" చేసినదని హంగరి వార్తాసంఘ ప్రకటన

రుమేనియా సైన్యములు ట్రాన్సిల్వేనియా సరిహద్దుకు నడచుచుండుట

ఇటలీ - గ్రీసు

క్రొత్తమార్పు ఏమీ కలుగలేదు

గ్రీసును ఇటలీ పత్రికలు బెదరగొట్టుట

లండను, ఆగస్టు 27:—

రూటరువారి రాజకీయ వ్యవహార విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

గ్రీసుకు విరోధంగా ఇటాలియను పత్రికలలోను, రేడియోలోను ప్రచారం తగ్గకపోయినప్పటికినీ, పరిస్థితి ఎక్కువ చండాలము కాలేదు. ఇటలీ స్వయంగా బాల్కను శాంతికి భంగం కలిగించాలని ఉద్దేశించినట్లు క్రొత్త సాక్ష్యమేమీ లేదు. అయినా, బ్రిటిషుగారంటీ గట్టితనమును పరీక్షించడానికి ఆల్బేనియను సైన్యములను వినియోగింపదలచవచ్చునన్న సంగతి మరచిపోగూడదు. వ్యవహారములు పూర్తిగా తనకు అనుకూలంగా ఉండకపోవచ్చుగాబట్టి, నిజంగా ఇటలీ విపరీతానికి దిగకుండదా అని ఇంకా సందేహంగా ఉన్నది. మెటక్సాసు సేవానితో మనులోని ఆడే ఆటవిధము జర్మనీకి తృప్తిగలిగించ లేదని చెప్పుటకు కారణమున్నది. గ్రీసు నౌకావతరణస్థానములను, విమానస్థానములను, ముఖ్యముగా క్రీటును, ఉపయోగించడానికి యుద్ధంలేకుండా మనులోనే సంపాదించగలిగితే అది గొప్ప విజయమన్నమాటే కాని, ఇటాలియను దాడులకు గ్రీసు లొంగిపోయే సూచన ఏమీ కనపడడం లేదు. అభరుకు వారు చెదరినట్లు కూడ లేదు.

ఇటలీపత్రికలు గ్రీసును బెదరగొట్ట యత్నించుట

ఈలోగా, ఈశాన్య సరిహద్దులో చిక్కులు గలగలవని గ్రీసును ఇటలీపత్రికలు బెదరగొట్టుతున్నాయి. బల్గేరియాప్రభుత్వము కిజర్వుసైన్యమును పిలిపిస్తున్నదని ఇటాలియను పత్రికలు అంటున్నవి. ఈ సమీకరణవార్తలు పొత్తుగా నిరాధారములనినీ, గ్రీసుమీద ఏవిధమైన చర్యతీసుకొనడానికి గూడ బల్గేరియను ప్రభుత్వము అనుకోలేదనినీ బ్రిటిషు ప్రభుత్వమునకు నమ్మకంగా తెలుపబడినట్లు రూటరు రాజకీయ వ్యవహారవిలేఖరికి తెలుస్తున్నది. వ్యవహారాలను శాంతంగా సంస్కరించుకోవాలనే బల్గేరియను ప్రభుత్వముయొక్క గట్టి ఉద్దేశము, విధానము డోబ్రూజా విషయమున రుమేనియా, బల్గేరియాకు జరిగిన సంభాషణలలో ఈ విధానము జయప్రదముగా ఫలించుట మంచిప్రోత్సాహకరమైనసంగతి.

ఈ వ్యవహారాల నన్నిటినీ ఇప్పట్లో సోవియటు సంపూర్ణనిస్సంగతతో చూస్తున్నది. అయినా, బాల్కనులసంగతి విమర్శించి, పర్యవసానము తేల్చుకోవలసినస్థితి వస్తేమాత్రము సోవియటు ముఖ్యపాత్ర ధరిస్తుంది.

గ్రీసుఅధికారుల హుషారు

ఏథెన్సు, ఆగస్టు 28:—

ఉత్తరగ్రీసులోని అధికారులు హుషారులో ముందుజాగ్రత్త చేసుకొన్నారు. కాని ఇటాలియను పత్రికలరేడియో ప్రచారం తగ్గుటవల్లమరికొంత ఆశాపూర్వకభావముకలిగింది. యూరపు ఆగ్నేయభాగమున యుద్ధకల్లోలము జరగడం తనకుఇష్టములేదుగాబట్టి జర్మనీ కొంత పద్దుబాటుచేస్తూతనపలుకుబడి వినియోగిస్తున్నదని స్వతంత్ర పరిశీలకులు నమ్ముతున్నారు.

ఫ్రెంచి ఫిరంగులనే జర్మనులు కాల్చుచున్నారు

లండను టైమ్సు పత్రిక యొక్క విలేఖరి యిట్లు వ్రాసెను:—

12 8-40 తేదీని జర్మనులు ఫ్రెంచి కోస్తా నుండి ఇంగ్లాండు కోస్తాను కాల్చుచుండిన ఫిరంగులు ఫ్రెంచివారివైయున్నవి. వాటిని రైలుపట్టలమీద త్రోసికొని పోవచ్చును. వానిని జర్మను లిప్పుడుపయోగించుచున్నారు. ఇటువంటి పెద్ద ఫిరంగులను ఫ్రెంచివారు మాగినాటు లైనువద్ద స్థాపించియుండిరి. 20 లేక 30 మైళ్ల వరకు ఆ ఫిరంగిగుండ్లు పోవును. ఆ ఫిరంగులు చాలా విలువ గలవి. ఆ ఫిరంగిలో కాల్చే ఒక్క గుండు కొన్ని వేల ఫ్రాంకుల కిమ్మకు కలదై యుండును ఫ్రాన్సుకు జర్మనులు తమ పెద్ద బాకు ఫిరంగులను తీసికొని వచ్చుటకు రహదారిమార్గము లింకను మరమ్మతు చేయబడలేదు. కనుక ఆఫిరంగులు జర్మనులవి కావు.

లండను, ఆగస్టు 28:—

ఇంగ్లాండు ఆగ్నేయకోస్తాలో ఒక ప్రాంతంలో అత్యంతదీర్ఘకాలము గతరాత్రి విమానదాడి జరిగెను. చాలా చిచ్చుబాంబులు వేయబడెను. ఒకచోట పందలకొలది, ఆడుగుల ఎత్తుగా మంటలు పైకిలేచెను. ఆ మంటయొక్క దీప్తికి మైళ్లకొలదిదూరం ఆకాశం ప్రకాశించెను. ఒక గంటకాలమునకు మంటలు ఆర్పబడెను.

మిడ్లాండ్సులోని ఒక పట్టణం మీద అత్యంత దీర్ఘకాల విమానదాడి గతరాత్రి జరిగెను. పంద చిచ్చుబాంబులు పొలాలలోపడెను. నష్టం కలుగలేదు.

స్కాట్లండు యీశాన్యభాగంలో బాంబులు పడెను. వయస్సు చెల్లిన ఒక స్త్రీయును ఆమె భర్తయును మరణించిరి.

బుడాపెస్టు, ఆగస్టు 27:—

ఒక రుమేనియను విమానము యివాళ హంగరీపై "యుద్ధచర్య" చేసినదని ఆధికారుల సర్తింపుగల హంగరీయను తంతిసంఘము ఆగోపించుచూ ఒక ప్రకటన చేసింది. ఆ ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

"హంగరీపై ప్రత్యక్షంగా యుద్ధచర్య చేయడానికి సమయం వచ్చిందని రుమేనియనులు నిర్ణయించుకొన్నారు కాబట్టి డోబ్రూజానుండి హంగరీ సరిహద్దుకు రుమేనియా సైన్యదళములు నడచుట పూర్తియైనట్లున్నది. తూర్పు హంగరీలోని డెబ్రెజ్జిన్‌లో యివాళ ఉదయం పది ఘంటలకు ఒక స్క్వేడ్రనుపైన హెచ్. ఇ. 112 అని గుర్తుగల రుమేనియనుపైన పోరాటవిమానము ఒక హంగరీయను విమానముపై దూకి దెబ్బతీసినదని డెబ్రెజ్జిన్‌లో నున్న మిలిటరీ అధికారులు తెలుపుచున్నారు. హంగేరియను విమానము డెబ్రెజ్జిన్ విమానాశ్రయములో దిగవలిగినదిం. ఇలా దౌష్ట్యము చేసిన తర్వాత, రుమేనియను విమానము తూర్పు దిక్కుగా మాయమైపోయింది."

రుమేనియా సైన్యములు ఇంకా నడుచుచుండుట

బుకారెస్టు, ఆగస్టు 27:—

రుమేనియను సైన్యములు ఇంకా ట్రాన్సిల్వేనియాకు నడచుచున్నవి. ఈ వారాంతమునకు రష్యాతో వైమనస్యము కలిగినప్పుడు ఎంతమంది సైనికులు రుమేనియా కుండిరో అంతమంది ఇప్పుడు సాయుధులయి యుండగలరని తెలుస్తున్నది. ఇవాళ రుమేనియా సైన్యములు బెసరేబియా బుకోవినా వైపునకు ఉత్తరముగా కూడ నడచినవి. రుమేనియా పత్రికలు హంగరీపట్ల కఠిన వైఖరి దాల్చియున్నవి.

హంగరీ అధిక్షేపణ తెలుపుట

బుకారెస్టు, ఆగస్టు 28:—

రుమేనియా విమానము హంగరీ విమానముపై దూకి, దానిని హంగరీ రాజ్యములో దిగునట్లు చేసినందుకుగాను హంగరీ గట్టి అధిక్షేపణను తెలిపినది.

ట్రాన్సిల్వేనియాప్రజల సందేశము

బుకారెస్టు, ఆగస్టు 28:—

హంగరీకి రాజ్యం ఇవ్వగూడదనుటలో తమ ఐకమత్యము ప్రదర్శించుటకుగాను ట్రాన్సిల్వేనియనులు సభలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రభుత్వ సహాయమంత్రులు ఇద్దరు హాజరయిన ఒక సభ ఇట్లు రాజుగారికి తంతి సందేశము పంపినది. "మాత్రుదేశరక్షణ, స్వత్వముకొరకు అవసరమైన సమస్త త్యాగముచేయడానికి రుమేనియాప్రజ సిద్ధముగా నున్నది."

జర్మను, ఇటాలియను మంత్రులు వెళ్లుట

బుకారెస్టు, ఆగస్టు 28:—

ఇక్కడ నున్న జర్మను, ఇటాలియను మంత్రులు తమతమ ప్రధాన స్థానములకు వెళ్లినారు. బుడాపెస్టులో నున్న ఆక్సిసు రాజ్యముల మంత్రులనుగూడా ఇంటికి రమ్మన్నారని తెలుస్తున్నది.

లండను, ఆగస్టు 28:—

హంగరీ రొమేనియా రాయబారులు స్తంభించినవి. రొమేనియా హంగరీ విదేశాంగ మంత్రులు హెర్‌వాన్ రిబ్బన్‌ట్రాపును, జాంటు షియానోకినుచూచుటకు వియన్నా పోవుచున్నారు. వియన్నాలో వీరందరి సమావేశమున్నది. నేడు జరుగునని అందరికీ కావలసిన అంశాలు చర్చిస్తారని జర్మను రేడియో ప్రకటించింది.

బుకారెస్టు, ఆగస్టు 28:—

హంగరీ అపమ్మతి లేల్పిన విషయంమీద రొమేనియా ప్రతినిధి మాట్లాడుతూ దాన్ని సూనూలుగా రాజ్యాంగమార్గమున పరిశీలించునట్లు చెప్పిరి.

బల్గేరియా - రొమేనియా

లండను, ఆగస్టు 28:—

బల్గేరియా రొమేనియాసమస్య యీ వారాంతములోగా పరిష్కారము కావచ్చునని కొనుచున్నారు. డోబ్రూజా దక్షిణమండలాలనుండి రొమేనియనులు రేపేదీనుంచి ఖాళీచేయవలసిన విషయంలో యింకా ఒడంబడిక కుదరలేదు. ఈ ఖాళీ మూడు అంతరాలలో జరగాల్సి ఉంటుంది. (రాయిటర్)

పోర్చుగలు కాబినెటు పునర్నిర్మాణం

లండను, ఆగస్టు 28:—

పోర్చుగలు కాబినెటు పునర్నిర్మాణం జరిగినట్లు ప్రకటింపబడినది. ఇందు డాక్టరు సాలజారు ప్రధానమంత్రేకాని ఆర్థిక శాఖాధికారమునువదలివేసెను. న్యాయ, జాతీయ విద్య, పారిశ్రామికకళాఖల మంత్రులు రాజీనామానిచ్చిరి. వారిస్థానే యితరులను నియమించెదరు. (రాయిటర్)

బల్గేరియా - రొమేనియా

ఇప్పుడు సాయుధులయి యుండగలరని తెలుస్తున్నది. ఇవాళ రుమేనియా సైన్యములు బెసరేబియా బుకోవినా వైపునకు ఉత్తరముగా కూడ నడచినవి. రుమేనియా పత్రికలు హంగరీపట్ల కఠిన వైఖరి దాల్చియున్నవి.

హంగరీ అధిక్షేపణ తెలుపుట

బుకారెస్టు, ఆగస్టు 28:—

రుమేనియా విమానము హంగరీ విమానముపై దూకి, దానిని హంగరీ రాజ్యములో దిగునట్లు చేసినందుకుగాను హంగరీ గట్టి అధిక్షేపణను తెలిపినది.

ట్రాన్సిల్వేనియాప్రజల సందేశము

బుకారెస్టు, ఆగస్టు 28:—

హంగరీకి రాజ్యం ఇవ్వగూడదనుటలో తమ ఐకమత్యము ప్రదర్శించుటకుగాను ట్రాన్సిల్వేనియనులు సభలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రభుత్వ సహాయమంత్రులు ఇద్దరు హాజరయిన ఒక సభ ఇట్లు రాజుగారికి తంతి సందేశము పంపినది. "మాత్రుదేశరక్షణ, స్వత్వముకొరక

దేశరక్షణ చట్టముక్రింద అరెస్టు

కార్మికనాయకులు పలువురు అరెస్టు చేయబడుట

కలకత్తా, ఆగస్టు 27.—

చెనుక అఖిలభారత ట్రేడు యూనియను కాంగ్రెసు అధ్యక్షుడైనట్టియు, కార్మిక యం. యల్. ఏ. (బెంగాలు) అయినట్టియు శ్రీ శివనాథ బెనర్జీగారు ఇండియారక్షణనిబంధనలక్రింద నేడు అరెస్టుచేయబడిరి. శ్రీ శివనాథ బెనర్జిగారు 7 రోజులవరకు బహిరంగసభలం దుపన్యసించుటగాని ఊరేగింపులందు పాల్గొనుటగాని చేయరాదని వారికి శనివారమునాడు కమిషనరునోటీసు అందజేయబడెను. వారిని మధ్యాహ్నమున హరాలోనొక మేజస్ట్రేటు ఎదుట హాజరుచేసి రిమాండులో నుంచిరి.

కార్మికనాయకుల అరెస్టు

ప్రముఖ కార్మికనాయకులు శ్రీ. బంకిం ముకర్జి యం. యల్. ఎ. (కాంగ్రెసు) బేగం సభి నా మ్యు యా జ్ఞా డా (కార్పొరేషను పనివారల యూనియను అధ్యక్షురాలు) శ్రీ సుధీంద్రపాల్‌గార్లు ఇండియా రక్షణనిబంధనలక్రింద కలకత్తా స్పెషలు పోలీసులచే అరెస్టుచేయబడిరి. వారియొక్క నివాసములను పాదాచేయుగా ఆక్షేపణీయమైన వాఙ్మయము కొన్ని దొరకెనని తెలుపబడుచున్నది.

అరెస్టు చేయబడ్డవారు ప్రెసిడెన్సీ జైలులో నుంచబడియున్నారు. పై నాయకులు 7 రోజులవరకు బహిరంగసభలం దుపన్యసించుటగాని సభలలోనూ, ఊరేగింపులలోను మరేవిధముగనైనను పాల్గొనుటగాని చేయరాదని ఆదివారమునాడు పోలీసు కమిషనరు నోటీసు వారికి అందజేయబడెను.

శ్రీ ముకర్జీగారు వేరే కేసు సందర్భములో జైలులోనుండిరి. దక్షిణ కలకత్తాలో ఒక బహిరంగసభయందు ఆక్షేపణకరమగు ఉపన్యాసమిచ్చిన నేరమునకు ఆలిపూరులో ఆడిమనలు జిల్లా మేజస్ట్రేటు వారిపై కేసు విచారణ జేయుచున్నారు.

సోషలిస్టు అరెస్టు

లాహోరు, ఆగస్టు 27:—

ఒక సోషలిస్టు హర్బాన్‌సింగ్ బాఖీగారు మే 9-వ తేదీని గుజరన్వాలాలో నొక బహిరంగ సభయందు ఆక్షేపణీయమైనవన్య మొకటి చదివిన నేరమునకై ఇండియా రక్షణనిబంధన 28 క్రింద నేడు పునయమున గుజరన్వాలాలో అరెస్టుచేయబడిరి.

ఏ. ఐ. సి. సి. సభ్యునికిశిక్ష

పూనా, ఆగస్టు 27:—

మే 1-వ తేదీని నొసగిన ఉపన్యాసమునకై రెండుమాసములక్రిందట ఇండియారక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేయబడిన ఏ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ వి. డి. చిటలేగారికి నేడు నగర మేజిస్ట్రేటు ఐ. సి. సి. సెక్షను 124 (ఏ), ఇండియారక్షణ నిబంధన 26 (ఇ) క్రింద ఒక సంవత్సరము కఠినశిక్షయును రూ500 జరిమానాయును, దానిని చెల్లించనియెడల మరి 6 నెలల కఠినశిక్షయును విధించెను.

ప్రవాసకుని అరెస్టు

ఢాకా, ఆగస్టు 27:—

మున్షిగంజ్ సబ్‌డివిజను ఇనాయత్ నగరులో ప్రవాసమున నుంచబడిన జిల్లాపార్శ్వర్తులాకు మాజీ కార్యదర్శి శ్రీ ధీరేంద్రచంద్రరాయిగారు ప్రవాసమర్యాదలను అతిక్రమించినందుకు నేడు అరెస్టుకాబడినట్లు యిక్కడ వార్త దెలిసెను. విచారణకై శ్రీ రాయిగారు మున్షిగంజుకు పిలుచుకొనిపోబడిరి.

వాలంటీరు అరెస్టు

పాట్నా, ఆగస్టు 27:—

రాష్ట్రీయఫార్వర్డ్‌బ్లాకు వాలంటీరు రామలక్ష్మణసింగు కొన్ని కరపత్రములు పంచినందుకు ఇండియా రక్షణనిబంధనలక్రింద నిన్నరాత్రి పాట్నాజంక్షనురైలుస్టేషనులో అరెస్టుచేయబడెను.

కాంగ్రెసువర్కరుకు శిక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 27:—

కాంగ్రెసు వర్కరు డా॥ సీతారామ భారతిగారికి అడిమనలు జిల్లా మేజస్ట్రేటు ఇ యస్. లాయిగారు ఇండియా రక్షణ నిబంధనలక్రింద ఒక సంవత్సరపు కఠినశిక్ష, రు. 50 జరిమానా విధించిరి. ఆతనిని 'బి' తరగతిలో నుంచుటకు సిఫార్సుచేయబడెను.

డా॥ లీన్‌మాంగ్‌గారి కేసు వాయిదా వేయబడుట

రంగూను, ఆగస్టు 27:—

పారిశ్రామిక వాణిజ్యశాఖల మాజీ మంత్రి డా॥ లీన్‌మాంగ్‌గారిపై కేసు విచారణ సెప్టెంబరు 2 తేదీ వరకు వాయిదా వేయబడెను. డా॥ మాంగ్‌గారు అనారోగ్యముగా నుండుటచే సంగతి కలిగి ఆసుపత్రిలో చేర్చబడియున్నారని వారి న్యాయవాది తెలుపుకొనెను. (అ. ప్రె.)

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఆగస్టు 28:—

పవరను 1-8 (టోకుధర)		29 1 6
పవరను 1-8 (చిల్లరధర)		29 2 0
ఏంటుబార్ గోల్డుతులము 1-8	(రొక్క)	42 10 0
,, ,,	(వా)	42 12 0
గోల్డుమోహరు తులము 1-8		42 2 0
సీసపువెండి తులము 100-8	(రొక్క)	64 12
వెండి ,,	(వాయి)	63 12 0
వెండితులము 1-8		0-10 6



శ్రీ సేత్ కిషన్‌చంద్ చలారామ్‌గారు యూరోపు నైజీరియాది విదేశ సంచారమునుండి తిరిగివచ్చిన సందర్భమును పురస్కరించుకొని "మద్రాసు పట్టెమార్పు వ్యాపారస్తులు" రాయపేట ఉడ్‌లాండ్సులో గత శనివారమునాడు సమావేశమై వారికి అల్పాహార విందొసంగి సన్మానించిరి. ఫోటో తదనంతరము తత్సంఘము తరఫున శ్రీ పట్నం వెంకయ్యగారు సేత్‌గారు యీ పరిశ్రమకు ఎట్టి చేయూత నిచ్చి పోషించి యిట్టి ఉన్నత స్థితికి తెచ్చినదియు ఉపన్యసించి వారికి వెండి కాస్కెట్టు ఇంగ్లీషున అడ్రసు, తెలుగున పంచరత్నములు సమర్పించి సంఘము తరఫున బహూకరించిరి.

సబ్‌ఇన్‌స్పెక్టరు చంపబడుట

గోకులష్టమినాడు హిందూ మహమ్మదీయుల కొట్లాట

ఢిల్లీలో 144 వ సెక్షను ప్రయోగము

న్యూఢిల్లీ, ఆగస్టు 27:—

ఢిల్లీలో ఫార్‌గంజ్ అను ముస్లింప్రాంతమున నిన్నరాత్రి జరిగిన అల్లరిలో సర్దారు అనూరసింగు అను పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు అపాయకరమగు గాయములు తగిలి చనిపోవుటయు, 6 గురు పోలీసుబంట్రోతులకు స్వల్ప గాయములు కలుగుటయు జరిగెను.

జన్మాష్టమి సందర్భమున నొక హిందూ ఊరేగింపు అక్కడి మసీదుఎదుట వెళ్లుచుండగా మసీదులోనివారు సంగీతమునకు ఆక్షేపించిరి. కొన్నిరాళ్లుకూడా ఊరేగింపుపై రువ్వబడెనని యు, దానిపై ఊరేగింపులోని వారికి ఆగ్రహము కలిగినట్లును తెలుపబడుచున్నది. పోలీసులు వెంటనే వచ్చి జరులను శాంతపరుచుటకు యత్నించిరి. సబ్ ఇన్‌స్పెక్టరు జనుల ఆగ్రహమును ఉపశమింప జేయుటకు యత్నించు చుండినపుడు జనసమూహము నుండి ఎవరో ఆతనిని కడుపులో పొడిచిరి. వెంటనే ఆతనిని ఆసుపత్రికి తీసుకొని పోయిరి కాని అక్కడ అతడు చనిపోయెను. మరికొంత పోలీసు దళము అక్కడికి వచ్చి అల్లరిని అణచెను. తిరిగి రాత్రి ఏ విధమైన అల్లరి జరుగలేదు. ఈ ప్రాంతములోని వారు నేడు హరతాళము చేయుచున్నారు. పరిస్థితి శాంతముగా నున్నది నేడు సాయంకాలము నగరము చుట్టూ తిరిగి చూడగా పరిస్థితి శాంతించినట్లు దోచెను. నగరమున దినమంతయు హరతాళము జరిగెను. బజారుస్థానులలో సంచలనము లేకుండెను. సాయంకాలమున కొన్ని స్థలాలలో మాత్రము కొన్ని అంగట్లు తెరువబడి యథాప్రకారము వ్యాపారము సాగింపబడెను. పోలీసు అధికారులు జాగ్రత్తగా అక్కడక్కడ బందోబస్తుకై పోలీసులను కాపలాయుంచియున్నారు

సెక్షను 144 ఊత్తరువు

ఢిల్లీ నగరమున అనగా న్యూఢిల్లీ సివిల్ ఏరియా ఫోర్టు ఏరియాలలోకూడా వాలంటరీ మేజస్ట్రేటు సర్దార్ బహదూరు సర్దార్ నరేంద్రసింగారు క్రమనలు ప్రకటించిరి. సెక్షను 144 క్రింద ఉత్తరువుజారీచేసియున్నారు. (అ. ప్రె)

జయపూరులో డాక్టరు రాజేంద్రప్రసాదుగారు

సంస్థాన ప్రజలకు ఉద్బోధనము

జయపూరు, ఆగస్టు 27:—

సేఠ్ బజాజ్‌గారును, డా॥ రాజేంద్రప్రసాదుగారును యిచ్చటికి దయచేసిరి. డా॥ రాజేంద్రప్రసాదుగారు మహాసభలో నుపన్యసించుచు బ్రిటిష్ ఇండియాతో పనుముగా సభివృద్ధికావలసినదని ఉద్బోధించిరి. సమయము వచ్చినప్పుడు బాధ్యత నిర్వహింప సిద్ధముగా నుండవలసినదని మరియొకసభలో నుపన్యసించుచు సేఠ్ జమునాలాల్‌గారు చెప్పిరి.

డా॥ ప్రసాదుగారు సుస్థితానున్నను ఉల్లాసముగానే యుండిరి. ఆరోగ్యాభివృద్ధికై వారు జయపూరులో 15 రోజులుండురని తెలియుచున్నది. (అ. ప్రె)

కీ॥ శే॥ ఆలమూరి కృష్ణంరాజుగారు

నిడదవోలు, ఆగస్టు 26: నిడదవోలు శిష్టగారు గోపరంగ్రామ పంచాయతీ బోర్డు ప్రెసిడెంటున్నూ, దేశాభిమానులున్నూ యువకులైన శ్రీ ఆలమూరి కృష్ణంరాజుగారు అకాలమృత్యువువాతబడిరి. దుఃఖసముద్రములో మునిగియున్న వీరి సతీమణినీన్నీ వీరి కుటుంబమునకున్నూ సానుభూతి అని శ్రీ గోపరాజు వెంకటానందంగారు వ్రాయుచున్నారు.

భోపాల్ సన్యాసి ఎవరనే విషయమై యింకా సందేహము

న్యా॥ మూర్తుల తీర్పులలో భేదాభిప్రాయము

న్యా॥ బిస్వాస్‌గారి తీర్పు

కలకత్తా, ఆగస్టు 27:—

భోపాల్ సన్యాసికేసు ఆపీలులో తీర్పు చెప్పుటను న్యా॥ బిస్వాస్‌గారు నేడు ముగించిరి. తరువాత న్యా॥ లాజ్జిగారు తమ తీర్పును చదువ ప్రారంభించిరి.

ఈకేసులో వాదియే భోపాల్ రెండవ రాకుమారుడు రామేంద్రనారాయన్ రాయి అని నిరూపించిన న్యా॥ బిస్వాస్‌గారు ఆపీలును మన్నించు న్యాయమూర్తులు విచారణజేసినప్పటికిని యిద్దరు న్యాయమూర్తులే తీర్పు యివ్వవలసిన వచ్చినందుకు కారణములను దెలిపిరి. భోపాల్ రెండవ రాకుమారుడు రామేంద్రనారాయన్ రాయి యింకా జీవించియున్నా డా? అట్లయిన యీకేసుయొక్క ప్రస్తుతవాది ఆగాకు మారుడే అా? యనే రెండు యిష్యూలమీద న్యా॥ బిస్వాస్‌గారికిని, న్యా॥ లాజ్జిగారికి భేదాభిప్రాయములు కలిగెను. ఇట్టిస్థితిలో యీవిషయ నిర్ణయమునకు మూడవజడ్జీగానుండిన న్యా॥ కౌట్లెల్లోగారి అభిప్రాయము ముఖ్యమైనదిగా నున్నది కాని యీఆపీలు విన్న న్యా॥ కౌట్లెల్లోగారి తీర్పు ఇంగ్లాండు నుండి పంపబడుటచేత క్రమమైన తీర్పు కాకపోవుటవల్ల దానిని ఆలోచనకు తీసుకొనవీలులేదనియు ప్రస్తుత ఆపీలు ఇద్దరు న్యాయమూర్తుల అభిప్రాయములవల్లనే తీర్పు కావలసిందనియు బిస్వాస్‌గారు తెలిపిరి.

న్యా॥ కౌట్లెల్లోగారు ఉండేటప్పుడే ముగ్గురు న్యాయమూర్తులు కలిసి కేసుయొక్క తీర్పును గూర్చి ఆలోచించిరి. కాని, నిర్ణయములవిషయమై వారి ఒక్కొకరుల అభిప్రాయములు కలియలేదు. ఆ సమయమున న్యా॥ కౌట్లెల్లోగారు ఇంగ్లాండుకు వెడలిపోయిరి. వారి అభిప్రాయమును తీసుకొని ఊహించి దాని ఆధారముగా జాబితాపుట పరిశీలకపోయినను ఆయనయభిప్రాయములను నేను గ్రహించినవరకు అతడు నాయభిప్రాయముతోనే ఏకీభవించినట్లు అవగతమగును. మూడవజడ్జియొక్క అభిప్రాయము చట్టరీత్యా ముఖ్యమైనది. ఇంగ్లాండులో న్యా॥ కౌట్లెల్లోగారు సాక్ష్యులవాంగ్మూలములు మొదలగు ఆధారము లేకనే, క్రింది కోర్టు తీర్పుమాత్రమే ఆధారముజేసికొని వ్రాసిన తీర్పు చెల్లదగినదికాదు కనుక ప్రస్తుత ఆపీలు మిగిలిన యిద్దరు న్యాయమూర్తుల అభిప్రాయములపైనే తీర్పునొసగవలెను.

అన్ని విషయములను ఆలోచించి స్వర్గీయ భోపాల్‌రాజు రాజేంద్ర నారాయన్ రాయి ద్వితీయ పుత్రుడు రామేంద్రనారాయన్ రాయి యీకేసులోని వాదియే యని విచారణ జడ్జి చెప్పిన తీర్పుతో నేనుకూడా ఏకీభవించుచున్నాను" అని న్యా॥ బిస్వాస్‌గారు తీర్పును ముగించిరి. తీర్పు చదువుట 21 గంటల సేపు పట్టెను. 10F4 పేజీలలో నుండెను. (అ. ప్రె)

న్యా॥ బిశ్వాస్‌గారి తీర్పు

కలకత్తా, ఆగస్టు 26: — భోపాలు సన్యాసికేసు ఆపీలులో న్యా॥ బిశ్వాస్‌గారు తిరిగి నేడు తీర్పు చెప్పుచు వాది 1909 సం॥ మే 8 తారీఖు రాత్రి సన్యాసులు రక్షించి తీసుకొనిపోయిన కథను వివరించిరి

వాది చెప్పినవిషయము లేవనగా: తాను చనిపోయెనని తలచి, తనవారు తిన్న శ్మశానమునకు గొనిపోయిరి. అచ్చట ప్రచండగాలి గుడారము, వారు లాగా తిన్న శ్మశానములో వదలి తనవారు వెళ్లిపోయిరి. ఇంతలో తన గొంతుక నుండి సురక రాగా ఆచాయలనుండిన సాధువులు తన కేకో మందుపోసి రక్షించి తమతో తీసికొని పోయిరి అప్పటినుండియు తాను వారితో తిరిగి 12 సంవత్సరము లైతరువాత డకాలో బ్లిడుబడులోనిసాధువులమఠములో నుండెను అప్పుడు తన భార్య, మరికొందరు బంధువులు తప్ప తక్కిన బంధువులందరు తన్ను భవాల్ పుమారు వి గా సర్తించిరి. తనకు పూర్వాశ్రమస్మరణ లేక పులువలన తన స్వంతి జిల్లాకు వచ్చుటలో ఆలస్యమయ్యెను. తన పూర్వబంధువులతో పరిచయము కలుగగానే పూర్వస్మృతి కలిగెను.

న్యాయమూర్తి సాక్ష్యులను విచారించికేసును వాదిపక్షము చేసెను. రెండవ కుమారు అనగా భవాలు సన్యాసియని చెప్పబడు భవాలు కుమారు డార్జిలీ చావలేదు దహనము జరుగలేదు. శ్మశానము నుండి సాధువులచే రక్షింపబడినవా డీతడే తనకు స్మృతిలేదని వాదిచెప్పినమాట నిజమే. ఆతని సోదరి జ్యోతిర్మయీదేవి, మరికొందరు ఆతని గుర్తించుటలో కృత్రిమ మేమియులేదు. అని న్యాయమూర్తి చెప్పెను. (అ. ప్రె)



స్వామి ధర్మానందసరస్వతిగారి నిర్యాణము

చెన్నపురి, ఆగస్టు 28:—

గతశుక్రవారం ఆగస్టు 26వతేది స్వామి ధర్మానందసరస్వతిగారు చెన్నపురి జనరల్ ఆస్పత్రియందు భౌతికకాయమును త్యజించి సిద్ధి పొందిరి. నిర్యాణము చెందునప్పటికి వీరి వయస్సు 88 సంవత్సరములు.

వీరి జన్మస్థానము ధారాడు. పూర్వాశ్రమమున వీరి నామధేయము లక్ష్మణరావు అప్పాజి అనేక సంవత్సరములు ప్రభుత్వ వైద్యశాఖయందు వివిధమండలములలో పనిచేసి, మిలిటరీలోకూడా పెక్కు సంవత్సరములు గడిపిరి. వీరికి కొడుకులు, కుమారులును కలరు. 72 సంవత్సరమున వీరు సర్వం చిరి హరిద్వార నివాసులైన శ్రీ కైవల్యానంద స్వామివారు వీరికి గురువులు. అనంతరము వీరు యూరపు, అమెరికా ఖండములకు సంచారము చేసిరి. హిందూమతోద్ధరణకు, ముఖ్యముగా బ్రహ్మచర్య పునరుద్ధారణకు శ్రీధర్మానందస్వామి గారు విశేషప్రచారము సల్పిరి వీరికి కన్నడం, తెలుగు, మహారాష్ట్రము, సంస్కృతము, ఆంగ్లము మొదలగు అనేక భాషలలో చక్కని పరిచయము కలదు. జీవించియుండగా హిందూపుణ్యక్షేత్రములను గురించి తెలుపవలెను ఉద్దేశ్యముతో మొదటనిగా వ్రాయుచువచ్చిరి. ఆ ప్రకారమే మిత్రజీవుల్యోకో తెలియును ఆరోగ్యబాహుళ్యం దీర్ఘాయుస్సును సంపూర్ణమైన ఆరోగ్యమును, అనుభవించిరి. నిత్యము యోగాభ్యాసము చేయుచుండువారు పరమేశ్వరుడు వీరి ఆత్మకు శాంతి కలుగజేయుగాక!

నెల్లూరుజిల్లా రాజకీయసభ వాయిదా వేయబడుట

నెల్లూరు, ఆగస్టు 27:—

సాయంకాలమగుటచేతను రైతు ప్రతినిధులు హాజరుకుటకు అనుకూలముగా నుండుటకును నెల్లూరు జిల్లా రాజకీయ సభ సెప్టెంబరు మూడవ వారమునకు వాయిదావేయబడెనని జిల్లా కాంగ్రెసు కార్యదర్శి తెలుపుచున్నాడు.

నిర్బంధితుల మార్పు

మదరాసు, ఆగస్టు 28:—

మదరాసు రాష్ట్రమునందు విచారణలేకుండా ఇండియా రక్షణచట్టం ప్రకారం శిక్షనుభవించుచున్న డిటెన్యూలు సుమారు 20 మంది గలరు. వీరిలో ఇండియా ప్రభుత్వమువారి ఉత్తరువు ప్రకారము నిర్బంధింపబడిన ముగ్గురిని మాత్రము డియోలికొండకు పంపెదరని తెలియుచున్నది.

ఆంధ్రభాషాభివర్ధనక సమాజము

పచ్చైయప్ప పాఠశాల చెన్నపురి

పై సమాజ యాజమాన్యమున 29 8-40 నుండి వారము సాయంకాలము 4-35 గంటలకు ఇంటర్మీడియెట్టు గ్యాలరీ గదియందు, శ్రీయుతులు తా. వీ. ధర్మారావుగారు శ్రీనాథుడు నైషధము అను విషయమునుగూర్చి యుపన్యసించుచు ద్రవిడీ కళాశాలాంధ్రోపన్యాసకులు. వి. వేంకటాచార్యులుగా రధ్యక్షతవహింతురు.

బర్మాస్పీకరు నిర్ణయం నిలుచుట

శాసనసభ్యులదావా కొట్టివేయబడుట

రంగూన్, ఆగస్టు 28:—

స్పీకరు నిర్ణయమువలన యు. లన్‌గారును, యు. బామాంగ్‌గారును శాసనసభ్యత్వమునుండి తొలగింపబడిరి అంగుపై వీరిరువురు స్పీకరు నిర్ణయమును రద్దుచేయవలెనని కోరుచు దావా తెచ్చిరి ఈ కేసులో న్యాయమూర్తి మర్పుగారు తీర్పుచెప్పుచు యు. లన్‌గారు బర్మా సైనికశాఖలో ఉద్యోగియగుటచే సభ్యత్వము గోల్పోయెనని యు. బామాంగుగారు సదరు సైనికశాఖనుండి రాజీనామా నిచ్చుటచే శాసనసభ్యత్వమునకు అర్హుడుగా నుండెనని యు తీర్పు చెప్పెను. ఈ విషయము నేడు శాసనసభలో ప్రస్తావింపబడగా తనకు హైకోర్టుతీర్పు రాకపోవుచే రాజీనామా సోమవారమువరకు దానిని ఆపుచేసినట్లు స్పీకరు చెప్పెను.

కడుపునొప్పితో పిచ్చిపట్టినట్లయినది

మీ కడుపునొప్పి ఎంతకాలమునుండి ఉన్నదైనను - ఎంత తీవ్రముగా నున్నను - మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు ఆ కడుపునొప్పిని, దాని కారణమును కూడ నివారించును.

"జె. ఆర్." విషయము చూడండి. ఆయన గత యుద్ధానంతరము సైన్యమువదలి వేసినప్పటి నుండి కడుపులోని ఆమ్ల సంబంధమగు వ్యాధితో బాధపడుచుండెను. పండ్లన్నియు పీకించుకొన్నాడు. అయినా ఏమీ గుణము కన్పించలేదు. చాలా మందు లెన్నో వాడివాడు. బాధ అలాగే వుంది.

ఆయన వ్రాసేది చూడండి:—

"నాకు బాధవల్ల పిచ్చ ఎక్కినట్లయింది నా బాధ ఎవ్వరికి తెలియదు. మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు కొనడానికి నిశ్చయించుకొన్నాను. నేను 1½ డెంచాడు పుచ్చుకొనగానే నొప్పి కొంచెముగా తగ్గుటము నాకు ఆశ్చర్యము కల్గించింది. చాలా అద్భుతమైపించింది."

మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ MACLEAN BRAND Stomach Powder వాడుటవల్ల త్వరలో బాధ నివృత్తిపొందిన వేనకువేల కేసులలో ఇది యొకటి ఈ ప్రఖ్యాత పొడిని (లేక బిళ్లలను) మీ నొప్పికై కూడ ఏల వాడరాదు? వాడుటవల్ల మీ రెక్కువ కాలము కడుపునొప్పి సహించవలసిన అవసరముండదు. కాని, కార్టన్ సీసాలమీదను,

Alex. C. Maclean

కార్టన్ పైని ఎర్ర సీలు పైనను "ALEX. C. MACLEAN" అనే పదకము ఉన్నదో లేదో అని గమనించండి. ఇట్టి సంతకము లేనిచో అది నిజమైనది కాదు. ఎప్పుడునూ విడిగా అమ్మబడదు. కార్టన్లలో సీసాలలో (పొడి లేక బిళ్లల రూపముగా) నే అమ్మబడును. అందరి కెమిస్టులవద్దను, అన్నిస్టోరులలోను దొరకును.

No. 3

శ్రీ కృష్ణజయంతి

నగరములో వుత్సవములు

చెన్నపురి, ఆగస్టు 28:—

డా॥ డి ఎస్. శర్మగారి అధ్యక్షతను, రాయపేట బాలసురుకుల హైస్కూలులో సోమవారం సాయంత్రం శ్రీకృష్ణజయంతి జరుపబడెను. శ్రీ శర్మగారు కృష్ణావతార ప్రాముఖ్యమును వివరించుచూ అందరూ గీతను అనుదినము పఠించవలెనని. డా॥ ఆర్. వైద్యనాథస్వామి అయ్యర్‌గారు అధ్యక్షతవహించిరి. ఈ సందర్భమున హిందూ హైస్కూలునందునూ, వైశ్యబజారు గుజరాతీ యువజన సంఘమునందును, పూజలు, పునస్కారములు, స్తోత్రములు, భజనలు, జరిపిరి.

కాంగ్రెసుపార్టీ సమావేశం

ఆంగ్లేయ సభ్యులెందుకు హాజరు కాలేదు?

చెన్నపురి, ఆగస్టు 27 —

మద్రాసు శాసనసభలలోని ఐరోపీయపక్ష సభ్యులు ప్రభుత్వానుకూల కన్సర్వేటీవులు పట్టుదలవల్లను వారిమాటను కాదనలేకనూ, కాంగ్రెసు పార్టీ సమావేశమునకు హాజరుగాలేదని తెలియుచున్నది. భారతకార్యదర్శి అమెరీగారు భారతదేశమునందు కాంగ్రెసే ఏకైకకక్షగాదని చెప్పినపుడు ఐరోపీయసభ్యులు కాంగ్రెసుఆహ్వానముపై వారిసమావేశమునకు హాజరైనచో, వారి ఏకైకకక్షగ అంగీకరించిన ట్లగునని యు, అట్లు చేసిన భారతదేశములోని ఐరోపీయుల ప్రతిష్టకు భంగము కలుగుననియు యెంచి, ఒకసమావేశ మేర్పాటు గావించుకొని, అందు సభకు హాజరుగానూడదని నిర్ణయించుకొనిరని తెలియుచున్నది. కలకత్తా బొంబాయి, ఢిల్లీలయందున్న ఐరోపీయులు, మరికొందరు సభకు హాజరవలదని దెలిపినటులగూడా దెలియుచున్నది.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, ఆగస్టు 28:—

దేవలపుమెంటుశాఖ అసిస్టెంటు కార్యదర్శి జి. అప్పారావుగారు ఆగస్టు 20 వ తేదీనుండి మూడువారములు సెలవొసంగబడిరి.

హెచ్. పాండియనుగారు జిల్లాపోలీసు సూపర్నెంటు నాలుగునెలలు సెలవొసంగబడిరి.

కె. అరవముదనుగారు కుంభకోణంలో అసిస్టెంటు లెక్చరరు రాజమండ్రి ఆర్ట్సుకాలేజియందు లెక్చరరుగ నియమింపబడిరి.

టి. ఎస్. కృష్ణస్వామయ్యగారు, అసిస్టెంటు లెక్చరరు కుంభకోణం అనంతపురం కాలేజీలో లెక్చరరుగా నియమింపబడిరి.

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, ఆగస్టు 27:—

స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారము నేడు నిరుత్సాహకరముగా నుండెను. కొన్ని వాటాలందు మాత్రమే బేరముజరిగెను. గిల్టు ఎడ్జీలకు గిరాకి యుండెను. రైలు షట్టాలకు కొంత బేరముకల్గెను. తబ్బాగువెల మందగించెను. వాల్‌స్ట్రీటు వ్యాపారము మందముగానుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను పెండి బంగారు

లండను, ఆగస్టు 27:—

	కడపటి ధర	నేటిధర
పెండి హోజరు	23 5/16	23 7/16
వాయిదా	23-15/16	23/-
స్పాట్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, ఆగస్టు 27:—

		కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	3½%	పౌ 64½	64½
కాన్సోల్సు	2½%	పౌ 73 5/8	73 5/8
వేస్టర్నులోను	3½ 1961	100/-	100/-
యుద్ధపత్రములు	3½ 1952	పౌ 100 5/8	100 3/4
కలోనియలోన్	4% 1960/90	111 7/8	111 7/8
నెట్టరీ బాండ్లు	4%	పౌ 109½	109½
బ్యాంకర్లు బ్యాంకి ఐ.ఎ.అండ్. సి.		6-3/16	6-3/16
స్టర్లింగు బ్యాంకు		పౌ 4-1/8	4-1/8
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు		పౌ 62/-	62½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా		పౌ 24½	24½

లండను మారకము

లండను, ఆగస్టు 27.—

	కడపటిధర	నేటిధర
తంతెమీద		
అమెరికా - న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు 4.03½
అమెరికా - కెనడాకు	—	—
" మెక్సికోకు	—	—
" మాడ్రిడ్	37.70½	37.70½
" మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
" అమ్స్టర్‌డమ్	—	—
" బ్రస్సెల్సుకు	—	—
" జెనీవాకు	—	—
" బెర్లిన్	—	—
" బరకాకు	17.65/17.75	17.65/17.75
" బొంబాయి (కా)	1/6-31/32	1/6-31/32
" బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

(విక్రేతలు

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 27 —

		కడపటిధర	నేటిధర
అక్టోబరు		9.20	9.17
డిసెంబరు		9.18	9.18
జనవరి	1941	9.09	9.04
మార్చి		9.07	9.00
మధ్యరకము	7/8 Staple	9.70	9.65
కోటను	15/16 "	9.90	9.85

వేరుసెనగ

లండను, ఆగస్టు 27. —

కోరమాండల్ తీరపు	కడపటిధర	నేటిధర
వేరుసెనగ టన్ను 1-8		
పౌ. 15-12-6	ఆగస్టు	15-12-6
Quoted		Quoted
15-12-6	సెప్టెంబరు	15-12-6
Quoted		Quoted

అవిసెనూనె

లండను, ఆగస్టు 27. —

	కడపటిధర	నేటిధర
కొత్తబ్రిటిషు లండన్-హుండ్రెడ్ వైటు		
అవిసెనూనె	44/-	44/-

లండన్ ధాన్యాదులు

లండను, ఆగస్టు 27:—

		కడపటి	నేటిధర
గోధుమ, టోరియా			
కేప్ నీచు	పౌ 15-2-6	ఆగస్టు-సెప్టెం	15-2-6
	Quoted		Quoted
కెనడా పశ్చిమ గింజలు బొంబాయి టన్ను			
పౌ॥ 17-15-0		ఆగస్టు-సెప్టెం	17-15-0
	Quoted		Quoted
ప్రత్తిగింజలు			
బొంబాయి నల్లని	8-2-6		.....
	Quoted		

లివర్పూలుదూది మార్కెటు

లివర్పూలు, ఆగస్టు 27:—

లివర్పూలు యూరి ప్రారంభధర			
అక్టోబరు 7.46	జనవరి 7.13	(నిలుకడ)	
			(రూటరు)

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఆగస్టు 27:—

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి నేడు మూయబడెను.

బొంబయిషేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఆగస్టు 27:—

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు తక్కువలో నిలుకడతో నుండెను.

మారకము

తంతిద్వారా (తయారు)	పి 1/5-31/32
డిమాండు బ్యాంకి బిల్లు	పి 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	333/-

ఎప్పటికప్పుడు హోజరు గడ్డీ ½%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఆగస్టు 27:—

వెండి 100 తులములకు తయారు	63-14-0
మొదటి వాయిదా (డ్యూటీతో)	63-13-0
రెండవ వాయిదా "	
టంకశాల బంగారు తయారు తు 1-కి	43-0-0
మొదటి వాయిదా (డ్యూటీతో)	43-0-0
రెండవ వాయిదా "	
సవరను 1-కి	21-0-6

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఆగస్టు 27 —

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:— రూ. అ. పై

బ్రోచ్ న్యూ ఏప్రిల్-మే	(1941)	181-8-0
బ్రాంచు డిసెం-జనవరి	(1940)	168-0-0
బెంగాల్ డిసెం జనవరి	"	182-4-0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	అత్యధికధర	183-0-0
"	అత్యల్ప ధర	181-4-0

మార్కెటులో దూదిధర తక్కువగా ప్రారంభమై రాజకీయ అస్థిరతవల్ల మరింత తగ్గెను. తరువాత కొంతగిరాకి వచ్చుటవల్ల స్థిరపడెను.

వేరుసెనగలు

చెన్నపురి, ఆగస్టు 26:—

కోరమాండల్ మెషిన్ పప్పు ఆఫీసులివిలువు	
మెషిన్	25-12-0
గ్రామఫోనుగోలం	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) పాండుచ్చేరి అందు కడలూరు కడప, పొద్దుటూరు రెడి	57-0-0
దక్షిణదేశ.	54-0-0 54-8-0
ఎప్పుపూరు రెడి రు.	54-0-0 54-8-0
టెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల	
కొలంబో	64-8-0
నువ్వులనూనె (39½ పౌనులు తూకం గల డబ్బా పరంగల్ రకము)	7-0-0
ఆముదము (మిల్ డిలివరి) ఎప్పుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	90-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, ఆగస్టు 28:—

చక్కెర (2 హుండ్రెడ్ పైటీ బస్తా 1-కి)	
ఫ్యాక్టరీ "యస్" షుగర్ బస్తా	26-10-9
జావా రెడి	
స్వదేశీ కృష్ణపట్నం పంచదార	
మాండేయా ఇండియన్ షుగర్	27-4-9
పైనాపిల్ బ్రిటిష్ చక్కెర	

బొంబాయిపంటలు

బొంబాయి, ఆగస్టు 27. —

గోధుమలు	(సెప్టెం)	రూ 3-12-6
అవిసెగింజలు	(సెప్టెం)	4-9-3
వేరుసెనగలు	(ఫిబ్రవరి)	26-3-6

(అ. ప్రె.)

కొలంబో రబ్బరు

కొలంబో, ఆగస్టు 27:—

నేటి మధ్యాహ్నం 2-15 గం. రబ్బరు వెల యీ విధముగా నుండెను.

జాస 55 5/8 క్రేప్ 51½ సెంట్లు.

నిన్నటిముగింపుధర అదే

సింహళపు పంటలు

కొబ్బెర (కొబరా 1-కి) రూ. 24/25

కొబ్బెరనూనె (యస్. పి. టన్ను 1-కి) రూ. 177/50 (కామకము) (అ. ప్రె.)

మద్రాసు రేడియో

(29-8-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం 7-30 గం. శ్రీ యస్. వి. సీతారామయ్యరు (ఫిడేలు) 8-0 గం. తెలుగులోవార్తలు. 8-10 గం. తమిళ వార్తలు. 8-20 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 ముగింపు.

2 వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ యస్. వి. సీతారామయ్యరు (ఫిడేలు) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కళాశాలలకై ప్రసారము. 2-0 గం. గ్రామఫోను రికార్డులు. 2-30 గం. ముగింపు.

3 వ ప్రసారము. సాయంకాలం: 4-0 గం. బడిపిల్లల విద్యావిషయిక ప్రసారం. 4-30 గం. యూరోపియను,సంగీతపు రికార్డులు. 5-0 గం. వాద్యసంగీతం. 5-10 గం. తెలుగులో వార్తలు. 5.15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ యం. గోవిందరాజులు (క్లారియనెట్) 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీ వి. యస్. శివరామయ్యరు, 6-30 గం. తమిళ నాటిక. 7-0 గం. ప్రపంచవార్తల విమర్శ (తెలుగు). శ్రీ జి. వి. కృష్ణరావు. 7-15 గం. గ్రామఫోను రికార్డులు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమునవార్తలు. 7-50 గం. తిరుచిరాపల్లిలో వలె. శ్రీ కారైకుడి సాంబశివయ్యరు (వీణ), శ్రీ కే. మత్తుఆయ్యరు (మృదంగం) 9-0 గం. ఆంగ్లనాటిక. 9-15 గం. స్థానిక వార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు, తదనంతరము మదరాసు 2 లో వలె. 10-30 ముగింపు.

మదరాసు 2: 1 వ ప్రసారము. 41.27 మీ ఉ 7-30 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె.

2 వ ప్రసారము. 31.35 మీటర్లు. మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2-30 గం. వరకు మదరాసు 1 లో వలె.

3 వ ప్రసారము. 60.98 మీటర్లు. సాయం. 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. గ్రామీణులకార్యక్రమం. 6-30 నుండి 9-30 వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీమతి యస్. బృందా (గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు. 10-30 గం. ముగింపు.

మదరాసు గవర్నరువారి యుద్ధనిధి

రూ 22 లక్షలు దాటెను

మదరాసు, ఆగస్టు 24:—

పై యుద్ధనిధికి నేటివరకు అందిన చందాల మొత్తము రూ 2236133-4-1 ఆ జిల్లాలందు నేడు వసూలైన మొత్తము లివి.

మదరాసు రూ 1162-8-0, బళ్లారిజిల్లా రూ 785, చెంగల్పట్టుజిల్లా రూ 50, కోయంబత్తూరు జిల్లా రూ 288, కడపజిల్లా రూ 89-15-0, తూర్పు గోదావరిజిల్లా రూ 12705-12-8, గుంటూరు జిల్లా రూ 22644-13-5 కృష్ణాజిల్లా రూ 3838-15-0 మలబారుజిల్లా రూ 449 ఉత్తరఆర్కాడుజిల్లా రూ 25 దక్షిణ ఆర్కాడు జిల్లా రు 55-11-0 దక్షిణకనరాజిల్లా రూ 655-1-0 తంజావూరు జిల్లా రూ 484-13-8 తిరునల్వేలిజిల్లా రూ 2409-5-0 తిరుచినాపల్లిజిల్లా రూ 8192-7-6 విశాఖపట్నంజిల్లా రూ 137-12-0 పశ్చిమగోదావరిజిల్లా రూ 233-0-9.

పైజిల్లాలలో నేటివరకు జరిగిన వసూళ్ల పూర్తి మొత్తము లివి.

మదరాసు రూ 579185-10-3 అనంతపూరు రూ 14018-2-0 బళ్లారి రూ 56841-7-7, చెంగల్పట్టు రూ 41017-6-10, చిత్తూరు రూ 22760-15-11, కోయంబత్తూరు రూ 89878-14-7, కడప రూ 12547-11-11, తూర్పు గోదావరి రూ 1 8682-4-0, గుంటూరు రూ 73309-5-11, కృష్ణా రూ 83488-0-7, కర్నూలు రూ 117620-3-6, మధురై రూ 286591-3-4, మలబారు రూ 76784-10-5, నెల్లూరు రూ 50479-18-5, నీలగిరిలో రూ 55564-10-0, ఉత్తర ఆర్కాడు రూ 35254-2-3, రామ్నాడు రూ 74713-1-3, సేలం రూ 108768-2-7, దక్షిణ ఆర్కాడు రూ 47988-1-1, దక్షిణకనరా రూ 7489-15-7, తంజావూరు రూ 69875-10-2 తిరునల్వేలి రూ 52276-2-11 తిరుచినాపల్లి రూ 44027-1-7 విశాఖపట్నం రూ 118817-1-8 పశ్చిమ గోదావరి రూ 13298-11-9 బెంగ్లూరు రూ 241-9-0 తిరువనంతపురం రూ 63.

* * *

సం॥ రాష్ట్రము గవర్నరు యుద్ధనిధి యిప్పుడు 16,59,069-3-2 అయినది. (అ. ప్రె)

వైమానికశిక్షణ

అర్జీలుపెట్టుకొనుట కవకాశము

సిమ్లా, ఆగస్టు 26:—

ఇండియా ప్రభుత్వమువారి ప్రకటన యిట్లున్నది: "800 మందిని విమాన చోదకులుగాను, 2 వేల మందిని విమానయంత్ర నిపుణులుగాను తయారుచేయుటకు ఇండియాప్రభుత్వమువారు సంకల్పించిరి. పదిచోట్ల విమానశిక్షణకేంద్రముల నేర్పరిచిరి. విమానచోదక శిక్షణకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చు నని సివిలు ఏవియేషను డైరెక్టరుగారు ప్రకటన చేయుచున్నారు.

మొత్తము 80 గంటల సేపు శిక్షణ పొందవలెను.

శిక్షణ వ్యయమును పైప్రభుత్వము వారు భరించి కొంతమొత్తము అలవెన్సుగా గూడ ఇచ్చుచుందురు. (అ. ప్రె.)

కమిషనరు పదచ్యుతి

పాలకొల్లు పురపాలక సంఘము

శ్రీ కళా వెంకట్రావుగారి ప్రకటన

మద్రాసు, ఆగస్టు 27:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు ఎం. ఎల్. ఏ. గారిట్లు వ్రాయుచున్నారు:—

పాలకొల్లు పురపాలకసంఘ కమిషనరగు శ్రీ టి. వి. రాఘవరావు బి. ఎ. గారిని మద్రాసు పురపాలకసంఘముల చట్టము 12 (సి) సెక్షను నాల్గవ పబ్లిక్ సెక్షననుపరించి ప్రభుత్వమువారు ఆ పదవినుండి తొలగించి పైచిరనిలెయవచ్చినది. వారిని తొలగించుటకు గల కారణముగాని, వారుచేసిన నేరముగాని ఆవుత్తర్వందు తెలుపబడలేదు. రాఘవరావుగారితో నేను మాట్లాడగా తమపై ఎట్టినేరము మోపబడలేదనియు, తమనుండి ఎట్టి వాగ్దానములు ప్రభుత్వము అడిగియుండలేదనియు తెలియుచున్నది. తీసివేయుచూ పంపిన వుత్తర్వే వారికి మొదట ఈసందర్భమున తెలిసిన సమాచారము. రాఘవరావుగారు కాంగ్రెసు వుద్యమ ప్రారంభదినములనుండి కాంగ్రెసుకు యెంతయో సేవచేసి కారాగారము నలంకరించిరి. ఆయనేగాక ఆయన గృహిణియు కాంగ్రెసు వుద్యమమునపై త్యాగముచేసి బాధల ననుభవించెను. 2-6-1938 తేదీన రద్దుచేయబడిన చామర్లకోట పంచాయతీబోర్డునకు స్పెషల్ ఆఫీసరుగ కాంగ్రెసు ప్రభుత్వమువారే వారు నియమింపబడిరి. 21-2-1939 తేదీన పాలకొల్లు పురపాలకసంఘ కమిషనరుగ నియమింపబడిరి. లోకల్‌బోర్డుల ఇన్స్పెక్టరుగారు 1-8-39 వ్రాసిన 80-69009/39 నెం॥ రిపోర్టులో శ్రీ రాఘవరావుగారు పామర్లకోట పంచాయతీబోర్డు స్పెషల్ ఆఫీసరుగ పనిచేయుచున్నారు సేవయే ప్రధానముగ నెంచి మంచిసేవ జేయుటయే ఆయన లక్ష్యముగా నున్నది. పంచాయతీబోర్డు పరిపాలన సంతృప్తికరముగ నున్నది' అని తెలిపిరి.

నార్తరన్ రేంజి లోకల్‌బోర్డ్సు అండ్ మున్సిపల్ కౌన్సిల్సు డెప్యూటీ ఇన్స్పెక్టరు పాలకొల్లు పురపాలక సంఘమును గూర్చి 11-12-1939 తేదీన యిట్లు వ్రాసిరి.

పేరా 15 జనరల్ - కమిషనరు ఉత్సాహపరుడు. చురుకుగా పనిచేయువాడు. పురపాలక సంఘాధ్యక్షునికి కమిషనరుకు గల సంబంధములు సరళముగ నున్నవి.

పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరు 1940 ఆగస్టు 7 వ తేదీన పాలకొల్లు పురపాలకసంఘమును గూర్చి యిటులవ్రాసెను.

"19 జనరల్ - పరిపాలన సాధారణముగ, సంతృప్తికరముగ నున్నవి. అధ్యక్షునికి కమిషనరుకుగల సంబంధములు సంతృప్తికరముగనున్నవి" అని వ్రాసెను.

ఇంతలో 13-8-40 తేదీ ఆయన చర్చీసునుండి తొలగింపబడినటుల మనము గాంధుచున్నాము. న్యాయమును హేతువాదమును అటులుంచి, ఏ అధికారులుగాని కమఉద్యోగస్థుని తొలగింపదలచినను, నేరములేవియో ముందు తెలిపి, సంజాయిషీకోరుట అవసరమని యింగితజ్ఞానముండిన ప్రతివానికిని తెలిసినదే. అందునూ, ఒక బాధ్యుడైన అధికారియగు కమిషనరును పదచ్యుతిచేయు సందర్భమున ఈ విషయము నెంతయో గమనింపదగియున్నది. ప్రభుత్వమువారిందులకేమి సమాధానమిత్తురో చూడ ఆశ్చర్యముగనున్నది పూర్వ ప్రభుత్వమువారి పద్ధతిని తిరగద్రోయుటయే ప్రస్తుత పరిపాలకులవలంబించు చర్యలలో యదియొకటియా? గాక, కొన్ని ఇతరరాష్ట్రములవలెనే బాధ్యత ప్రభుత్వము స్థానే నెలకొలుపబడిన నిరంకుశ ప్రభుత్వమువారవలంబించుచున్న పద్ధతియని తలంపవలెనా?

ఒక పురపాలకసంఘము చక్కని పరిపాలనకు కారకుడై, పదచ్యుతి గావింపబడిన వాడు తిరిగి కాంగ్రెసుకువచ్చుట కాంగ్రెసుకు బలము చేకూరనటకు సందియములేదు. ఇది పురపాలక సంఘమునకు నష్టమే గావచ్చును. తిరిగి బాధ్యతాయుత ప్రభుత్వము పదవుల నలంకరించినపుడు ఆతని కాపదవిప్రసాదింపగలదను నమ్మకముతో రాఘవారావుగారిని తిరిగి కాంగ్రెసు సేవజేయుట కాహ్వానించుచున్నాను.

సంగీత పోటీపరీక్షలు

కాకినాడ, ఆగస్టు, 25:—

శ్రీ సరస్వతీ గానసభ యాజమాన్యమున సంగీతకళ నభ్యసించు ఆంధ్ర బాలికలను ప్రోత్సహించుటకు సంగీత పోటీపరీక్షలు గావించి అందు తీర్పులనుపారికి మొదటి బహుమానము బంగారు పతకములున్ను రెండుమూడు బహుమానములు వెండిపతకములున్ను ఒసగబడును. కౌవున సదరు సదరు పోటీయందు పాల్గొను బాలికలు గానసభ శ్రీకటరీ విజయమూరి వరాహ నరసింహాచార్యులంగారికి దరఖాస్తులు ది 2-10-1940 తేదీలోగా పంపుకోవలెను. రుసుములు ఏమియు నివ్వనక్కరలేదు. రైలు తిండి బస వారే భరించుకోవలెను. నిబంధనలు కోరిన పంపబడును:- అని కార్యదర్శి వ్రాయుచున్నారు.

సొగసై ఆరోగ్యమైన

వెంట్రుకలను పొందుటకు సులభసాధనము

1 తలదువ్వుకొనుటకు ముందు కొంచెము "వాస్‌లైన్" పోమేడు రాసుకొని, మీవెంట్రుకలను సొగసుగా నుంచుకొనుడు.

2 "వాస్‌లైన్" వెంట్రుకలకు జోని కలిగించదు. తలపై తడిలేకుండ పెరిసిపోవు పదార్థములేవి ఇందులేవు.

ఇది రెండువిధములుగా తోడ్పడును. రేపటి ఉదయమునుండియే మీ వెంట్రుకలు లేవిధముగా అభివృద్ధిగాంచునో గమనింపుడు. నేడే "వాస్‌లైన్" పోమేడుజాడీకొనుడు.

సుఖముగా
నిద్రపట్టుటకు
రాత్రిళ్లు
"ఓవల్టీను" త్రాగుడు

పరుండుటకు ముందు ఒక కప్పు "ఓవల్‌టిన్" త్రాగినచో సుఖముగ నిద్రపట్టును. తెల్లవారి నిద్రనుండి లేచునప్పుడు ఉత్సాహముగ నుండును.

అదియు గాక మంచి బార్లీ, మాల్టు, శ్రేష్ఠమైన ఆవుపాలు విటమినులు, పాస్ఫటైడ్స్ చేరిన "ఓవల్‌టిన్" ఆహారము నిద్రించునప్పుడు మీకు శక్తి, బలమును కలుగజేయును. పని బాగుగ చేసికొనుటకు మీకు తోడ్పడుచున్నది నకలు పానీయములను తీసికొనవద్దు.

'ఓవల్‌టిన్'

'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము'

కెమిస్టు లందరి యొద్దను, స్టోరులలోను అమ్మబడును.

డిస్ట్రిబ్యూటర్లు:—

గ్రహామ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,

కేత్ నెస్‌హాలు, 3 వ అంతస్తు, 310-311 లింగిచెట్టివీధి, మద్రాసు

మరియు కలకత్తా — బొంబాయి — కరాచీ.

"ఓవల్‌టిన్" బిస్కట్టులు. రుచికరమైనవి. తేలికగా జీర్ణమగును. పోషణ నొసగును. వాటిలో "ఓవల్‌టిన్" చేరియున్నది. 4 ఔన్సులు, 8 ఔన్సులు ప్యాకెట్లలోను, 1 పౌను డబ్బాలలోను అమ్మబడును.

OV/66/39

ఆఫ్రికా సాపు, బెజవాడ.

హంగేరీమీద రుమేనియా
యుద్ధప్రక్రియ?

ఆంధ్రపత్రిక

1940 సం. ఆగస్టు 28 తేది బుధవారము

ఎండ వానలలో ఎల్లప్పుడు
సూర్యుడుమార్కు గొడుగులు
సేట్ నాగజీపురుషోత్తంఅండ్ సన్స్
మద్రాస్.

సహకారోద్యమంవల్ల పూర్తిలాభం కలుగలేదు

ఋణాలకేగాక ఇతర వ్యవహారములకు కూడ ఉద్యమము వ్యాపింపవలెను

మదరాసు సహకారోద్యమ విచారణసంఘపు నివేదిక సూచనలు

సర్ టి. విజయరాఘవాచారిగారి అధ్యక్షతను స్థాపింపబడిన సహకారోద్యమ విచారణసంఘం నివేదికను ప్రభుత్వమువారు ప్రకటించారు. విచారణసంఘంవారు సమగ్రమైన విచారణనలిపి, ప్రస్తుతము ప్రభుత్వపు సహకారశాఖయందలి లోపములను వివరించి, శాఖా పునర్నిర్మాణము నియమై 340 నలహాలు చేసారు. సహకారోద్యమం కేవలం ఋణాలిచ్చేవ్యాపారంగ పరిగణించినదనియు గ్రామసంఘాలలో కక్షులు అధికమగుచున్నదనియు, ఉద్యమంవల్ల ప్రజలకు పూర్తి లాభం కలుగటంలేదనియు కమిటివారు అభిప్రాయం తెలిపారు. ఈ ఉద్యమాన్ని పూర్తిగ వ్యాపింపచేసిన ప్రజలకు అమూల్యమగు ఆర్థికలాభం కలుగుతుందని వీరు సూచించారు.

సెంట్రలు బ్యాంకుల డైరక్టరులలో మార్పుజరుగవలయుననియు, డివిజనలు రిజిస్ట్రారులను నియమింపవలయుననియు, అన్ లిమిటెడ్ లైబిలిటి యుండరాదనియు వీరు సూచించిరి. ఇతరసూచనలు సంగ్రహముగ ఈ దిగువప్రకటింపబడినవి.

మదరాసు, ఆగస్టు 27:—

మదరాసురాష్ట్రమునందు సహకారోద్యమము ఎట్లు వ్యాపించినదియు, సహకారసంఘములు ఎట్లు ప్రజల కుపయోగపడుచున్నదియు విచారించి తెలిసికొనుటకు 1939 ఫిబ్రవరిలో సర్ టి. విజయరాఘవాచారిగారి అధ్యక్షతను మరి 20 మంది సభ్యులతో ఒకసంఘమును ప్రభుత్వంవారు నియమించిరి. డిప్యూటీరిజిస్ట్రారు కె. సుబ్రహ్మణ్యంగారు యీసంఘమునకు కార్యదర్శిగ నియమింపబడిరి. వీరంతకుముందు 1938 సెప్టెంబరునుండియే యీసంఘమునకు అవసరమగు సమాచారం సేకరించుట మున్నగు కార్యములందు నిమగ్నులై యుండిరి.

విచారణీయాంశములు

విచారణసంఘమువారు విచారణజరుపవలసిన అంశములు ఈదిగువరీతిని ప్రభుత్వమువారు నిర్ణయించియుండిరి:—

ప్రభుత్వ సహకారసంఘముల ఆర్థికవిధానం మార్చుట అవసరమా? బహుళ ప్రయోజనసంఘములు, లేబరుకాంట్రాక్టింగుసంఘములు స్థాపించి రాష్ట్రీయబ్యాంకే వీటికి ద్రవ్యం మరుపు పెట్టుట అవసరమా?

2. వ్యవసాయదారులకు యిప్పటికన్న త్వరగ భూమి తనఖాబ్యాంకులు సహకారసంఘములనుండి అప్పులు లభించుట ఎట్లు?

3. బ్యాంకులువ్యవసాయదారులకుఎంతదీర్ఘపు తాయిదాలపై ఋణము లివ్వవచ్చును. భూమి తనఖా బ్యాంకులు లేనితావులందు రయితులు కెట్లు ఋణము లభించును.

4. బ్యాంకులు సొసయిటీలు కొన్నిభూములు విక్రయించుట ఎట్లు బాకీలు వసూలుచేయుట ఎట్లు

5. సెంట్రలు బ్యాంకులు అర్బను బ్యాంకులు వ్యాపారంచేయ వచ్చునా బంగారం ఫలసాయములపై ఋణము లివ్వవచ్చునా?

6. ప్రైమరీసంఘములు గిడ్డంగులనుంచుకొనలేవు గావున సెంట్రలుబ్యాంకులుగిడ్డంగులనుంచుకొనవచ్చునా.

7. ఋణములకు తగిన ధరావతు ఎట్లుండవలెను.

8. మార్కెటింగు ఉత్పత్తి సంఘములను స్థాపించుటకు ప్రోత్సహించి వాటికి ఏవిధమగు సహాయము చేయవలెను? వ్యవసాయ ఫలసాయములను వాటిద్వారా చెల్లుబడి చేయుటెట్లు.

9. సొసయిటీల తనిఖీపద్ధతి ఎట్లుకూరవలెను.

10. వ్యవసాయ, పరిశ్రమల, కోఆపరేటివు డిపార్టుమెంటుల చర్యలు అన్యోన్య సహకారము కలిగియుండు టెట్లు.

11. సహకారోద్యమ విద్యాప్రచారము శిక్షణము యిపుడొసంగబడుచున్న పద్ధతి బాగున్నదా, సరిపోవునా సహకార వాణిజ్య కళాశాలయొకటి స్థాపించుటుచితమా?

12. చిన్న వ్యవసాయదారులు, కృషీవలులకు మితవ్యయం నేర్పుట ఎట్లు

13. ప్రస్తుతసహకారసంఘముల ఆడిటు పద్ధతి బాగున్నదా, మార్చవలెనా,

14. సహకారశాఖనిర్మాణ విధానము పరిశీలించి అవసరమగు మార్పులు సూచించి పైనియమములన్నింటిగూర్చి శిఫార్సులుచేయుట.

సంఘము ప్రథమసారి 1939 ఏప్రిలు 18 వ తేదీన సమావేశమయి తరువరి అనేకసార్లు సమావేశమునందు పలువురు సాక్షులను విచారించి 1940 ఏప్రిలు 30 తేదీన పని ముగించిరి. విచారణ సంఘం చర్చలన్నియు ఎప్పటికప్పుడు పత్రికలలో ప్రకటింపబడుచుండెను.

శిఫార్సులు

విచారణ సంఘమువారి శిఫార్సులను సంగ్రహముగ యిట్లు తెలిపిరి:—

ప్రపంచంలో ప్రబలియుండిన ఆర్థికమాంద్యం పూర్తిగ తొలగకముందే యీ కమిటీ నియమింపబడినది. కష్టసమయమునందే యే ఉద్యమము లేక సంస్థయొక్క సత్తువ నిస్సత్తువ గూడ బాగుగ బయల్పడగలవు కమిటీ ప్రకటించిన ప్రశ్నావళికి వచ్చిన అనేకప్రత్యుత్తరములనుబట్టి యీ విషయం విదితం కాగలదు.

ఉద్యమంవల్ల ప్రజలకు పూర్తిలాభం కలుగడంలేదు

సహకారోద్యమము కేవలం ఋణాలిచ్చే వ్యాపారంగా పరిణమించింది. ప్రభుత్వ ప్రోత్సాహంచే ప్రారంభింపబడినదనుటచే, ప్రజామోదమును బడయలేదనియు, తగిన నిర్వాహకులులేక అనేక సహకారసంస్థలు దివాలా తీసినవనియు, ఉద్యమంలో అప్పులిచ్చు కార్యమొక్కటే బాగుగ అభివృద్ధి చెందినవనియు, వ్యవసాయదారులు గ్రామస్థులు ఆజ్ఞానులు నిరక్షరాస్యులగుటచేతను, పార్టీతగవులు పక్షపాతములు ప్రబలి సంస్థలు చెడినవనియు, ఒక తెగసాక్షులు తెలిపిరి. ఇంకొక తెగసాక్షులు ఉద్యమం సంతృప్తికరంగానే వ్యాపించింది. గ్రామాలలో ఋణముల వడ్డీరేటు తగ్గింది, ఋణబాధ కొంతవరకు తగ్గించి, అవసరమగు రయితులకు ద్రవ్యం చేకూరునట్లుచేసి, మితవ్యయ మలవరచెను. ప్రజాసంస్థల పరిపాలనసూత్రప్రజల కలవడజేసెనని రి.

ఎవరెట్టి అభిప్రాయం తెలిపినా, అందరు ఉద్యమం ప్రజల కుపయోగపడగలదనియే నమ్ముచున్నారు. తగిన వ్యక్తులు నిర్వహించినచో సహకార సంస్థలు బాగుగ ప్రజలకు తోడ్పడగలవు. స్వార్థరహితులను కార్యదీక్షగల వ్యక్తులు యీ పనికి పూనుకోవాలని పంచవురు సాక్షులు అంగీకరించిరి.

సహకారోద్యమము ప్రజలకు చాల మేలు చేయగలదనునమ్మకముతో నే మేమీ పనికి పూనుకొంటిమి ఉద్యమం ప్రస్తుతస్థితిలో క్షీణించిపోలేదు, గడ్డు దశవాటిల్లినదనివిచారణకర్తలు తెలిసికొంటిమి. ఉద్యమం వెనుకబడుచున్నదని తెలుసు. కాని ప్రభుత్వోద్యోగులను అధికారులేతరులను అపుడే నిరుత్సాహపరచి పతనమును అరికట్టుచున్నారు. మేము చేసిన శిఫార్సులు సమగ్రమైనవి, అన్నిలోపాలను పరిహరింపగలవని చెప్పుటలేదు కాని, యీ శిఫార్సులను అమలుజరిపినచో సహకార సంస్థలకు ఎంతో ఎక్కువబలము చేకూరి అభివృద్ధి చెందగలవు.

గడచిపోయిన ఆర్థికమాంద్యము రయితుల కష్టాలను ప్రస్ఫుటమొనర్చెను. అందుచే స్థవసాయదారుల ఋణబాధ తన్నివారణోపాయములగూర్చి మేము విపులముగ తెలిపితిమి. ప్రభుత్వంవారు శాసనములు చేసియు, తదితర విధముల ఋణబాధ తొలగించుటకు అపుడే చాలకృషిచేసిరి. కాని వారియత్నములు నియమరహితములగను, యథోచితముగ నుండుటచే, యిపుడు నియమబద్ధముగ చేయవలెనని కోరుచున్నాము.

భూమితనఖా బాంకీలు

భూములమరమత్తునకును, ప్రాత ఋణములు తీర్చుకొనుటకును భూమి తనఖాబ్యాంకులే బాగుగ తోడ్పడగలవు. ఈ రాష్ట్రమునందు వ్యవసాయపరపతికి మూలాధారము భూమితనఖాబ్యాంకులే. కాని ఈ బ్యాంకులద్వారా త్వరగా పనిజరుగదు.

మా శిఫార్సులు అమలు జరిపినచో భూమి తనఖాబ్యాంకులలో యీలోపము తొలగిపోగలదు. రయితులకు ఋణాలు దీర్చుకొనుటకు దీర్ఘవాయిదా ఋణములు, పెట్టుబడికి ధనము మాత్రమేకాక, సాలీనావ్యవసాయమునకు గూడ పెట్టుబడికి ధనము కావలెను. గ్రామములందు పరపతి సంఘములు రాష్ట్రమునందంతట నున్నవి. తక్కువవడ్డీలకు ఈ ఋణములు నిచ్చుచున్నవి. ఈ సంస్థలు సుస్థిరముగ భద్రముగ నుండెకపోయినచో గ్రామాలఆర్థికస్థితి చెడిపోను. ఇందులో పెక్కుసంఘములు మూలబడి రయితులకు తగిన సహాయం చేయలేకున్నవి వీటిని పంస్కరించి, పునరుద్ధరించుటకు గత ఐదేండ్లనుండి శ్రద్ధవహింపబడుచుండెను. ఈ విషయమున మేము రెండు రకముల శిఫార్సులు చేసితిమి. మూలబడిన సంఘములలో పునరుద్ధరింపదగినవాటిని పునరుద్ధరించుటకు ఒకతెగ శిఫార్సులు, సహకార పరపతి సంఘములు యికముందు గట్టి యేర్పాటులు గల్గి నుండు చేయవలసిన పనుల గూర్చిన సూచనలు రెండవ తెగ శిఫార్సులు గలవు. వీలయినంత త్వరలో గ్రామస్థులకు ఋణము లివ్వగల పరపతిసంఘములు అనుకూలమగు గ్రామము లన్నింటియందు స్థాపించబడును. అన్ లిమిటెడు లయబిలిటీకి బదులు లిమిటెడు లయబిలిటీ (పరిమిత బాధ్యత) గల సంస్థలు సంస్థానను, ఎక్కువ ప్రాంతములకు వర్తించు సంస్థలను ఏర్పాటు చేయ సూచించితిమి. సహకారోద్యమ సవాతనులకు యీ మార్పు నచ్చక పోవచ్చును గాని, అనుభవమును బట్టి యీ మార్పు అవసరమని మాకు తోచెను.

సెంట్రలు బ్యాంకులు

సెంట్రలు బ్యాంకులు బాగుగ నిర్వహింపబడుటకును, అవి కేవలం బ్యాకింగు సంస్థలుగనే యుండుటకును, అందులో వ్యక్తిప్రాతినిధ్యములులేక, సహకార యూనియనుల ప్రతినిధి సంస్థగనే యుండవలెనని శిఫార్సుచేసితిమి. పంచాయతీలు ఋణములవసూలుచేయజాలకపోయినపుడు సెంట్రలు బ్యాంకులు వాటిస్థానే అపని చేయవలెను. సెంట్రలు బ్యాంకుల ఆర్థికయేర్పాటులనుగూర్చి అనేక సూచనలను మార్పులను చర్చించితిమిగాని, మదరాసు సహకార నిర్మాణములందు సెంట్రలుబ్యాంకులే ముఖ్యమయినవి గావున వాటి పద్ధతిలో మార్పు అత్యావశ్యకమని రుజువయ్యేవరకు వాటిజోలికి పోరాదని నిశ్చయించితిమి.

మెడ్యూల్డు కేంద్రగనులు, నగరవాసులు, ఉద్యోగులు, పరిశ్రమల కార్మికులలో సహకారసంస్థల అవసరము. వాటికి తగిన శిఫార్సులు చేయబడినవి.

విక్రయ సంఘములు

రయితులు పండించే పంట కొనేవాడు యిచ్చు ధర అంతయు రయితుచేతికి అందుట లేదు. మధ్యవర్తులు కొంత కాజేతురు. కావున సహకార విక్రయసంఘములు, మార్కెటింగు సంఘములు స్థాపించి, రయితులకు అన్యాయం తొలగించుటకు తోడ్పడుటకు తగు శిఫార్సులు గావించితిమి. మార్కెటింగుసంస్థలను, మార్కెటింగు ఉద్యోగులును రిజిస్ట్రారుపాలనక్రిందనే ఉండవలెను. రయితులు సాంఘికాచారములలో వృథావ్యయములు చేయక, సుఖజీవనం గడపుచు కష్టకాలానికి మిగుల్చుకొనుటకు గ్రామసంఘాలు తగిన ప్రచారం చేయవలెను.

రయితులకు తీరికకాలమునందు పని కల్పించి లాభసాటిగా నుండు గృహపరిశ్రమలలో ఒక చేతపరిశ్రమగూర్చియే మేము విచారించితిమి. ఈ పరిశ్రమయొక్క సమస్యలు, ఉత్పత్తి, విక్రయము, పోటీ మున్నగు విషయము లన్నింటిగూర్చి శిఫార్సులుచేసితిమి.

ప్రభుత్వసహాయము

గ్రామపునరుద్ధరణ కార్యమునకు పూనుకొనిన ప్రభుత్వ కార్యాలయోద్యోగులు సహకార సంస్థలను పూర్తిగ వినియోగించుకొని తోడ్పడుట లేదని ఏకగ్రీవాభిప్రాయముగలదు. ప్రభుత్వ శాఖలు "నన్ను ముట్టకు"న్న పద్ధతిలోనుండుట మా కాశ్చర్యం కలిగించినది ప్రభుత్వంవారి అన్ని శాఖలలో పరస్పర సహకార సామరస్యము లుండుటకు తగు శిఫార్సులు చేసితిమి.

ఉద్యమం బాగుగ అభివృద్ధి చెందవలెనన్న అందున్న ప్రభుత్వోద్యోగులను, ఉద్యోగేతర పెద్దలను పూర్తిగ శ్రద్ధవహించి పనిచేయవలెను.

భారతకాంగ్రెసు కార్యసంఘ తీర్మానము

బియానీగారామోదించుట

అళోలా, ఆగస్టు 26:—

"భారతస్వరాజ్యం విషయములో రాజప్రతినిధిన్ని, ఇండియా యామంత్రిన్ని చేసిన ప్రకటనలను నిరాకరిస్తూ యిటీవల వార్ధాలో భారత కాంగ్రెసు కార్యసంఘంవారు చేసిన తీర్మానం మిక్కిలి సమంజసం గావుంది. భారతప్రజలందరి పక్షమున మాట్లాడడానికి కాంగ్రెసుకు తప్ప మరేపక్షానికి కూడా అధికారంలేదు. 1930 నుంచిన్నీ భారత కాంగ్రెసువారు నిష్కర్షగా పూర్ణస్వరాజ్యమునే కోరుతూవున్నారు." అని విదర్భరాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ప్రజాపాల బియానీగారు ప్రకటించారు. (ఆ. ప్రె.)

ప్రభుత్వోద్యోగుల సంఖ్య నెక్కువ చేయవలెననియు, బయటనుండి నియమించిన ఉద్యోగుల సౌకర్యముల నెక్కువ చేయవలెననియు శిఫార్సు చేసితిమి.

రిజిస్ట్రారుగారికి పని యెక్కువయినది. అతనికి వేనిగూర్చి ఆలోచించుటకే తీరికయుండదు. అందుచే డివిజనలు రిజిస్ట్రారులను నియమించుట అవసరము. పరిపాలనాశాఖకాక ఆడిటుశాఖ వేరుగనుండవలెను. కావున చీఫ్ ఆడిటుఆఫీసరుగల ఆడిటుశాఖ ప్రత్యేకంగా నియమించవలెను.

ఉద్యమమునందు పనిచేయు వేతనోద్యోగులు గౌరవోద్యోగులందరికి తగుశిక్షణ యుండవలెను. వేతనోద్యోగులకు పూర్తిశిక్షణయు, సంఘకార్యదర్శులు మున్నగు గౌరవపదవులవారికి సహకార సిద్ధాంతములబోధయు బాగుగచేయవలెను. ఇది సర్వసాధారణంగా జరుగుచుండవలెను. అందుకు తగిన శిఫార్సులు చేయబడినవి.

మాశిఫార్సులలో అనేకం అమలుజరుపుటకు చట్టములుగా గావింపవలెను. ప్రభుత్వమువారు పంపిన సూచనలను మేము చర్చించితిమి. సహకారసంఘములను రద్దుచేయుటకును, ఉన్నవాటిని బాగుగ నిర్వహించుటకును, తగు ఏర్పాటులు చేసితిమి.

ఈనివేదికను రాష్ట్రంలో ముఖ్యభాషలన్నింటిలో ప్రకటింపగోరితిమి.

నివేదికయందు యీ దిగువ సభ్యులందరు సంతకముచేసిరి:—

టి. విజయరాఘవాచార్యా, వి. రామదాసు పంతులు కె. దైవశిఖామణి, ఎం. శివరావు. కె. భాష్యం, బి. పట్టాభిసీతారామయ్య 'కళా వెంకట్రావు, జె. శివమణ్ముగంపిళ్లై, అబ్దుర్రహిమానుఖాను. పి. ఎస్. ఎస్ అయ్యరు, బి. ఎస్. మూర్తి, ఎస్. సత్యనారాయణ, కె. ఎ. నాచప్ప' వి. కూర్మయ్య, ఆర్. సూర్యనారాయణరావు, ఎ. కరుణాకర మీనను, పి. జె. తామను, సి. ఎస్. రత్నప్రభాపతి, ఎస్. ఎ. వెంకట్రామను, ఎం. గిరియప్ప టి. ఎ. రామలింగం. కె. దైవశిఖామణి, కె. భాష్యం. ఆర్. సూర్యనారాయణరావు, టి. ఎ. రామలింగం, వి కూర్మయ్య గార్లు భిన్నాభిప్రాయములను ప్రకటించిరి.

ఆయుధోత్పత్తి

బ్రిటిషుసప్లయి మంత్రి ప్రతినిధి ఇండియాకురాక

మధ్యప్రాచ్య సైన్యమునకు సహాయమొనర్చు సంకల్పం

లండను, ఆగస్టు 26:—

మందుసుండ్లు, ఫిరంగులు మొదలగునవి ఇండియాలో ఎక్కువగా తయారగునట్టి ఉపాయము లెరిగించునిమిత్తం బ్రిటిషు సప్లయిమంత్రి ప్రతినిధిగా సర్ అలెగ్జాండర్ రోగర్ గారుఇండియాకు బయలుదేరిరి. ఆయుధముల నధికముచేసికొనుటవలన ఇండియాకు లాభకరము. అంతేకాకమధ్యప్రాచ్యదేశములలోను, సూయజ్ కాలువకు తూర్పునవున్న దేశములలోను గల సైన్యమునకు ఆయుధములు సప్లయి చేయగలిగియుండును. దక్షిణాఫ్రికా, న్యూజీలెండు, ఆస్ట్రేలియా, బర్మాహాంగుకాంగు, సింహళం మలయా తూర్పుఆఫ్రికా, దక్షిణ రొడీషియా, ఆయుధోత్పత్తి శక్తి విచారించి దానినిబట్టి ఇండియా కేకపు ఆయుధోత్పత్తి విస్తరణ నిర్ణయం మొనరింపవలసియుండును. ఆలెగ్జాండరు రోగర్ గారు వచ్చుసమయమునకే తూర్పు సామ్రాజ్య దేశముల సమావేశము ఢిల్లీలో ప్రారంభమగును. పైన తెలిపిన దేశముల ప్రతినిధులు, ఆ సమావేశమునకు హాజరగుదురు గనుక వారి దేశముల ఆయుధోత్పత్తిని గురించిన వివరములు తెలిసికొనుటకు వీలుగానుండును.

దక్షిణాఫ్రికాకు సంబంధించిన వివరములు కనుగొనుటకు రోగరుగారు కేప్‌టౌనులో దిగుదురు. దక్షిణాఫ్రికా ప్రభుత్వము వీరి సేవరకు ఆహ్వానించెను. (రూటర్)

* * *

సిమ్లా, ఆగస్టు 26:—

రోగరుగారు వచ్చుయున్నారన్న సంగతి, వారి రాకకు కారణములు తెలుపుచు ఇండియా ప్రభుత్వవారొక ప్రకటన చేయుచున్నారు. (ఆ. ప్రె.)

జపానుతో వర్తక సంభాషణలు

నవంబరువరకు ఆపుటకు కారణం

పనితీరిక లేకపోవుటకాదు

సిమ్లా, ఆగస్టు 26:—

జపానుతో వర్తక సంభాషణలు నవంబరు వరకు ఆపుచేయుటకు కారణము ఇండియా ప్రభుత్వాధికారులకు సిమ్లాబయట పనిఉండుటగాని వారు సెలవుమీద ఉండుటగాని కాదనియు, అట్లు తెలుపుపూర్వ ప్రకటన ప్రభుత్వంవారి అనుమతిపొంద వలసవలేదనియు ప్రకటించుచున్నారు. వలయుచో సంభాషణలు జరుపుటకు తగిన సన్నాహములు సిద్ధముగానే ఉన్నవి. (ఆ. ప్రె.)

LACTOPEPTINE

లాక్టోపెప్టిన్
అజీర్తిని నివారించును

లాక్టోపెప్టిన్ వాడిచూడుడు. యెంత త్వరతో భోజనమంటే ఖులాసా కలుగుచున్నదో గమనింపుడు. కత్తితో పొడిచినట్లుగా కలిగే బాధ నివారణయగును-వాయురోగము, వాంతులు, గుండెమంట, యాసిడిటీ వెంటనే తొలగిపోవును. లాక్టోపెప్టిన్ తప్ప ఇతర హాటిని వాడునట్లు మరొకరు సిఫారసు చేయనీయవద్దు. బొమ్మలో కన్పించినట్లే అది ప్యాకింగు చేయబడినది. లాక్టోపెప్టిన్ 3 రకములలో దొరుకును. బిళ్లలు, పౌడరు, ద్రవరూపము. అందరు కెమిస్టుల వద్దను, స్టోరుల తోను బజారులలోను దొరుకును.

జనులు నోటికి వచ్చినట్లుమాట్లాడుచున్నారు



Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street. Madras.